




ESTD: 1999 www.voodayam.com

# వుదయం

కరీంనగర్ | 25-07-2026 శనివారం | సంపుటి : 14 | సంచిక :219 | SINCE 25 YEARS CIRCULATED TELUGU DAILY | రూ. 4.00 | పేజీలు : 12 | VOODAYAM Telugu DAily

Simultaneously Published from Karimnagar, Hyderabad, Adilabad, Khammam, Guntur & Warangal

Follow us on







## పని ప్రదేశాలకు దగ్గరగానే

### ఒక్కో ఇంటి నిర్మాణానికి ₹11 లక్షలు

# 'ఇందిరమ్మ ఇండ్లు'



**హైదరాబాద్, జూలై 24 (వుదయం) :** హైదరాబాద్ కోర్ అర్బన్ ఏరియా (క్యూర్ CURE) పరిధిలో నిర్మించే ఇందిరమ్మ ఇండ్లు ప్రజల జీవనోపాధికి ఇబ్బంది కలగకుండా, జనావాసాల మధ్యలోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఔటర్ రింగ్ రోడ్డు (ORR) లోపల వివిధ ప్రభుత్వ శాఖల్లో నిరుపయోగంగా ఉన్న స్థలాలను తక్షణమే గుర్తించాలని అధికారులకు సూచించారు.సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు పలువురు ఉన్నతాధికారులతో కలిసి 'క్యూర్' పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంపై ముఖ్యమంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు.

ప్రత్యామ్నాయ స్థలాల కేటాయింపు:సమీక్ష సందర్భంగా వివిధ నియోజకవర్గాల్లో ఇప్పటికే గుర్తించిన స్థలాల వివరాలను అధికారులు ముఖ్యమంత్రికి వెల్లడించారు. పోలీస్, రెవెన్యూ, రవాణా శాఖలకు సంబంధించి ఖాళీగా ఉన్న భూములను ఇండ్ల నిర్మాణానికి వినియోగించుకోవాలని, ఆయా శాఖలకు ప్రత్యామ్నాయంగా వేరే ప్రాంతాల్లో స్థలాలు కేటాయించాలని సీఎం స్పష్టం చేశారు. ఉపాధికి దూరం కాకుండా చర్యలు:నగరానికి లేదా జనావాసాలకు దూరంగా ఇండ్లు నిర్మిస్తే పేదల ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు తీవ్ర విఘాతం కలుగుతుందని, కాలక్రమేణా ఆ ఇండ్లు నిరుపయోగంగా మారే ప్రమాదం ఉందని సీఎం అభిప్రాయపడ్డారు. పేదలకు పని ప్రదేశాలు అందుబాటులో ఉండేలా జనావాసాల్లోనే ఇండ్ల నిర్మాణం చేపట్టడం వల్ల వారికి జీవనోపాధికి ఎలాంటి ఇబ్బంది ఉండదని పేర్కొన్నారు.ఇండ్ల నమూనా & ఆర్థిక వివరాలు:ఫ్లాట్ వివరాలు: ప్రతీ ఫ్లాట్ దాదాపు 528 చదరపు అడుగుల విస్తీర్ణంతో, 400 చదరపు అడుగుల కార్పెట్ ఏరియాతో నిర్మిస్తారు.వ్యయం: ఒక్కో ఇంటి నిర్మాణానికి దాదాపు ₹11 లక్షలు ఖర్చవుతుంది. ప్రభుత్వ సబ్సిడీ: ప్రభుత్వం ఒక్కొంటిపై ₹5 లక్షల సబ్సిడీ అందిస్తుంది. స్థలం ఖర్చును పూర్తిగా ప్రభుత్వమే భరిస్తుంది.లబ్ధిదారుల వాటా: మిగిలిన ₹6 లక్షలను లబ్ధిదారుడు చెల్లించాల్సి ఉంటుంది.తొలిదశలో 17 నియోజకవర్గాలు 7,680 ఫ్లాట్లు:మొదటి విడతగా క్యూర్ ఏరియా పరిధిలోని 17 నియోజకవర్గాల్లో మొత్తం 7,680 ఫ్లాట్లను నిర్మించేందుకు ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. రాజేంద్రనగర్, మహేశ్వరం, శేరిలింగంపల్లి, ఇబ్రహీంపట్నం, మల్కాజ్‌గిరి, నాంపల్లి, ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, కార్వాన్, బహదూర్‌పురా, అంబర్‌పేట్, కూకట్‌పల్లి, మేడ్చల్, కుత్బుల్లాపూర్, సనత్‌నగర్, సికింద్రాబాద్ కంటోన్మెంట్, మలక్‌పేట్ నియోజకవర్గాల్లో ఈ ఇండ్లను నిర్మించనున్నారు. ఈ నియోజకవర్గాల్లో నిరుపయోగంగా ఉన్న ప్రభుత్వ స్థలాలను సేకరించే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను సీఎం ఆదేశించారు.

# లీకేజీ నేరస్తులకు వణుకు

### 3 నెలల్లో విచారణ పూర్తిచేసేలా ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు
### దోషులకు పదేళ్ల జైలు, కోట్లలో జరిమానా!
### బిల్లుకు కేంద్ర కేబినెట్ ఆమోదం!



**న్యూఢిల్లీ, జూలై 24 (ఎఎంఎస్) :** దేశవ్యాప్తంగా సంచలనం సృష్టిస్తున్న ప్రశ్నాపత్రాల లీకేజీల నిరోధానికి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన చర్యలకు ఉపక్రమించింది. పేపర్ లీకేజీలకు పాల్పడే దోషులను కఠినంగా శిక్షించేందుకు వీలుగా ప్రస్తుత చట్టాన్ని సవరించేందుకు ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్ సమావేశం ఆమోదం తెలిపినట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

**పదేళ్ల జైలు.. ₹10 కోట్ల వరకు జరిమానా**

తాజా సవరణల ప్రకారం లీకేజీ ఘటనల్లో దోషులుగా తేలిన వారికి గరిష్ఠంగా 10 ఏళ్ల వరకు జైలు శిక్షతో పాటు ₹10 కోట్ల వరకు భారీ జరిమానా విధించేలా ముసాయిదా బిల్లును రూపొందించారు. కేబినెట్ దీనికి ఆమోదముద్ర వేసినప్పటికీ, త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడనుంది.

'2024 నాటి ప్రవేశ పరీక్షల (అక్రమ పద్ధతుల నివారణ) చట్టానికి' కేంద్రం ఈ కీలక సవరణలు చేసింది. ప్రస్తుత చట్టం ప్రకారం: వ్యక్తిగత లీకేజీ కేసుల్లో 3 నుంచి 5 ఏళ్ల జైలు శిక్ష, ₹10 లక్షల జరిమానా.. అలాగే వ్యవస్థీకృత (ఆర్గనైజ్డ్) నేరాలకు 5 నుంచి 10 ఏళ్ల జైలు, ₹1 కోటి వరకు జరిమానా ఉంది.

**సవరించిన చట్టం ప్రకారం**

నేర తీవ్రతను తగ్గించేందుకు ఈ శిక్షలు, జరిమానాలను అత్యంత భారీగా పెంచారు.

**ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు**

పేపర్ లీకేజీ కేసుల విచారణను వేగవంతం చేసేందుకు ప్రత్యేక ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేయనున్నట్లు ప్రధాని మోదీ ఇదివరకే ప్రకటించారు. ఇప్పటికే ఢిల్లీ న్యాయస్థానంలో తొలి ఫాస్ట్‌ట్రాక్ కోర్టు అందుబాటులోకి రాగా, త్వరలోనే మరో నాలుగు కోర్టులను ప్రారంభించనున్నారు. ఈ కోర్టుల ద్వారా లీకేజీ కేసుల విచారణను కేవలం మూడు నెలల వ్యవధిలోనే పూర్తి చేసి దోషులకు శిక్షలు ఖరారు చేసేలా బిల్లులో స్పష్టమైన నిబంధనలు చేర్చారు.

**ఉద్యమం నేపథ్యంలో కేంద్రం వేగం**

నీట్ పేపర్ లీకేజీ ఘటనను నిరసిస్తూ కాక్రోచ్ జనతా పార్టీ ఆందోళనలను తీవ్రతరం చేసిన నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ ప్రక్రియను వేగవంతం చేసింది. లీకేజీలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టబోమని, కఠినంగా శిక్షిస్తామని ప్రధాని మోదీ గురువారం అర్ధరాత్రి ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. వచ్చే వారంలోనే ఈ ముసాయిదా బిల్లును లోక్‌సభ ముందుకు తీసుకువచ్చి వీలైనంత త్వరగా ఆమోదింపజేసేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

# 'ఇదిగో రుజువు'

- ప్రభుత్వం అబద్ధాలు చెబుతోంది
- ప్రధాని మోదీ క్షమాపణ చెప్పాలి
- ఆందోళనకారులపై పెల్లెట్ గన్ల ప్రయోగం
- కేంద్రంపై విరుచుకుపడ్డ రాహుల్

**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**



**న్యూఢిల్లీ, జూలై 24 (ఎఎంఎస్) :** కేంద్ర ప్రభుత్వం ఇప్పటికైనా అబద్ధాలు ప్రచారం చేయడం మానుకోవాలని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ హితవు పలికారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి నిరసనగా 'చలో పార్లమెంట్' చేపట్టిన ఆందోళనకారులపై పోలీసులు పెల్లెట్ గన్‌లతో కాల్పులు జరపలేదని ప్రభుత్వం అసత్యాలు చెబుతోందంటూ ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. శుక్రవారం ఢిల్లీలో పెల్లెట్ గన్ల దాడిలో గాయపడిన సాహిల్ అనే బాధితుడితో కలిసి రాహుల్ గాంధీ మీడియాతో మాట్లాడారు.

**బాధితుడిని చూపిస్తూ ప్రభుత్వంపై ధ్వజం**

"ఆందోళనకారులను అడ్డుకునేందుకు పెల్లెట్ గన్‌లను ప్రయోగించలేదని కేంద్రం వాదిస్తోంది. కానీ, ఇదిగో ప్రత్యక్ష రుజువు. ఈ విద్యార్థి పెల్లెట్ల వల్లే గాయపడ్డాడని వైద్యులు కూడా నిర్ధారించారు" అని పేర్కొంటూ బాధితుడి శరీరంపై ఉన్న గాయాలను మీడియాకు చూపించారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ.."ఈ సోదరుడి కుడి కంటికి పెల్లెట్ తగలడంతో ప్రస్తుతం చూపు పూర్తిగా కోల్పోయాడు. భవిష్యత్‌లో మళ్లీ చూపు వస్తుందో రాదో కూడా చెప్పలేని పరిస్థితి నెలకొంది. కన్నుతో పాటు మోచేయి, ఇతర శరీర భాగాలపై కూడా తీవ్ర గాయాలయ్యాయి. ఇలాంటి బాధితులు నగరంలో ఎందరో ఉన్నారు. ఒక్కొక్కరుగా తమకు జరిగిన అన్యాయాన్ని చెప్పుకొనేందుకు ముందుకు వస్తున్నారు" అని వివరించారు.

**విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలి**

కేంద్ర ప్రభుత్వం యువత భవిష్యత్తుపైనే కాల్పులు జరిపిందని రాహుల్ ఆవేదన వ్యక్తం చేశారు. లీకేజీలు, దాడి ఘటనలకు బాధ్యత వహిస్తూ బాధితులకు ప్రధాని నరేంద్ర మోదీ వెంటనే క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రశ్నాపత్రం లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే తన పదవికి రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు.

## హిమాచల్ ప్రదేశ్‌లో కొండచరియలు విరిగిపడి

### నుజ్జునుజ్జయిన వాహనం, మంటల్లో చిక్కుకుని 13 మంది మృతి

**శిమ్లా :**

హిమాచల్ ప్రదేశ్‌లో పర్యాటకులను, స్థానికులను తీవ్ర భయాందోళనకు గురిచేసేలా ఘోర ప్రమాదం సంభవించింది. లాహౌల్‌స్పితి జిల్లా పరిధిలో ప్రయాణికులతో వెళ్తున్న ఓ వాహనంపై భారీగా కొండచరియలు విరిగిపడటంతో 13 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.పోలీసుల కథనం ప్రకారం.. కుల్లు ప్రాంతం నుంచి పంగీ వైపు వెళ్తున్న టాటా సుమో వాహనంపై శుక్రవారం మధ్యాహ్నం పంగీకిలాద్ రహదారిపై ఒక్కసారిగా కొండచరియలు, పెద్ద పెద్ద బండరాళ్లు విరిగిపడ్డాయి. రాళ్ల ధాటికి వాహనం నుజ్జునుజ్జు అవ్వడమే కాకుండా, వెనుక భాగంలో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాద సమయానికి వాహనంలో దాదాపు 15 మంది ఉన్నట్లు తెలుస్తోంది. ఘటనాస్థలిని గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. దీంతో రెస్క్యూ సిబ్బంది, పోలీసులు రంగంలోకి దిగి సహాయక చర్యలు ప్రారంభించారు. తీవ్రంగా గాయపడిన ఒక వ్యక్తిని ప్రమాద శిథిలాల నుంచి బయటకు తీసి,



అత్యవసర చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు. కాగా, ఇదే పంగీకిలాద్ రోడ్డులో గురువారం కూడా భారీగా కొండచరియలు విరిగిపడటంతో అధికారులు రాకపోకలను తాత్కాలికంగా నిలిపివేశారు. శుక్రవారం ఉదయమే మరమ్మతులు పూర్తి చేసి రహదారిని పునరుద్ధరించిన కొద్ది గంటల్లోనే మళ్లీ కొండచరియలు విరిగిపడి ఈ ఘోర దుర్ఘటన చోటుచేసుకోవడం స్థానికంగా తీవ్ర శోకాన్ని నింపింది.






## యువత పోరాటానికి బీఆర్ఎస్ అండ



### ప్రశ్నించే వారిపై పోలీసులతో దాడి
### కేటీఆర్ మండిపాటు

**హైదరాబాద్, జూలై 24 (వుదయం) :**

దేశవ్యాప్తంగా విద్యాబోధన, ఉద్యోగ కల్పన, ప్రశ్నాపత్రాల లీకేజీ సమస్యలపై విద్యార్థులు, యువత చేపడుతున్న పోరాటానికి పూర్తి మద్దతుగా ఉంటామని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే. తారక రామారావు (కేటీఆర్) స్పష్టం చేశారు. ఢిల్లీలో ఆందోళన బాటపట్టిన విద్యార్థులకు సంఘీభావంగా బీఆర్ఎస్ విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఢిల్లీ మెడలు వంచిన చరిత్ర బీఆర్ఎస్‌ది

సభలో కేటీఆర్ మాట్లాడుతూ.. "ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద పార్టీలకు అతీతంగా యువత గళమెత్తుతున్నారు. వారి పోరాటానికి అండగా నిలబడేందుకే మేం ఈ నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చాం. గతంలో ఢిల్లీ మెడలు వంచి ప్రత్యేక తెలంగాణను సాధించిన ఘన చరిత్ర బీఆర్ఎస్ పార్టీది. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మతం పేరుతో రాజకీయాలు చేస్తూ, యువత ఆకాంక్షలను పక్కదారి పట్టిస్తోంది" అని ధ్వజమెత్తారు. కేంద్ర ప్రభుత్వ తీరుపై కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

**ఉద్యోగాల హామీ:** ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి, 12 ఏళ్లు గడిచినా 24 కోట్ల ఉద్యోగాల ఊసే ఎత్తడం లేదని విమర్శించారు.

**యువతలో నిరాశ:** కేవలం పేపర్ లీకేజీల సమస్యే కాకుండా, ఉద్యోగాలు లేక దేశంలోని యువత తీవ్ర నిరాశా నిస్పృహల్లో కూరుకుపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.

**పోలీసుల దౌర్జన్యం:** తమకు న్యాయం చేయాలని శాంతియుతంగా అడుగుతున్న విద్యార్థులపై పోలీసులతో దాడులు చేయించడం అత్యంత దారుణమని మండిపడ్డారు.






# జనంసాక్షి రిపోర్టర్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో సేవా కార్యక్రమం

- పాఠశాలలో విద్యార్థులకు నోటు పుస్తకాల పంపిణీ

ఉర్కొండ, జూలై 24, (వుదయం ప్రతినిధి):

మండలంలోని జకినాలపల్లి గ్రామ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు జనం సాక్షి రిపోర్టర్ జర్నలిస్ట్ యూనియన్ ( టీ యు డబ్ల్యు జె) మండల అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా ఆధ్వర్యంలో నోటు పుస్తకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, గ్రామ సర్పంచ్ శేఖర్ యాదవ్ హాజరై విద్యార్థులకు నోటు పుస్తకాలను అందజేశారు. పేద విద్యార్థులు చదువులో రాణించాలనే ఉద్దేశంతో ఇలాంటి సహాయ కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఎంఈఓ అబ్దుల్ రహీం అన్నారు. సర్పంచ్ శేఖర్ యాదవ్ మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని రకాలుగా అందుబాటులో ఉండి అన్ని రకాలుగా పాఠశాలకు సహకరిస్తానని సర్పంచ్ శేఖర్ యాదవ్ తెలిపారు. విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ చేసిన జనం సాక్షి రిపోర్టర్ జర్నలిస్ట్ యూనియన్ (టీయుడబ్ల్యుజే) మండల అధ్యక్షులు జహంగీర్ బాబాను మండల విద్యాధికారి అబ్దుల్ రహీం, సర్పంచ్ శేఖర్ యాదవ్, స్కూలు ఉపాధ్యాయుల గ్రామస్తుల ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది.కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జగన్, పాఠశాల ఉపాధ్యాయులు మహేశ్, కవిత, హరిత, పూజ, వార్డు సభ్యులు,గ్రామ యువకులు తదితరులు పాల్గొన్నారు.





# కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలి

మరికల్ జూలై 24 (వుదయం ప్రతినిధి)

మరికల్ మండల కేంద్రంలో శుక్రవారం ఇందిరా గాంధీ చౌరస్తాలో విద్యార్థి సంఘాలు NSUI SFI ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు జిల్లా అధ్యక్షులు వింజమూరు దామోదర్ రెడ్డి ఈ సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర విద్యా శాఖ మంత్రి వెంటనే రాజీనామా చేయాలని ఆయన అన్నారు నీట్ పరీక్షలు లీక్ అయినందుకు వెంటనే విద్యాశాఖ మంత్రి రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు పరీక్షలు ఢిల్లీలో జంతర్ మంతర్ దగ్గర విద్యార్థులు శాంతియుతంగా ధర్నా నిర్వహిస్తే వాళ్లపై లాఠీచార్జ్ చేయడం సిగ్గుచేటు అని ఆయన అన్నారు వెంటనే లాఠీచార్జ్ జరిపిన వారిపై కఠిన చర్య తీసుకొని విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ఏమి చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా అధ్యక్షుడు నరహరి ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వినయ్ ఎన్ఎస్ఈ యూత్ ప్రెసిడెంట్ అన్వర్ కాంగ్రెస్ అసెంబ్లీ అధికారి అదిశ్వర్ రెడ్డితో పాటు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# నిబంధనలకు విరుద్ధంగా మట్టి తవ్వకాలు

- "రెండు టిప్పర్లు, ఒక జేసీబీ సీజ్!"

కోహీర్ జులై 24 (వుదయం ప్రతినిధి )

సంగారెడ్డి జిల్లా కోహీర్ మండల పరిధిలోని చింతల్‌ఘట్టు గ్రామం సమీపంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా సాగుతున్న అక్రమ మట్టి తవ్వకాలపై రెవెన్యూ యంత్రాంగం ఉక్కుపాదం మోపింది. ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా, నిబంధనలను తృణప్రాయంగా తీసిపారేస్తూ యథేచ్ఛగా మట్టి తోడుతున్నారనే పక్కా సమాచారంతో కోహీర్ తహసీల్దార్ (ఎంఆర్ఓ) సుప్రియ మెరుపు దాడులు నిర్వహించారు. ఈ తనిఖీల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు భారీ టిప్పర్లతో పాటు మట్టిని తోడుతున్న ఒక జేసీబీ (JCB) వాహనాన్ని అధికారులు అక్కడికక్కడే స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు.



ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, ప్రభుత్వ అనుమతులు లేకుండా ప్రకృతి సంపదను దోచుకుంటే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని కఠినంగా హెచ్చరించారు. మండలంలో అక్రమ మైనింగ్ లేదా తవ్వకాలకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రభుత్వ ఆస్తులను, ప్రకృతి సంపదను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని గుర్తుచేశారు. ఎక్కడైనా అక్రమ తవ్వకాలు జరుగుతున్నట్లు తెలిస్తే వెంటనే రెవెన్యూ అధికారులకు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.చట్టాన్ని ఉల్లంఘించే వారిపై ఉపేక్ష లేదని, చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు

# ఏబీవీపీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ శివయాత్ర దిష్టిబొమ్మ దగ్ధం



నారాయణపేట, జూలై 24 (వుదయం ప్రతినిధి):

విద్యార్థుల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారనీ నిరసిస్తూ శుక్రవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ నారాయణపేట శాఖ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి శవయాత్ర నిర్వహించి దిష్టి బొమ్మను దగ్దం చేశారు.ఈ సందర్భంగా ఎబివిపి జిల్లా కన్వీనర్ నరేష్ మాట్లాడు తూ పెండింగ్ లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ ,స్కాలర్షిప్ జాబ్ కేలండర్ ని డిమాండ్ చేశారు.విద్యార్థుల సమ స్యలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని విమర్శించారు. పెండింగ్‌లో ఉన్న రూ.11,000 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధుల విడుదలలో జరుగుతున్న జాప్యం వల్ల ప్రతి సంవత్సరం సుమారు రెండు లక్షల మంది విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతిరోజు దిల్సుఖ్ నగర్, అశోక్ నగర్ లో నిరుద్యోగు లు వేలాది సంఖ్యలో ధర్నాలు చేస్తా ఉంటే రేవంత్ రెడ్డి మొద్దు నిద్ర పోతావున్నా డనీ విమర్శించారు .ఈ పరిస్థితికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బాధ్యత వహించి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.అలాగే నారాయ ణపేట జిల్లా విద్యాసంస్థలో మౌలిక వసతుల కొరత, ఖాళీ అధ్యాపక పోస్టులను భర్తీ చేయడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించా రు. విద్యా రంగ సమస్య లను వెంటనే పరిష్కరించి, విద్యార్థుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరిని వీడాలని కోరారు. విద్యార్థుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే అమలు చేయకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమా లను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించా రు.ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర కార్యదర్శి సతీష్, చరణ్ రెడ్డి, కళాశా ల అధ్యక్షులు రోహిత్, తరుణ్ రవి,మేఘన, అక్షర కళాశాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఢిల్లీలో విద్యార్థులపై లాఠీచార్జీకి నిరసనగా బెజ్జంకిలో విద్యాసంస్థల బంద్

బెజ్జంకి,జూలై 24 (వుదయం ప్రతినిధి)

ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థి, యువజన సంఘాలపై పోలీసులు జరిపిన లాఠీచార్జీని నిరసిస్తూ ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్, ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని విద్యాసంస్థల బంద్ నిర్వహించారు. ఈ బందుకు విద్యార్థులు మద్దతు తెలపడంతో విద్యాసంస్థలు మూతపడ్డాయి.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు సంగెం మధు మాట్లాడుతూ,విద్యార్థులు లేవనెత్తుతున్న న్యాయమైన సమస్యలకు సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం లాఠీచార్జీలతో ఉద్యమాలను అణచివేయాలని చూడటం ప్రజాస్వామ్యానికి విరుద్ధమని విమర్శించారు. వరుస ప్రశ్నాపత్రాల లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, ముఖ్యంగా నీట్ పరీక్ష ప్రశ్నాపత్రం లీకేజీపై సమగ్ర దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన చేపట్టిన విద్యార్థులపై లాఠీచార్జీ చేసి అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు మాయని మచ్చ అని పేర్కొన్నారు.



పరీక్షల నిర్వహణలో పూర్తి పారదర్శకత పాటిస్తూ విద్యార్థులకు న్యాయం చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు బొమ్మిడి సాయి, ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి దొంతరవేణి మహేష్, ఏఐఎస్ఎఫ్ మండల అధ్యక్షుడు రాకేష్, ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాబు, కొడముంజ శంకర్ విద్యార్థుల తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ నమోదు మనందరి బాధ్యత

- ఎస్ఐఆర్‌ను సీరియస్‌గా తీసుకోవాలి : మంత్రి జూపల్లి కృష్ణారావు
- గడువులోగా ఎన్యూమరేషన్ ఫారం తప్పనిసరిగా నింపాలి

కొల్లాపూర్, జూలై 24 (వుదయం ప్రతినిధి):

ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ SIR ప్రక్రియను నిర్లక్ష్యం చేయొద్దని, గడువులోగా ఎన్యూమరేషన్ ఫారాలు నింపి సమర్పించి ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును కాపాడుకోవాలని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు. బీఎల్ఏలు, బీఎల్వోలు, పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అర్హులైన ఒక్క ఓటరు పేరు కూడా జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని ఆదేశించారు. కొల్లాపూర్ పట్టణంలో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ SIR ప్రక్రియను శుక్రవారం మంత్రి స్వయంగా పరిశీలించారు. వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్‌ను సందర్శించి, ఓటర్లు, పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాట్లాడారు. ఫారాల పంపిణీ, స్వీకరణ, నమోదు ప్రక్రియపై ఆరా తీశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రతి వార్డు, గ్రామంలోని బీఎల్ఏలు, బీఎల్వోలు అప్రమత్తంగా వ్యవహరించాలని ఆదేశించారు. ఓటరు జాబితా సవరణలో ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్హులైన స్థానిక ఓటర్ల పేర్లు ఎట్టి పరిస్థితుల్లోనూ జాబితా నుంచి తొలగిపోకుండా ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. పారదర్శకమైన ఓటరు నమోదు ప్రక్రియలో బీఎల్ఏల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. అనంతరం SIR ప్రక్రియపై నిర్వహించిన సమీక్షలో బీఎల్ఏలు, బీఎల్వోల పనితీరును మంత్రి పరిశీలించారు. ఫారాల పంపిణీ సజావుగా జరుగుతోందా, నింపిన ఫారాలను సకాలంలో తిరిగి సేకరిస్తున్నారా అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఫారాల స్వీకరణ, డిజిటలైజేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆదేశించారు. డిజిటలైజేషన్‌లో ఎలాంటి తప్పిదాలు చోటుచేసుకోకుండా ఆపరేటర్లతో అత్యంత జాగ్రత్తగా పని చేయించాలని సూచించారు.



ఓటర్ల నుంచి అందిన ఫారాలను వెంటనే డిజిటలైజ్ చేయాలని, ఫారాలు నింపడంలో ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించి అవసరమైన సహాయం అందించాలని బీఎల్వోలకు ఆదేశించారు.ఇళ్ల వద్ద అందుబాటులో లేని ఓటర్లను ఫోన్ ద్వారా సంప్రదించి వివరాలు సేకరించి ఫారాలు అందజేయాలని సూచించారు. బీఎల్వోలకు కేటాయించిన పరిధిలో అందుబాటులో లేని ఓటర్ల వివరాలను వెంటనే సూపర్వైజర్ల దృష్టికి తీసుకెళ్లాలని మంత్రి ఆదేశించారు.

# బెజ్జంకిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

బెజ్జంకి, జూలై 24 (వుదయం ప్రతినిధి)

సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కేటీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేసి కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం మాట్లాడుతూ, కేటీఆర్ నేటి యువతకు స్ఫూర్తిగా నిలుస్తున్నారని, తెలంగాణ అభివృద్ధికి ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు.రాష్ట్ర ఐటీ రంగ అభివృద్ధిలో కేటీఆర్ కీలక పాత్ర పోషించారని, యువతకు ఆదర్శ నాయకుడిగా ఎదిగారని పేర్కొన్నారు. కేటీఆర్ బెజ్జంకి లక్ష్మీనరసింహ స్వామి ఆశీస్సులతో కేటీఆర్ ఆయురారోగ్యాలతో ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బెజ్జంకి సర్పంచ్ బొల్లం శ్రీధర్, సీనియర్ నాయకులు లింగాల లక్ష్మణ్, కనగండ్ల తిరుపతి, చింతకింది



శ్రీనివాస్ గుప్తా, చెలుకల తిరుపతి రెడ్డి, బోయినపల్లి శ్రీనివాస్ రావు, కోమిరె మల్లేశం, గుబిరె మల్లేశం, ఎలుక దేవయ్య, నలువాల స్వామి, కర్రావుల మల్లేశం, ఉపసర్పంచ్ దూమల మహేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి ఎల శేఖర్ బాబు, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ దీటి రాజు పాల్గొన్నారు.

# ప్రజల గొంతుక మూగబోయినా... పోరాట స్ఫూర్తి చిరస్థాయి

- విప్లవ ప్రజాగాయకుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను విజయవంతం చేయాలి
- సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్ పిలుపు

గద్వాల, జూలై 24 (వుదయం బ్యూరో):

ప్రజల హక్కుల కోసం జీవితాన్ని అంకితం చేసి, తన గానాన్ని ప్రజా పోరాటాల ఆయుధంగా మలిచిన విప్లవ ప్రజాగాయ కుడు కామ్రేడ్ అరుణోదయ నాగన్న సంతాప సభను ప్రజలందరూ పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు జమ్మిచేడు కార్తీక్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అరుణోదయ నాగన్న తన పాటల ద్వారా అణగారిన వర్గాల ఆవేదనను సమాజానికి వినిపిస్తూ ప్రజా ఉద్యమాలకు అపూర్వమైన స్ఫూర్తినిచ్చారని పేర్కొన్నారు. రైతులు, కార్మికులు, కూలీలు, దళితులు, గిరిజనులు, పేద ప్రజల సమస్యలను తన గళంతో ప్రతిధ్వనింపజేస్తూ ప్రజా చైతన్యాన్ని విస్తరించారని అన్నారు. ప్రజాస్వామ్య హక్కులు, సామాజిక న్యాయం, సమానత్వం కోసం ఆయన సాగించిన నిరంతర పోరాటం ఉద్యమ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ప్రజల పక్షాన చివరి శ్వాస వరకు నిలిచిన ఆయన జీవితం నేటి తరానికి ఆదర్శమని, ప్రజా సాంస్కృతిక ఉద్యమానికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. సంతాప సభలో కామ్రేడ్ నాగన్న జీవితం, ఉద్యమ ప్రస్థానం, ప్రజా సాంస్కృతిక రంగానికి ఆయన అందించిన





సేవలు, ఆశయాలు, పోరాట స్ఫూర్తిని స్మరించుకుంటామని తెలిపారు. ఆయన ఆశయాలను ఆచరణలో కొనసాగిస్తూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలను మరింత బలోపేతం చేయడమే ఆయనకు నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కావున జిల్లాలోని ప్రజాసంఘాల నాయకులు, కార్యకర్తలు, విద్యార్థి, యువజన, కార్మిక, రైతు, మహిళా సంఘాల ప్రతినిధులు, కళాకారులు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని సంతాప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు గంజిపేట కోళ్ల ఆంజనేయులు, బీరెల్లి దానయ్య, పౌల్ రాజు, ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జులై 26 ఆదివారం రిజర్వేషన్ డే సెలబ్రేషన్

రంగారెడ్డి జిల్లా ( వుదయం ప్రతినిధి ):

రంగారెడ్డి జిల్లా ఆమనగల్ పట్టణంలో రిజర్వేషన్ డే కరపత్రాలను ఛత్రపతి సాహు జి మహారాజ్ జయంతి సందర్భంగా సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో హైకోర్టు న్యాయవాది బహుజన సేన వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ కదిరే కృష్ణ ఏర్పాటుచేసిన రిజర్వేషన్ డే కు ముఖ్య అతిథిగా జస్టిస్ నగేష్ భీమపాక హైకోర్టు న్యాయమూర్తి, మరియు సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్,మాజీ ప్రెసిడెంట్ తెలంగాణ హైకోర్టు బార్ అసోసియేషన్ ఎనమల జగన్ లతో కలిసి ఛత్రపతి సాహు జి మారాజ్ జయంతి సందర్భంగా రిజర్వేషన్ డే ను డాక్టర్ కదిరే కృష్ణ ఏర్పాటు చేశారు, ఇట్టి కరపత్రాలను ఆమనగల్ పట్టణంలో బహుజన సేన జిల్లా అధికార ప్రతినిధి వర్కాల శేఖర్ ఆధ్వర్యంలో కరపత్రాలను విడుదల చేయడం జరిగింది, శేఖర్ మాట్లాడుతూ భారతదేశంలో అణిచివేయబడ్డ వర్గాలకు రాజ్యాంగం ప్రతిపాదించిన రిజర్వేషన్లను నిర్వీర్యం చేయబడ్డాయని అలాగే వివిధ రాష్ట్రాలలో విభిన్న పద్ధతులలో పాతాళానికి తొక్క పడ్డాయని అలాగే ఈడబ్ల్యూఎస్ పేరుతో రిజర్వేషన్లను అమలు జరుపుతూ బహుజన వర్గాలకు అన్యాయం చేస్తున్నారన్నారు, రిజర్వేషన్ పితామహుడు ఛత్రపతి సాహు జీ మహారాజ్ గారు మరియు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారు భారత రాజ్యాంగంలో ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించడానికి ప్రధాన కారకులు,



ఈరోజుకు కూడా నూటికి 85% ఉన్న బహుజనులు వారి వలన మనుషులుగా జీవిస్తున్నారు, బహుజన సేన ఆధ్వర్యంలో జులై 26న ఆదివారం రోజు జయప్రదం చేయడానికి మేధావులు, విద్యార్థులు ,ఉద్యోగులు ,రిజర్వేషన్ అనుభవిస్తున్న ప్రతి ఒక్కరూ హాజరు కావాలని కోరారు, ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల రాములు యాదవ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు బానావత్ హనుమంత్ నాయక్, రమేష్ నాయక్, కృష్ణా నాయక్, మహమ్మద్ అబ్దుల్ రఫీ మైనార్టీ యువ నాయకుడు, శివ, అలివేలు,నాగలక్ష్మి, జంగమ్మ,శివలీల తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి





- ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి

నాగర్ కర్నూల్, జులై 24 (వుదయం ప్రతినిధి) :

ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు బూత్ లెవల్ ఏజెంట్లు కీలకంగా పనిచేయాలని నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం నాగర్‌కర్నూల్ పట్టణ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం (సౌభాగ్య గార్డెన్స్)లో నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులకు చెందిన BLAల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పార్టీ బలోపేతం, బూత్ స్థాయి సంస్థాగత నిర్మాణం, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ, ప్రజా సమస్యల పరిష్కారంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి బూత్‌లో కాంగ్రెస్ ఆధిక్యం సాధించేలా BLAలు బాధ్యతతో పనిచేయాలని, అధికారులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తీగల సునేంద్ర కుమార్, మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జక్కా రాజ్ కుమార్ రెడ్డి, డిసిసి కార్యదర్శి కొత్త శ్రీనివాసులు, మున్సిపల్ కౌన్సిలర్లు నిజాముద్దీన్, శంకర్, సింధు, పద్మమ్మ, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదుగు శ్రీనివాసులు, ఖాజా ఖాన్, ఆవంచ రాజు, హరీష్ గౌడ్, BLAలు పాల్గొన్నారు.

# ఆరుతడి పంటలే ప్రత్యామ్నాయం

- ఎల్‌నినో ప్రభావంతో రైతులకు వ్యవసాయశాఖ అప్రమత్తం కావాలి
- ఆగస్టు 15లోగా విద్యార్థులకు నాణ్యమైన యూనిఫాంల పంపిణీ పూర్తి చేయాలని అధికారులకు కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశం

గద్వాల, జూలై 24 (వుదయం బ్యూరో):

ఎల్‌నినో ప్రభావంతో ఈ ఖరీఫ్‌లో సాధారణం కంటే తక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉన్నందున రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా వ్యవసాయశాఖ అధికారులు గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదేశించారు. అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఆగస్టు 15లోగా ఏకరూప దుస్తుల పంపిణీ పూర్తి చేసి, నాణ్యతలో రాజీ పడొద్దని సంబంధిత అధికారులను స్పష్టం చేశారు.రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం హైదరాబాద్ నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో వర్షపాతం, ఖరీఫ్ సాగు, యూనిఫాంల పంపిణీ తదితర అంశాలపై జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. అనంతరం గద్వాల ఐడీఓసీలో జిల్లా అధికారులతో నిర్వహించిన సమావేశంలో కలెక్టర్ పలు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులకు పంటల ఎంపికపై శాస్త్రీయ సూచనలు అందించాలని, తక్కువ నీటితో సాగయ్యే పంటలపై ప్రత్యేక ప్రచారం నిర్వహించాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ నెల 27 నుంచి 29 వరకు నిర్వహించే విత్తన మేళాలను రైతులకు ఉపయోగపడేలా సమర్థవంతంగా నిర్వహించి, నాణ్యమైన విత్తనాల సరఫరా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందజేయాల్సిన యూనిఫాంల





కుట్టు పనులను మహిళా స్వయం సహాయక సంఘాల ద్వారా వేగవంతం చేయాలని, వారికి అవసరమైన వస్త్రాలు, ఇతర సామగ్రిని సకాలంలో అందించాలని కలెక్టర్ పేర్కొన్నారు. కుట్టు పనుల్లో నాణ్యత పాటిస్తూ గడువులోగా పంపిణీ పూర్తి చేయాలని ఆదేశించారు. మండలాల వారీగా విద్యార్థుల సంఖ్య, అవసరమైన యూనిఫాంలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు.జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి రైతుల్లో అవగాహన పెంచాలని, భూగర్భ జలాలు తగ్గుముఖం పట్టిన ప్రాంతాల్లో భవిష్యత్ తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖలు మండల, గ్రామస్థాయిలో కార్యాచరణ ప్రణాళికలు సిద్ధం చేసి ప్రభుత్వ లక్ష్యాల సాధనకు కృషి చేయాలని సూచించారు.సమావేశంలో అదనపు కలెక్టర్ నర్సింగరావు, డీఈవో విజయలక్ష్మి, డీపీఓ శ్రీకాంత్, డీఆర్‌డీఓ ముషాహిదా బేగం, డీఏఓ వీరప్ప, సీపీఓ పాపయ్య, డీడబ్ల్యూఓ సునందతో పాటు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# ఆక్రమణల చెరలో ఆత్మీయ రచ్చకట్ట!

- ఏడు పదుల నాటి రావిచెట్టు రక్షణకు పెద్దతాండ్రపాడు 'సమరభేరి'
- అక్రమ కట్టడాలు కూల్చేయాల్సిందే... రచ్చకట్ట తీర్చిదిద్దాల్సిందే!
- గ్రామసభలో ఊరంతా ఏకగ్రీవ తీర్మానం... అధికారులకు హెచ్చరిక తరహా వినతి

రాజోలి జూలై 24 (వుదయం బ్యూరో):

గ్రామ మూలాలను మింగేస్తున్న ఆక్రమణదారుల ఆగడాలపై పెద్దతాండ్రపాడు ఆగ్రహంతో రగిలిపోయింది. ఏడు పదుల చారిత్రక చరిత్ర కలిగిన రావి చెట్టును కాపాడుకునేందుకు, కబ్జాకు గురైన సాంప్రదాయ 'రచ్చకట్ట'ను పునరుద్ధరించేందుకు ఊరంతా ఏకతాటిపైకి వచ్చింది. రాజోలి మండల పరిధిలోని పెద్దతాండ్రపాడులో సర్పంచ్ శ్రీ సుబ్బారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన గ్రామసభ... ప్రజా ఆగ్రహానికి, వారసత్వ సంరక్షణ శోధనకూ వేదికగా మారింది.

కబ్జాకోరల్లో చారిత్రక సాక్ష్యం!

తరతరాలుగా పల్లె ప్రజల సుఖదుఃఖాలకు, రచ్చబండ చర్చలకు నిలయంగా మారిన రావిచెట్టు చుట్టూ కొందరు స్వార్థపరులు అక్రమంగా దుకాణాలు, కాంపౌండ్ గోడలు నిర్మించడాన్ని గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. ఈ అక్రమ నిర్మాణాలను తక్షణమే నేలమట్టం చేసి, రచ్చకట్టకు పూర్వ వైభవం తీసుకురావాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ రావిచెట్టు కేవలం పచ్చని చెట్టు కాదు... మా ఊరి సంస్కృతికి సజీవ సాక్ష్యం! పూర్వీకుల జ్ఞాపకాలను, గ్రామ ఐక్యతను భవిష్యత్ తరాలకు అందించేందుకు ఎలాంటి పోరాటానికైనా సిద్ధం. అధికారులు తక్షణమే క్షేత్రస్థాయి పరిశీలన జరిపి, ఆక్రమణలను తొలగించకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని గ్రామస్తులు స్పష్టం చేశారు.

ప్రధాన డిమాండ్లు:

ఉక్కుపాదం: రావిచెట్టు చుట్టూ నిర్మించిన అక్రమ దుకాణాలు, గోడలను తక్షణమే తొలగించాలి. పునర్నిర్మాణం: సాంప్రదాయ రచ్చకట్టను పునరుద్ధరించి గ్రామస్తుల వినియోగానికి అందుబాటులోకి తేవాలి.

చారిత్రక పరిరక్షణ: పంచాయతీ నిధులతో చెట్టు చుట్టూ రక్షణ చర్యలు చేపట్టాలి.



# రాజానెల్లి ప్రభుత్వ పాఠశాలలో ఎంఆర్ఓ సుప్రియ ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో నేలపై కూర్చొని సహ భోజనం"

కోహీర్ జులై 24 (వుదయం ప్రతినిధి )

కోహీర్ మండల పరిధిలోని రాజానెల్లి గ్రామంలో శుక్రవారం నాడు ఎంఆర్ఓ సుప్రియ ప్రభుత్వ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలలోని తరగతి గదులు, పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించిన ఆమె, విద్యార్థుల బోధనా సదుపాయాలు మరియు విద్యా నైపుణ్యాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో నేరుగా ముచ్చటించి, బాగా చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని, క్రమశిక్షణతో మెలగాలని సూచించారు.

మధ్యాహ్న భోజన నాణ్యతను స్వయంగా పరిశీలించిన ఎంఆర్ఓ, విద్యార్థులతో కలిసి నేలపై కూర్చొని సహ భోజనం చేశారు. భోజనం రుచిగా ఉందో లేదో విద్యార్థులను ఆరా తీసి, భోజనాన్ని ఎల్లప్పుడూ నాణ్యతా ప్రమాణాలకు అనుగుణంగా, పరిశుభ్రమైన వాతావరణంలో వడ్డించాలని ఉపాధ్యాయులను ఆదేశించారు.సమయపాలన పాటిస్తూ విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేలా చర్యలు తీసుకోవాలని, పాఠశాల సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ అశ్విన్ ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర ప్రభుత్వ విప్ యన్నం శ్రీనివాస్ రెడ్డి కి ఘన సన్మానం

వెల్దండ, జూలై 25 (వుదయం )

మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యన్నం శ్రీనివాస్ రెడ్డి రాష్ట్ర మంత్రి హోదా రాష్ట్ర ప్రాధాన్యత ప్రోటోకాల్ గా నియమితులైన సందర్భంగా హైదరాబాదులోని అసెంబ్లీ హాలులోని సీఎల్పీ కార్యాలయంలో వెల్దండ గ్రామ మాజీ సర్పంచ్ నాగర్ కర్నూల్ జిల్లా డిసిసి ఉపాధ్యక్షులు యన్నం భూపతిరెడ్డి ఆర్యవైశ్య మహాసభ జిల్లా అధ్యక్షులు బచ్చు రామకృష్ణ రిటైర్డ్ ఉపాధ్యాయులు యన్నం కృష్ణారెడ్డి శుక్రవారం శ్రీనివాస్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించినారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దండ మండల కేంద్రానికి చెందిన యన్నం శ్రీనివాసరెడ్డి మహబూబ్నగర్ ఎమ్మెల్యేగా రెండవసారి గెలిచి రాష్ట్ర మంత్రి హోదా గా నియమితులైనందుకు మన ప్రాంతానికి గర్వకారణం అని అన్నారు.



# గ్రేటర్ హైదరాబాద్



## ధర్నా చౌక్ కి కదిలిన పటాన్చెరు యువతరం..

**పటాన్చెరు**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతూ.. ప్రశ్నించిన వారిపై దమనకాండ కొనసాగిస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. తమ భవిష్యత్తు కోసం పోరాటం చేస్తున్న విద్యార్థి లోకానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆయన తెలిపారు. దేశ రాజధాని ఢిల్లీలో విద్యార్థులు, యువతపై కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం చేస్తున్న దమనకాండకు వ్యతిరేకంగా శుక్రవారం భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ధర్నా చౌక్ లో చేపట్టిన నిరసన కార్యక్రమానికి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆధ్వర్యంలో వందలాదిమంది విద్యార్థులు, యువకులు ద్విచక్ర



వాహనాలు, 300 పైగా కార్లలో ర్యాలీగా బయలుదేరి వెళ్లారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని జీఎంఆర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలోని ప్రభుత్వం విద్యారంగాన్ని భ్రష్టు పట్టిస్తోందని విమర్శించారు. గత 12 సంవత్సరాల ఎన్డీఏ ప్రభుత్వ హయాంలో 158 పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ అయ్యాయని పేర్కొన్నారు. నీట్ వంటి కీలకమైన జాతీయ స్థాయి పరీక్షల ప్రశ్నాపత్రాలు లీక్ కావడం మూలంగా లక్షలాది మంది విద్యార్థుల జీవితాలు అగమ్యగోచరంగా మారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ పనితీరులో పారదర్శకత కరువైందని.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. ప్రశ్నాపత్రాల లీకేజీ అంశంలో న్యాయం చేయాలంటూ లక్షలాదిమంది విద్యార్థులు ఢిల్లీ జంతర్ మంతర్ వేదికగా శాంతియుత నిరసన ప్రదర్శనలు చేపడుతుంటే.. అత్యంత పాశవికంగా లాఠీచార్జీలు, టియర్ గ్యాస్ ప్రయోగిస్తూ కేంద్ర ప్రభుత్వం నియంత పరిపాలన కొనసాగిస్తుందని దుయ్యబట్టారు. ప్రజాస్వామ్య భారతదేశంలో ప్రశ్నించడమే నేరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల పోరాటానికి బిఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు అందిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ కోఆర్డినేటర్ ఆదర్శ్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, యువత, విద్యార్థి విభాగం కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## అమరుల ఆశయ సాధనే లక్ష్యంగా గీతన్నల చైతన్య యాత్ర

**ముషీరాబాద్, జూలై 24(వుదయం)**

కల్లుగీత కార్మికుల సమస్యల పరిష్కారం, ఎన్నికల హామీల అమలు, అమరుల ఆశయాల సాధన లక్ష్యంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది ఆగస్టు 2 నుంచి 18 వరకు నిర్వహించనున్న "అమరుల యాదిలో గీతన్నల చైతన్య యాత్ర" పోస్టర్‌ను మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు చెరుపల్లి సీతారాములు ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో జరిగిన సమావేశానికి కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల రమణ అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో కల్లుగీత కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్‌ను రూ.4



వేలుకు, ప్రమాద మరణ పరిహారాన్ని (ఎక్స్‌గ్రేషియా) రూ.10 లక్షలకు పెంచుతామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, అలాగే 50 సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి కల్లుగీత కార్మికుడికి పెన్షన్ మంజూరు చేయాలని కోరారు.అంతేకాకుండా, ప్రాణాపాయ పరిస్థితుల్లో పనిచేసే కల్లుగీత కార్మికులందరికీ "కాటమయ్య రక్షణ కవచం" పేరుతో ప్రత్యేక భద్రతా పథకాన్ని అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్ర గౌరవ ప్రతీకగా ఆగస్టు 18లోపు హైదరాబాద్ ట్యాంక్‌బండ్‌పై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని కోరారు. ఆగస్టు 2న మహబూబాబాద్ జిల్లా మానుకోటలో ప్రారంభమయ్యే గీతన్నల చైతన్య యాత్రను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని కల్లుగీత కార్మికులు, గౌడ సంఘాలు, ప్రజలను నాయకులు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు, గౌడ కల్లుగీత సంఘాల సమన్వయ కమిటీ రాష్ట్ర చైర్మన్ బాలగోని బాలరాజు గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణరావు గౌడ్, గోపా రాష్ట్ర అధ్యక్షులు బండి సాయన్న గౌడ్, గౌడ ఐక్య సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు అంబాల నారాయణ గౌడ్, సమ్మి ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మిగౌడ్, వంగ సదానందం గౌడ్, ప్రభులింగం గౌడ్, వి. వెంకట నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్, జులై 24,(వుదయం ప్రతినిధి ),**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని 273వ డివిజన్ బాచుపల్లి పరిధిలో నూతన డ్రైనేజీ లైన్‌ను, ఇంద్రానగర్ లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డిప్రారంభించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ కాలనీ వాసులు ఎదుర్కొంటున్న మురుగు నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే లక్ష్యంతో నూతన డ్రైనేజీ పనులను చేపట్టినట్లు తెలిపారు. ఇంద్రానగర్‌లో సీసీ రోడ్డు నిర్మాణంతో ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందుబాటు లోకి వస్తాయని,ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరిస్తూ అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొలన్ కృష్ణారెడ్డి, మాజీ ఉప సర్పంచ్, మాజీ ఎన్ఎంసి కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, నిజాంపేట్ సర్కిల్ కాంగ్రెస్ అధ్యక్షులు కొలన్రాజశేఖర్ రెడ్డి, బాచుపల్లి అధ్యక్షులు కొలన్ జీవన్ రెడ్డి, కొలన్ సీతారాం రెడ్డి, శంకర్, జీతయ్య, కొలన్ జనార్ధన్ రెడ్డి, బాల్ రెడ్డి, జిత్తు, రాజేందర్, లచ్చి రెడ్డి, శంకర్ రెడ్డి, ఎల్లం భాయ్ సతిరెడ్డి, పరమేష్ నాయక్, జి. శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు స్థానిక కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కేటీఆర్ జన్మదిన వేడుకలు..



**- ఫీవర్ ఆస్పత్రిలో పండ్ల పంపిణీ**
**- సేవే లక్ష్యంగా బీఆర్ఎస్ నాయకుల సామాజిక కార్యక్రమం**

**ముషీరాబాద్, జూలై 24(వుదయం)**

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ గారి 50వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని సేవా కార్యక్రమాల్లో భాగంగా ఈ రోజు ఫీవర్ ఆస్పత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నగేష్ ముదిరాజ్ గారు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మహిళలు, చిన్నారులు, వృద్ధులకు స్వయంగా పండ్లు పంపిణీ చేసి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. సమాజానికి సేవ చేయాలనే సంకల్పంతో కేటీఆర్ జన్మదినాన్ని ప్రతి ఏడాది ప్రజా సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ లక్ష్యమని, కేటీఆర్ నాయకత్వంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. జన్మదిన వేడుకలను ఆడంబరాలకు దూరంగా, అవసరమైన వారికి అండగా నిలుస్తూ నిర్వహించడం పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రజాప్రతినిధులు, యువ నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## బాచుపల్లి నూతన సీఐని కలిసిన కాంగ్రెస్ నాయకులు

**బాచుపల్లి, జులై 24,(వుదయం ప్రతినిధి )**

నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ కు నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ (సీఐ)గా బాధ్యతలు చేపట్టిన సీఐ పి డి నాయుడుని ప్రగతి నగర్ 276 డివిజన్ శ్రీ సాయి నగర్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు జి మల్లికార్జున్ వారి మిత్ర బృందం మర్యాద పూర్వకంగా కలిసి అంబేద్కర్ చిత్ర పటం అందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసుశాఖ తో ఎల్లప్పుడూ సమన్వయంతో పనిచేస్తామని, డివిజన్ లో ప్రశాంత వాతావరణం కొనసాగేందుకు ప్రజాప్రతినిధులు, రాజకీయ నాయకులు, ప్రజలు పోలీసులకు సహకరించాల్సిన అవసరం ఉందన్నారు.ప్రజలకు పోలీసు శాఖపై మరింత నమ్మకం పెరిగేలా సమస్యలకు సత్వర పరిష్కారం లభించేలా నూతన సీఐ సమర్థవంతంగా సేవలందించాలని ఆకాంక్షించారు. పోలీసు శాఖ చేపట్టే నేరాల నివారణ, శాంతి భద్రతల పరిరక్షణకు పోలీసులకు తమ వంతు పూర్తి సహాయ సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసాయి నగర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మేడ శీను, దామరగిద్ద శేఖర్, దుప్పటి సంతోష్, షేక్ రహీం భాయ్, మహమ్మద్ యూసుఫ, వాజిద్, మహమ్మద్ అబ్దుల్ బషీర్, దొడ్ల పాపయ్య, కె. సత్యనారాయణ శెట్టి, బ్రహ్మం, సాయి, తదితరులు పాల్గొన్నారు.

## 7వ వార్డులో డ్రైనేజీ పనులకు శ్రీకారం



**- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అభివృద్ధి పనులు ప్రారంభం**

**శంకర్‌పల్లి, జూలై24(వుదయం)**

శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని రామంతపురం 7వ వార్డులో డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శ్రీకారం చుట్టారు. స్థానిక ప్రజలు చాలా కాలంగా ఎదురుచూస్తున్న డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించే దిశగా ఈ పనులను వార్డు కౌన్సిలర్ బండ్లగూడ ప్రశాంత్ ఆధ్వర్యంలో ప్రారంభించారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ ప్రశాంత్ మాట్లాడుతూ... వార్డులో పారిశుద్ధ్య సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ వ్యవస్థను బలోపేతం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందించేందుకు దశలవారీగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు.స్థానికులు డ్రైనేజీ పనుల ప్రారంభంపై హర్షం వ్యక్తం చేస్తూ, పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో మీనపల్లి సామెల్,తలారి ఆంజనేయులు,తలారి కిష్టయ్య,మీ నపల్లి లక్ష్మణ్,జొన్నాడ ప్రభాకర్,తలారి బుచ్చయ్య,మీనపల్లి జంగయ్య స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## బడి పిల్లలకు దుస్తులు త్వరగా ఇవ్వండి




**రంగారెడ్డి జిల్లా.**

ప్రభుత్వ పాఠశాలలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ శాఖల అధికారులు, విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సూచించారు. మండల స్థాయిలో అధికారుల మధ్య సమన్వయం బలోపేతం చేసి, ఎంఈఓలు, ఏపీఎంలు, ప్రధానోపాధ్యాయులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీలు (ఎస్ఎంసీలు) కలిసి పని చేయాలని పాఠశాలల వారీగా ప్రధానోపాధ్యాయులు, సంబంధిత సిబ్బందితో సమన్వయం కొనసాగిస్తూ పనుల పురోగతిని ప్రతిరోజూ సమీక్షించాలని సూచించారు. నిర్ణయించిన లక్ష్యాలను చేరుకునేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) కిరణ్మయి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కృష్ణారెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి వెంకటేశ్వర్లు, జిల్లా వ్యవసాయ అధికారి సుజాత, పిడి మెప్మా వెంకట నారాయణ, ట్రైబల్ వెల్ఫేర్ అధికారి రామేశ్వరి దేవి, సంబంధిత ఆర్.సి.ఓ.లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.


**IN THE COURT OF THE 1st JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURT:: AT SECUNDERABAD**
**O.S.No. 303 of 2025**

*Between:*
State Bank of India .... **Plaintiff/s**
**AND**
Sri Ganesh & another ...**Defendants**

T1. Sri Ganesh,
Its Proprietor M.Vimala, W/o.M.Srinivas, aged about 41 years, OCC: Business, 2-4-938/2, OPP. Ramakrishna Hospital Line, Beside Rudra Enterprises, Kachiguda, Nimboliadda, Hyderabad-500027., Ph.8121522436, 8897916243
2. M.Vimala, W/o.M.Srinivas, aged about 41 years, OCC: Business, 2-4-938/2, OPP. Ramakrishna Hospital Line, Beside Rudra Enterprises, Kachiguda, Nimboliadda, Hyderabad-500027., Ph.8121522436, 8897916243 ......**Defendants**

**NOTICE**
That the above named plaintiff herein filed the above suit against you for recovery of money and the case is posted to 21-09-2026. Therefore you are hereby called upon to appear before the Hon'ble court above mentioned on 21-09-2026 at 10.30 AM either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.
*[By order of the Hon'ble Court]*
**sd/-**
**M.A.Krishna Rao**
**Advocate**
**Shop No.18, Sri Dattasai Complex, RTC X Roads, Hyderabad.**



**IN THE COURT OF THE 1st JUNIOR CIVIL JUDGE:: CITY CIVIL COURT :: AT SECUNDERABAD**
**O.S.No. 615 of 2025**

*Between:*
State Bank of India .... **Plaintiff/s**
**AND**
Mahithi Kiranam & Beauty Parlour & another ...**Defendants**

To
1.Mahithi Kiranam & Beauty Parlour, Its Proprietor G. Vanitha, W/o.G.Sambaiah, aged about 38 years, Occ: Business, 3-1-409, Mythrinagar, Road No.1, SBH Colony, Chintalkunta, LB Nagar, R.R.District.-500074 Ph.8019492208
2. G. Vanitha, W/o.G.Sambaiah, aged about 38 years, Occ: Business, 3-1-409, Mythrinagar, Road No.1, SBH Colony, Chintalkunta,LB Nagar, R.R.District.-500074, Ph.8019492208 ....**Defendants**

**NOTICE**
That the above named plaintiff herein filed the above suit against you for recovery of money and the case is posted to 17-09-2026. Therefore you are hereby called upon to appear before the Hon'ble court above mentioned on 17-09-2026 at 10.30 AM either in person or through counsel, otherwise the above matter will be heard and decided as per law.
*[By order of the Hon'ble Court]*
**sd/-**
**M.A.Krishna Rao**
**Advocate**
**Shop No.18, Sri Dattasai Complex, RTC X Roads, Hyderabad.**



**BEFORE THE MOTOR VEHICLES ACCIDENTS CLAIMS TRIBUNAL-CUM-XXIV ADDL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD**
**MV.O.P. No. 1009 of 2026**

*Between:*
AKUNURI RAJU .... **Plaintiff/s**
**AND**
PARTHASARATHY TRANSPORTS and others

To,
SAIDULU S/O NAGESHWAR RAO,AGE: MAJOR, Occ: DRIVER OF THE GOODS CARRIAGE HMV BEARING NO: TG-29-T-9429, R/O HNO: 22-134, MADAVA RAINGUDEM, HUZURNAGAR, SURYAPET-508 204 (R-3) ...**Respondent.**

Please take notice that the above named petitioner is filed the above O.P for grant of compensation against you and other Respondents, under Motor Vehicle Act and the case is posted to for your appearance. Therefore you are hereby informed to be present on **28-07-2026 at 10:30 a.m.**, before the above said Court in person or though advocate failing which the matter will be decided as ex-parte.
***[BY ORDER OF THE COURT]***
**sd/-**
**SRI. DASARI BABU RAO, ADVOCATE, OFFICE AT 17-1-382/R/41, T.S.R.T.C. OFFICER'S COLONY, CHAMPAPET, HYDERABAD-500 079.**



**IN THE COURT OF THE XXV ADDL. CHIEF JUDGE, CITY CIVIL COURTS, AT HYDERABAD.**
**I.A.No. 729 of 2023**
**IN**
**O.S. No. 909 of 2018**

*Between:*
Waheedunnisa Begum & others. Rep.by G.P.A **PETITIONERS/PLAINTIFFS**
**AND**
Mohammed Khan & others. **RESPONDENTS/ DEFENDANTS**

**NOTIC**
To
1. Mohammed Khan son of Late Mohammed Azam Khan, aged about 39 years, Business r/o H.No. 17-3-116/A-1 Imam Bada, Yakutpura, Hyderabad.
2.Mohammed Yousuf s/o Mohammed Osman, aged about 37 years, Business r/o 17-1-421, Umda Bazar, Doodh Bowli, Bahadurpura, Hyderabad. Please take notice that the I.A. No. 729 of 2023 in O.S. No. 909 of 2018 is posted for your appearance and counter, if any at 10-30 a.m. on 21-8-2026 and in case of your failure to appear on the appointed date than this Hon'ble court will proceed as per law in your absence.
***[BY ORDER OF THE HON'BLE COURT]***
**sd/-**
**AHMED KHAN ADVOCATE 12-2-97/1, MURADNAGAR MEHDIPATNAM, HYDERABAD-500 028.**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1230 OF 2025**

*Between:*
STATE BANK OF INDIA .... **Plaintiff/s**
**AND**
VAKDE SAI LOKESH ...**Defendants**

To,
VAKDE SAI LOKESH,
S/o Kallayappa, Door No.5-1-17, 5th Flor, Dharmavaram, Anantapur, Anantapuram, Andhra Pradesh-515004.
AND
#513B, 5th Floor, Minerva Complex, S.D Road, Secunderabad, Telanagana-500003
Employee Id-E00101638.

**NOTICE**
Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 05.08.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 05.08.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
***[BY ORDER OF THE COURT]***
**sd/-**
**VEERA SHIVA KUMAR ADVOCAT**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1240 OF 2025**

*Between:*
STATE BANK OF INDIA .... **Plaintiff/s**
**AND**
VAKDE SAI LOKESH ...**Defendants**

To,
JANNU PRASANNA KUMAR,
S/o J Prakasham, Aged about 32 Years, Occ: Doctor H.No.1-257, Paidipally, II Bus Stop, Hanamkonda, Warangal,Telanagana-506006.
AND
HWC Bondugula, PHC Rajapet, Yadadri Bhuvnagiri District-508105
Employee Code-2153278.

**NOTICE**
Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 05.08.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 05.08.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
***[BY ORDER OF THE COURT]***
**sd/-**
**VEERA SHIVA KUMAR ADVOCATE**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1243 OF 2025**

*Between:*
STATE BANK OF INDIA .... **Plaintiff/s**
**AND**
PEDDEMUL SUNITHA ...**Defendants**

To,
PEDDEMUL SUNITHA,
D/o Bodrai Beerappa, W/o PEDDEMUL Anil Kumar Aged about 39 Years, Occ: Private Employee, Plot No.A60, Second Floor, JJ Nagar Colony, Neredmet X Road, Malkajgiri-500094.
AND
Propanion India Pvt Ltd, Flat No.102, PS Residency, 1-98/90/70/14/D/102, VIP Hills, Jaihind Enclave, Madhapur-500081. Emp Code: PC047

**NOTICE**
Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 05.08.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 05.08.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
***[BY ORDER OF THE COURT]***
**sd/-**
**VEERA SHIVA KUMAR ADVOCATE**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333**



**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1242 OF 2025**

*Between:*
STATE BANK OF INDIA .... **Plaintiff/s**
**AND**
CHATRAGADDA PREM KUMAR ...**Defendants**

To,
CHATRAGADDA PREM KUMAR,
S/o. C Dharma Rao, Aged about 42 Years, Occ: Private Employee, Flat No.203, 2nd Floor, Yandmuri Layout, Gajularamaram, Quthuballapur, Telanagana-500055.
AND
Plot No.62, Flat No.4B, JNTU, Hitech City Road, Near Hitech City MMTS Station, KPHB Phase-7, Hyderabad, Telanagana-500072
Employee Code-18835.

**NOTICE**
Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 05.08.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 05.08.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
***[BY ORDER OF THE COURT]***
***sd/-***
***VEERA SHIVA KUMAR ADVOCATE***
***Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333***




**IN THE COURT OF THE HON'BLE I SENIOR CIVIL JUDGE,CITY CIVIL COURT, AT: HYDERABAD.**
**O.S.NO. 1244 OF 2025**

*Between:*
STATE BANK OF INDIA .... **Plaintiff/s**
**AND**
KONKATI VINEETH RAJU ...**Defendants**

To,
KONKATI VINEETH RAJU,
S/o K Rajarathnam, Aged about 26 Years, Occ: Private Employee, D-274, Club Area, Rudrampur, Kothagudem, Khammam- 507119.
AND
ProCrop Propanion India Pvt Ltd., Emp No.PC015 R.O:102, PS Residency, 1-98/90/70/14/D/102, VIP Hills, Jaihind Enclave, Madhapur, Hyderabad-500081.

**NOTICE**
Please take notice that the Plaintiff had filed the above suit for Recovery for Money against you. The Hon'ble Court had posted the above suit on 05.08.2026 for your appearance. Hence make it convenient to appear before the Hon'ble Court on 05.08.2026 at 10:30 A.M either personally or through authorized Counsel or otherwise the matter will be adjudicated in due process of law.
***[BY ORDER OF THE COURT]***
**sd/-**
**VEERA SHIVA KUMAR ADVOCATE**
**Off: # Flat No.104, 1st Floor, Agarwal Towers, H.No.2-3-703/2/A, Thirumala Nagar, Amberpet, Hyderabad-500013. Mob No: 9154450333**




## రోడ్డు ప్రమాదాలు ఆందోళనకరం

"దేశంలో నానాటికీ పెరిగిపోతున్న రోడ్డు ప్రమాదాలు ఆందోళన కలిగిస్తున్నాయి. గతేడాది దేశంలో 5,13,563 రోడ్డు ప్రమాదాలు సంభవించాయి. సగటున గంటకు 21 మంది చొప్పున మరణించారు. 2025తో పోలిస్తే ఇది 5.3 శాతం ఎక్కువ. దేశంలో సగటున ప్రతి గంటకు 59 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. గతేడాది జరిగిన ప్రమాదాల్లో 1,83,382 మంది మరణించారు. ఈ నేపథ్యంలో రహదారి భద్రత సాధించేందుకు అవగాహన పెంపుదల, సమగ్ర రహదారుల వాహనాల ఇంజినీరింగ్, సమర్థవంతంగా చట్టాల అమలు, అత్యవసర వైద్య సేవలనే నాలుగు విషయాలపై మేం దృష్టి సారించాం."

*-నితిన్ గడ్కరీ, కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి*

## 'వేమన' పద్యం

కానివాని చేతగాసు వీసంబిచ్చి
వెంటదిరుగువాడు వెఱ్ఱివాడు
పిల్లి తిన్న కోడి పిలిచిన పలుకునా
విశ్వదాభిరామ! వినురవేమ



# సంపాదకీయం

## ఎన్నాళ్లు తప్పించుకుంటారు..?

దేశ అత్యున్నత చట్టసభ పార్లమెంట్‌లో నిన్న మరోసారి ప్రజల ప్రశ్నలు ఓడిపోయాయి. కోట్లాది మంది విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టిన నీట్ పేపర్ లీకేజీపై కేంద్రం నుంచి సమాధానం రాలేదు. న్యాయం కోరుతూ వీధుల్లోకి వచ్చిన విద్యార్థులపై లాఠీలు ఎందుకు పడ్డాయో వివరణ లేదు. ప్రతిపక్షం లేవనెత్తిన అంశాలపై ప్రధాని నుంచి స్పందన అంతకన్నా లేదు. కానీ, సభను వాయిదాల మధ్య నెట్టేయడం మాత్రం యథేచ్ఛగా కొనసాగింది. ఇదంతా చూసినప్పుడు ఎవరికైనా ఒక సందేహం రాకమానదు. ఈ తప్పు నమ్మి ఓట్లేసి గెలిపించిన ప్రజలదా? లేదంటే వారి నమ్మకాన్ని వమ్ము చేస్తున్న పాలకులదా? ప్రజాస్వామ్యంలో ప్రభుత్వం మెజారిటీతో కాదు, జవాబుదారీ తనంతో నిలబడాలి. ఆ జవాబుదారీ తనానికి పార్లమెంట్ సాక్షిగా తాళం పడితే ప్రజా సమస్యలు ఎక్కడ చర్చించబడతాయి? మరెక్కడ పరిష్కారం వుతాయి? పార్లమెంట్ సమావేశాలు సజావుగా నిర్వహించడంలో అధికార పక్షానిదే కీలక పాత్ర. కానీ, మోడీ సర్కార్ హయాంలో ప్రతిసారి సభ వాయిదాలతోనే ప్రారంభమవడం దేశానికి ఏం సంకేతమిస్తోంది? సమాధానాలు కోరే ప్రతిపక్షాన్ని చర్చలతో ఎదుర్కొనే ధైర్యం లేకపోవడమే దీనికి కారణమనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

సమాధానం చెప్పాల్సిన ప్రశ్నలపై చర్చలు జరగకుండా సభలను ప్రతిష్టంభన, వాయిదా, రాజకీయ ఆరోపణలతో నెట్టుకురావడం ఏం సందేశమిస్తోంది? ఈ సమావేశాల్లో దేశవ్యాప్తంగా యువతను తీవ్ర ఆందోళనకు గురిచేసిన నీట్ పేపర్ లీకేజీపై సభలో సమగ్రచర్చ కోసం ప్రతిపక్షం పట్టుబట్టింది. ఢిల్లీలో శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై జరిగిన లాఠీచార్జిపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేసింది. ప్రధానమంత్రి స్వయంగా సభలో ప్రకటన చేయాలని కోరింది. అయితే ఈ డిమాండ్లకు స్పష్టమైన సమాధానం లేకపోగా సభ పదేపదే వాయిదా పడింది. దీనికి ప్రతి పక్షం నిరసనలే కారణంగా చెబుతున్న ప్రభుత్వం దారితీసిన కారణాలు, వాటిని పరిష్కరించే దమైన ప్రభుత్వ వైఫల్యాన్ని మాత్రం అంగీకరించడం లేదు! ఇది కేవలం ప్రతిపక్షం-ప్రభుత్వం మధ్య రాజకీయ ఘర్షణ కాదు. కోట్లాది మంది విద్యార్థులు, వారి కుటుంబాల జీవితాలకు సంబంధించిన అంశం. ఒక పరీక్ష పేపర్ లీక్ అయితే అది కేవలం ప్రశ్నాపత్రం లీక్ అయినట్టే కాదు, కష్టపడి చదివిన విద్యార్థుల ఆశలు, శ్రమ, భవిష్యత్తుపై నమ్మకం కూడా దెబ్బతింటుంది. ఈ పరిస్థితిలో న్యాయం కోరుతూ వీధుల్లోకి వచ్చిన విద్యార్థులను వినాల్సింది పోయి, వారిపై బలప్రయోగం విచారకరం. దీనిపై పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇండియా కూటమి సభ్యులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థులపై పోలీసు చర్యను ఖండించారు. ప్రజల సమస్యలపై చర్చ జరగాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షం పని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం. ఆ ప్రశ్నలకు సమాధానం చెప్పడం ప్రభుత్వ బాధ్యత. ప్రశ్నలు అడిగారనే కారణంతో ప్రతిపక్షాన్ని రాజకీయ ప్రత్యర్థిగా మాత్రమే చిత్రీకరించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఈ ఘటనలో ప్రధానమంత్రి బాధ్యతా రాహిత్యాన్ని విస్మరించలేం. దేశ యువతలో విశ్వాసం సన్నగిల్లి పరిస్థితిని ఎదుర్కొంటున్నప్పుడు, పార్లమెంట్ వేదికగా దేశానికి భరోసా ఇవ్వాల్సింది ప్రధాన మంత్రే. పరీక్షల విశ్వసనీయత దెబ్బతిన్నప్పుడు, విద్యార్థులు వీధుల్లోకి వచ్చినప్పుడు, పార్లమెంట్ స్తంభించినప్పుడు దేశ అత్యున్నత నాయకత్వం మౌనం పాటించడం సరైన సందేశం కాదు. రాజ్యాంగపరంగా ప్రభుత్వం మొత్తం పార్లమెంట్‌కు జవాబుదారీ. ఆ ప్రభుత్వానికి నాయకత్వం వహించే ప్రధానమంత్రి కూడా ప్రజలకు జవాబు చెప్పాల్సిన బాధ్యత నుంచి తప్పించుకోలేరు. ఇటీవలి కాలంలో పార్లమెంట్‌లో ఒక ప్రమాదకర ధోరణి పెరుగుతోంది. ప్రజల జీవితాలకు సంబంధించిన కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పడంలో ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది. కానీ చర్చలను పరిమితం చేయడం, రాజకీయ ఘర్షణల మధ్య సమావేశాలను ముగించడం సాధారణమవుతోంది. ఇది ప్రజాస్వామ్యానికి ఏమాత్రం శుభసూచకం కాదు. పార్లమెంట్‌లో ప్రతి పక్షం అడిగే ప్రతి ప్రశ్న వెనుక కోట్లాది మంది ప్రజల ఆందోళన ఉంటుంది. ఆ ప్రశ్నలను విస్మరించడం, సమాధానాలు ఇవ్వడం ప్రభుత్వ రాజ్యాంగబద్ధ బాధ్యత. ఆ బాధ్యతను నెరవేర్చడంలో సర్కార్ వైఫల్యం చెందితే ప్రతి స్తంభనకు కూడా ప్రభుత్వాన్ని ప్రశ్నించడం సహజమే.

**రచనలు పంపండి**

ఉదయం సాహిత్య పేజీ 'ఉష' కు సాహిత్య వ్యాసాలు, కవితలు, విమర్శలు పంపించాలని రచయితలకు ప్రత్యేకంగా విజ్ఞప్తి చేస్తున్నాం. అలాగే సంపాదకీయ పుటకు రాజకీయ ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక తదితర రంగాలపై వ్యాసాలు, సంపాదక లేఖలను పంపించవలసిందిగా కోరుతున్నాం. అలాగే ఈ కింది ఈమెయిల్ కు పంపించాలని మనవి.
voodayam2007@gmail.com
website : www.voodayam.com
Editor : 9247698676
1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020

# అవగాహన లేమితోనే నీటి ప్రమాదాలు

* నీటిలో మునిగి పోవడం వల్ల జరిగే అవాంచిత మరణాలను నివారించేందుకు, నీటి భద్రతపై అవగాహన కల్పించేందుకు, సంబంధిత చర్యలు చేపట్టేందుకు ఈ దినోత్సవం ఒక ప్రభావ వంతమైన వేదికగా నిలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది అనుకోకుండా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువకులు, ఆర్థికంగా వెనుకబడ్డ సముదాయాలు ఈ ప్రమాదానికి ఎక్కువగా గురవుతున్నారు. ఈ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొని, ఈ సమస్యపై ప్రభుత్వాలు, సంస్థలు, పౌరసమాజం కలిసి కలిసీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

## ప్రపంచ ముంపు నివారణ దినోత్సవం




ప్రతి సంవత్సరం జూలై 25న [illegible] ప్రపంచ ముంపు నివారణ దినోత్సవం (World Drowning Prevention Day) [illegible] ప్రపంచ ఆరోగ్య సంస్థ (WHO) [illegible] 2021లో [illegible] అవాంఛిత మరణాలను నివారించేందుకు, నీటి భద్రతపై అవగాహన కల్పించేందుకు, సంబంధిత చర్యలు చేపట్టేందుకు ఈ దినోత్సవం ఒక ప్రభావ వంతమైన వేదికగా నిలుస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి సంవత్సరం లక్షలాది మంది అనుకోకుండా నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు. ముఖ్యంగా చిన్న పిల్లలు, యువకులు, ఆర్థికంగా వెనుకబడ్డ సముదాయాలు ఈ ప్రమాదానికి ఎక్కువగా గురవుతున్నారు. ఈ నేపథ్యాన్ని పరిగణనలోకి తీసుకొని, ఈ సమస్యపై ప్రభుత్వాలు, సంస్థలు, పౌరసమాజం కలిసి కలిసీ చర్యలు తీసుకోవాల్సిన అవసరం అనివార్యంగా ఉంది.

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రతి సంవత్సరం సగటున 2.36 లక్షల మంది మునిగి పోవడం వల్ల మరణిస్తున్నారు. వీరిలో సగానికి పైగా వయస్సు 30 సంవత్సరాలకు లోపు వారే. ఐదేళ్ల లోపు పిల్లల్లో రోడ్డు ప్రమాదాల తర్వాత మునిగి పోవడం రెండవ అత్యధిక మరణ కారణంగా గుర్తించ బడింది. ప్రపంచ వ్యాప్తంగా 80 శాతం మునిగిపోయే మృతుల్లో పురుషులే అధికం కావడం గమనార్హం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, వియత్నాం, థాయిలాండ్, నైజీరియా, టాంజానియా వంటి దేశాల్లో మునిగిపోయే మరణాల శాతం అత్యధికంగా ఉంది. ఉదాహరణకు, బంగ్లాదేశ్‌లో సంవత్సరానికి సుమారు 19,000 మంది చిన్న పిల్లలు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు. పశ్చిమ ఆఫ్రికాలో 15 నుంచి 24 ఏళ్ల

ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదికల ప్రకారం, ప్రతి సంవత్సరం సగటున 2.36 లక్షల మంది మునిగి పోవడం వల్ల మరణిస్తున్నారు. వీరిలో సగానికి పైగా వయస్సు 30 సంవత్సరాలకు లోపు వారే. ఐదేళ్ల లోపు పిల్లల్లో రోడ్డు ప్రమాదాల తర్వాత మునిగి పోవడం రెండవ అత్యధిక మరణ కారణంగా గుర్తించ బడింది. ప్రపంచ వ్యాప్తంగా 80 శాతం మునిగిపోయే మృతుల్లో పురుషులే అధికం కావడం గమనార్హం. పాకిస్థాన్, బంగ్లాదేశ్, వియత్నాం, థాయిలాండ్, నైజీరియా, టాంజానియా వంటి దేశాల్లో మునిగిపోయే మరణాల శాతం అత్యధికంగా ఉంది. ఉదాహరణకు, బంగ్లాదేశ్‌లో సంవత్సరానికి సుమారు 19,000 మంది చిన్నపిల్లలు నీటిలో మునిగి ప్రాణాలు కోల్పోతున్నారు.

మధ్య వయస్సు గల యువకులు మునిగిపోతున్న వారి 40 శాతాన్ని కలిగి ఉన్నారు.

భారత దేశంలో కూడా ఈ సమస్య తీవ్రమైనది. ముఖ్యంగా తూర్పు గంగా తీర ప్రాంతాలు, బ్రహ్మపుత్రా నదీ పరివాహక ప్రాంతాలు, కోస్తా ఆంధ్ర, పశ్చిమ బెంగాల్, బీహార్, ఒడిశా, అస్సాం వంటి రాష్ట్రాల్లో వర్షాకాలం ముంపులు, ప్రమాదకర నీటి ప్రవాహాలు కారణంగా అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నారు. 2023లో మణిపూర్ లోని లొగ్టక్ రిజర్వాయర్ వద్ద పడవ మునిగి పాఠశాల పిల్లలతో పాటు 14 మంది మృత్యువాత పడ్డ సంఘటన, 2022లో మహారాష్ట్రలో వరద నీటిలో ముగ్గురు బాలురు గల్లంతైన ఘటనలు నీటి భద్రతపై ప్రజలలో సరైన అవగాహన లేకపోవడం, నియంత్రణ చర్యల లోపాన్ని నిరూపించాయి. కొన్ని సందర్భాల్లో నీటిమీద ప్రయాణాల సమయంలో లైఫ్ జాకెట్లు లేకపోవడం, పడవల్లో అధిక జనాభా ఉండటం, చక్రాల లేని తచ్చాడే పడవల వినియోగం వంటి కారణాల వల్ల ప్రాణ హానులు సంభవిస్తున్నాయి.ఈ సమస్యకు పరిష్కార మార్గాలు లేకపోలేదు. అయితే అవి ప్రజల చైతన్యంతో పాటు పాలనా యంత్రాంగం తగిన చర్యలు తీసుకున్నపుడే ఫలితాన్నిస్తాయి. మునిగి పోవడాన్ని నివారించేందుకు అనుసరించ వలసిన ప్రధాన కార్యాచరణలో పిల్లలు, యువత, గృహిణులు, వృద్ధులందరికీ ఈత శిక్షణ అందించడం మొదటి దశ. పాఠశాలలు, అంగన్‌వాడీలు, యువజన కేంద్రాల్లో ఈత శిక్షణ శిబిరాలు ఏర్పాటు చేయడం వల్ల అనేక మంది ప్రాణాలు కాపాడవచ్చు. రెండవది – ప్రతి నివాస ప్రాంతంలోని నీటి వనరులకు భద్రతా ఏర్పాట్లు చేయడం. చెరువులు, బావులు, బోర్లు, డ్రైన్లు వంటి వాటికి కంచెలు లేదా గ్రిల్లు ఏర్పాటు చేయడం, వయసుతో సంబంధం లేకుండా ఎవరైనా ప్రమాదంలో పడకుండా ఉండేలా చేయడం అత్యవసరం.ఇక నీటి భద్రతకు సంబంధించి స్థానిక సంస్థలు, పంచాయతీలు, మునిసిపాలిటీలు నిర్ణీత ప్రమాణాలు అమలు చేయడం కీలకం. హైఅలర్ట్ ప్రాంతాల్లో హెచ్చరిక బోర్డులు, నిబంధనలు పాటించని వారు కోసం జరిమానాలు వంటి చర్యలు తీసుకోవాలి. నీటి పట్ల ప్రజల అభిమతాన్ని భద్రతగా మలచేందుకు మీడియా పాత్ర కీలకం. WHO సూచించిన విధంగా CPR (Cardiopulmonary Resuscitation) శిక్షణ ప్రతి పాఠశాలలో, కమ్యూనిటీ హాల్లలో, పోలీసు కేంద్రాల్లో అందించ గలిగితే, ప్రమాదంలో పడిన వారిని తక్షణం ప్రాణాలతో బయటపడే అవకాశాలు పెరుగుతాయి.

ప్రపంచ సహజ విపత్తుల నివారణ దినోత్సవం (International Day for Disaster Risk Reduction) ముంపు వంటి విపత్తులపై ముందస్తు చర్యల అవసరాన్ని గుర్తు చేస్తుంది. 2000 నుంచి 2020 మధ్యకాలంలో ప్రపంచ వ్యాప్తంగా ముంపుల వల్ల 1.65 లక్షల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. 2022లో పాకిస్థాన్‌లో వరదల కారణంగా 1,700 మంది మరణించగా, దాదాపు 3 కోట్ల మంది నిరాశ్రయులయ్యారు. 2023లో లిబియా దేశంలోని డెర్నా పట్టణంలో రెండు డ్యాములు తెగిపోవడంతో ఒక్కరోజే 10,000 మందికి పైగా మరణించారు. భారత దేశంలో ప్రతీ సంవత్సరం సగటున 3,500 మంది వరదల కారణంగా మరణిస్తున్నారు. ఇది మునిగి పోవడంపై మనం తీసుకోవలసిన చర్యలు ఎంతగానో ఆలస్యం అవుతున్నదని సూచిస్తుంది.ఇందువల్ల నీటి ప్రమాదాలను నియంత్రించేందుకు ముంపులను, వరదలను, చెరువుల భద్రతను, మరియు మానవ అజాగ్రత్తను ఒకే అంశంగా చూసి సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉంది. ప్రభుత్వాలు NDMA, SDRF, స్థానిక విపత్తు నిర్వహణ సంస్థల సహకారంతో నీటి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. UNICEF, Red Cross Society వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా చేపట్టిన వందలాది ఉదాహరణలు ప్రేరణ కలిగించేలా ఉన్నాయి. నేపాల్, వియత్నాం, ఫిలిప్పీన్స్, కెన్యా వంటి దేశాల్లో గ్రామస్థాయిలో ఈత శిక్షణ కేంద్రాలు, నదీ తీరాలలో హెచ్చరికల బోర్డులు, రక్షణ గట్ల నిర్మాణం వంటి చర్యలు విజయవంతంగా అమలవుతున్నాయి.ప్రపంచ ముంపు నివారణ దినోత్సవం మనకు ఇచ్చే ముఖ్య సందేశం – ప్రతి నీటి వనరును అభివృద్ధికి ఉపయోగించాలే కానీ, అది ప్రాణాల నాశనానికి మారకూడదు. పిల్లల లోకాన్ని నీటి మునిగిన స్వప్నంగా మార్చకుండా, భద్రత అనే దివిటీతో వెలిగించాలి. ప్రజల అవగాహన, పాలకుల చొరవ, మౌలిక వసతుల అభివృద్ధి – ఇవన్నీ కలిస్తే నీటిలో మునిగే ప్రతి ప్రాణం రక్షణ పొందుతుంది. ఒక్క రోజు కోసం కాకుండా, ప్రతి రోజూ – నీటి వద్ద ఉన్నపుడల్లా, జీవితం మీద బాధ్యతతో మెలగాల్సిన అవసరం మనం గుర్తించాలి.ప్రతి జీవితం విలువైనదే. నీటి చుట్టూ జాగ్రత్తల మాలికగా చైతన్యాన్ని అలంకరిద్దాం. ప్రపంచ ముంపు నివారణ దినోత్సవం – అది హెచ్చరిక మాత్రమే కాదు, మన ప్రాణ రక్షణకు మార్గదర్శక హస్తం.



సంగనబట్ల
9440595494


# బలవంతపు భూ సేకరణను వ్యతిరేకించాలి!

భూమికి రైతుకు ఉన్న బంధం మాటల్లో చెప్పలేము. చంటి బిడ్డపై చూపే మమకారం భూమిపైనా రైతు చూపిస్తాడు. ఎందుకంటే తన జీవితం భూమితో పెనవేసుకుఉండటమే. సేద్యపు భూమి రైతు జీవనాధారం. అలాంటి భూమిని కోల్పోవడం అంటే, తన ప్రాణం పోయినట్లుగా రైతు బావిస్తాడు. భూమి అనేది సమాజంలో రైతుకు గౌరవాన్ని కల్పిస్తుంది. భారత రైతుకు జీవనాధారమైన భూమిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారి నుంచి భలవంతంగా లాక్కుని బడా పారిశ్రామిక వేత్తలకు కట్టబెడుతున్నాయి.బ్రిటిష్ వలస పాలకులు తన ప్రయోజనాల కోసం ప్రాజెక్టుల పేరుతో రైతుల భూమిని స్వాధీనం చేసుకోవడానికి వీలుగా 1870లో దేశంలో మొదటి సారి భూ సంస్కరణల చట్టం చేశారు. ఈ చట్టం రైతాంగ ప్రయోజనాలను కాల రాసే విధంగా ఉంది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయ్యింది. ఈ నేపధ్యంలో 1894 లో చట్ట సవరణ చేసి మార్కెట్ విలువ ప్రకారం రైతుకు పరిహారం,పునరావాసం వంటి అంశాలను చేర్చారు. మార్కెట్ విలువను ప్రభుత్వమే నిర్ణయిస్తుంది.ఆచరణలో న్యాయమైన పరిహారం , పునరావాసం అనేది అమలు జరగలేదు.ఈ చట్టమే 2013 వరకు దేశంలో అమలు చేయబడింది.

అధికార మార్పిడి జరిగిన తర్వాత కూడా ఈ చట్టాన్నే పాలకులు కొద్ది చేర్పులు , మార్పుల తో దేశ పాలకులు అమలు జరుపుతూ వలస పాలకుల చట్టాల వెడల విధేయత ప్రదర్శించారు . వలస పాలకుల చేసిన చట్టాన్ని రద్దు చేసి కొత్త భూ సంస్కరణల చట్టం చేయాలని రైతు సంఘాలు, రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. బ్రిటిష్ కాలం నాటి భూ సేకరణ చట్టం మోసపూరితంగా ఉందని సుప్రీమ్ కోర్టు అభిప్రాయ పడింది. ఒక కేసు సందర్భంగా,ఆ చట్టం ఇప్పటి సమాజానికి ఎటువంటి మేలు కలగజేసేదిగా లేదని అభిప్రాయ పడింది. ఈ చట్టంలో ప్రైవేట్ కంపెనీల కోసం ప్రభుత్వం భూములు సేకరించాలంటే, ఆ ప్రాంతం లేక గ్రామంలో 80% మంది భూ యజమానుల ముందస్తు అనుమతి తప్పనిసరి. అదే పి పి పి ప్రాజెక్టుకు అయితే 70 మంది భూ యజమానుల అనుమతి కావాలి. భూమి సేకరణకి అయ్యే పూర్తి పరిహారం ,పునరావాస ఖర్చులను సదరు పారిశ్రామిక వేత్తే ప్రభుత్వానికి చెల్లించాలి. రైతుల నుంచి భూ సేకరణ చేస్తే మార్కెట్ విలువపై నాలుగు రెట్లు వరకు అదనంగా రైతుకు పరిహారం చెల్లించాలి. పట్టణ ప్రాంతంలో రెండు రెట్లు ఎక్కువ చెల్లించాలి. పునరావాసం అంశం కూడా చట్టంలో పేర్కొన్నారు. ఈ చట్టం రైతాంగానికి కొంత మేర ప్రయోజన కరంగా ఉంది. రైతాంగ వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్న మోడి ప్రభుత్వం, 2013 భూ సేకరణ చట్టం లోని నిబంధనలు అభివృద్ధికి ఆటంకంగా ఉన్నాయని చెప్పి 201415 లో ఆర్డినెన్స్ ద్వారా వాటిని సవరించ ప్రయత్నం చేసింది. తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకుని, రాష్ట్ర ప్రభుత్వాలకే చట్టంలో సవరణలు చేసుకునే అధి . ప్రజా ప్రయోజనం మరియు ఉపాధి కల్పన అనే నిబంధన కింద కొన్ని దేశాల ప్రభుత్వాలు ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య ద్వారా పారిశ్రామిక వేత్తల తరపున భూమిని సేకరిస్తాయి. పారిశ్రామిక వేత్తలు ఒక పెద్ద ప్రాజెక్టు నిర్మించాలనుకొన్నప్పుడు , ప్రభుత్వం చట్ట పరమైన సేకరణ అధికారాలను ఉపయోగిస్తుంది. భారత దేశంలో, ముందుగానే పెద్దఎత్తున భూములు సేకరించి వాటిని పారిశ్రామిక పార్కులుగా డెవలఫ్ చేసి, ప్లాట్లగా విభజించి పారిశ్రామిక వేత్తలకు సంవత్సరాల తరబడి నామ మాత్రపై లీజుకి ఇస్తున్నది. సెజ్ ల పేరుతో వేలాది ఎకరాలు కట్టబెట్టారు, కట్టబెడుతున్నారు. భూముల సేకరణలో చంద్రబాబు ప్రభుత్వం అగ్ర భాగంలో ఉంది. రాజధాని కోసం భూసేకరణ చట్టం ద్వారా భూములు తీసుకుంటే రైతాంగానికి ఎక్కువ పరిహారం ఇవ్వాలి. అలా ఇవ్వడం ఇష్టం లేని చంద్రబాబు రైతాంగాన్ని బెదిరించి,మభ్యపెట్టి ల్యాండ్ పూలింగ్ పేరుతో రాజధాని కోసమని 33 వేల ఎకరాలు సేకరించాడు. అవి కాకుండా పేదల అసైన్డ్ భూములు కూడా లాక్కున్నాడు. ఇంకా రాజధానికి 50 వేల ఎకరాల భూములు కావాలని, అందుకు రైతుల నుంచి ల్యాండ్ ద్వారా భూముల ఇవ్వాలని చెప్పాడు .గత సేకరణ సందర్భంగా ప్రభుత్వం, రైతులకు ఇచ్చిన హామీలు అమలు జరగక పోవడం గమనించిన రైతులు భూములు ఇవ్వడానికి నిరాకరించారు. రైతులు నిరాకరించడంతో , వారిని బయపెట్టే విధానాలు కూటమి ప్రభుత్వం అమలు జరుపు తున్నది. వారి పంటలను నష్ట పరుస్తున్నది.వాస్తవంగా రాజధానికి 5వేల ఎకరాలే చాలా ఎక్కువ. లక్ష ఎకరాలు సేకరణ అన్నది బడా పారిశ్రామిక వేత్తలకు భూములు కట్టబెట్టేందుకే. కొందరు పరిశ్రమాధిపతులకు ఎకరా 99 పైసలకే భూములు కేటాయిస్తున్నది. రైతులను భూములకు దూరం చేస్తున్నది. పెట్టుబడిదారీ దేశాలైన అమెరికా, ఇంగ్లండ్ మరియు ఐరోపా దేశాల్లో మాదిరిగానే,భారతదేశంలో కూడా పారిశ్రామిక వేత్తలే రైతుల నుంచి భూములు కొనుగోలు చేసుకోవాలి. రైతుల ఇష్టపూర్వకంగా కొనుగోళ్లు ఉండాలి. ఏ పీ లో కూటమి ప్రభుత్వం పారిశ్రామిక వేత్తల కోసం చేస్తున్న బలవంతపు భూ సేకరణ విరమించాలి. అందు కోసం రాష్ట్ర రైతులు సమైక్యంగా ఉద్యమించాలి.



# అవి మాటలు కాదు.. భావజాలపు ముద్రలు




తెలంగాణలో కేంద్రమంత్రి బండి సంజయ్ ఇటీవల చేసిన వ్యాఖ్య రాజకీయ చర్చకు దారితీసింది. భవిష్యత్తులో తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే పాఠశాలల్లో చదివే అమ్మాయిలకు బొట్టు, గాజులు తప్పనిసరి చేస్తామని వార్తలొచ్చాయి. సహజంగానే దీనిపై అనుకూల, ప్రతికూల స్పందనలు వచ్చాయి. కానీ ఈ చర్చను కేవలం బొట్టు అనుకూలం, వ్యతిరేకం అనే స్థాయిలో అర్థం చేసుకుంటే సరిపోదు. ఎందుకంటే ఇక్కడ అసలు ప్రశ్న బొట్టు గురించి కాదు. విద్యావ్యవస్థ పై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న ఈ సమయంలో ఒక రాజకీయ దృక్పథానికి ముందుగా బొట్టు ఎందుకు గుర్తుకొచ్చిందనేది. పదాలు యాదృచ్ఛికంగా బయటపడవచ్చు, కానీ ప్రతీకలు యాదృచ్ఛికంగా పుట్టవు. ఎందుకంటే అవి మాటలకంటే లోతుగా పనిచేసే ఒక భావజాలపు మానసిక వేలిముద్రలు. ఈ వ్యాఖ్యలను కేవలం బండి సంజయ్ వ్యక్తిగత అభిప్రాయంగా చూడలేం. రాజకీయ నాయకులు చాలాసార్లు తమను కాదు, తమ వెనుక నిలబడి ఉన్న భావజాలాన్ని మాట్లాడుతుంటారు. బీజేపీఆరెస్సెస్ ఆలోచనా ప్రపంచంలో విద్య కేవలం జ్ఞానం బదిలీ ప్రక్రియ కాదు. ఒక సనాతన సామాజిక కథనాన్ని, సాంస్కృతిక చిహ్నాన్ని, ఒక గుర్తింపు నిర్మాణాన్ని తర తరాలకు అందించే సాధనం కూడా. అందుకే విద్యా చర్చల్లో సంస్కృతి సంప్రదాయం, మత చిహ్నాలు ప్రవేశిస్తాయి. ఈ కోణంలో చూస్తే బొట్టు అనేది ఒక అలంకార వస్తువు కాదు, ఒక రాజకీయ సాంస్కృతిక ప్రతీక. తెలంగాణ రాజకీయాల ప్రస్తుత నేపథ్యంలో ఈ వాక్యకు మరో అర్థం కూడా కనిపిస్తున్నది. జిహెచ్ఎంసి ఎన్నికల వాతావరణం, సామాజిక సమీకరణల కోసం జరగబోయే పోటీ, సాంస్కృతిక గుర్తింపుల చుట్టూ రాజకీయ చర్చలను నిర్మించే ప్రయత్నాలు, ఇవన్నీ ఈ వాక్యను ఒక రాజకీయ సంకేతంగా చదవాలని సూచిస్తున్నాయి. ఎందుకంటే రాజకీయాలు కేవలం అధికారాన్నీ గెలుచుకోవడానికి మాత్రమే పోరాడవు. ఒక సామూహిక రాజకీయ ప్రతీకాత్మను నిర్మించడానికి కూడా పోరాడుతాయి. ప్రతి రాజకీయ భావజాలం తన అనుచరులను ఒక నిర్దిష్ట గుర్తింపు చుట్టూ సమీ కరిస్తుంది అందుకే ఆ రాజకీయ సమీకరణకు కొన్ని ప్రతీకలు అవసరం అవుతాయి. రాజకీయాలు చాలాసార్లు వాస్తవాల భాష కంటే ప్రతీకల భాషను ఎక్కువగా ఆశ్రయిస్తాయి. ఎందుకంటే వాస్తవాలు మెదడుతో సంభాషిస్తే ప్రతీకలు అంతర్మ నసుతో సంభాషిస్తాయి. అయితే ప్రతీకల రాజకీయాలను కేవలం ఎన్నికల వ్యూహంగా మాత్రమే అర్థం చేసుకుంటే సరిపోదు. అధికారం ముందుగా భూభాగాలను ఆక్రమించదు, మానసిక భూభాగాలను ఆక్రమిస్తుంది.చట్టాలు,పరిపాలన తర్వాత వస్తాయి. ముందుగా ఒక ఆలోచనా చట్రం ఏర్పడుతుంది. ఆ చట్రంలో కొన్ని ప్రతీకలు సహజమైనవిగా, కొన్ని విలువలు పవిత్రమైనవిగా, కొన్ని గుర్తింపులు సహజ సత్యాలుగా కనిపించడం ప్రారంభమవుతుంది.

ప్రతి అధికారం తనను తాను కేవలం చట్టాల ద్వారా కాకుండా చిహ్నాత్మక అధికారాల ద్వారా కూడా పునరుత్పత్తి చేసుకుంటుంది. అందుకే ప్రతి రాజకీయ భావజాలం పాఠశాలను తన భవిష్యత్తు ప్రయోగశాలగా చూస్తోంది. పాఠశాల అనేది కేవలం విద్యాసంస్థ కాదు. సమాజం తన భవిష్యత్తును నిలువచేసే మానసిక గిడ్డంగి.నేటి పిల్లల మనసుల్లో నాటిన ఊహలే రేపటి రాజకీయ సంస్కృతిగా, సామాజిక విలువలుగా, పౌర చైతన్యంగా రూపాంతరం చెందుతాయి. అందువల్ల విద్య గురించి జరిగే ప్రతి చర్చ వాస్తవానికి భవిష్యత్తు గురించి జరిగే చర్చే. ఇక్కడే విద్యపై రెండు తత్వాలు ఎదురుగా నిలుస్తాయి. విద్య ఒక్క పిల్లవాడిని ప్రపంచానికి మరింత తెరువాలా? లేక ఒక నిర్దిష్ట గుర్తింపులో మరింత బలంగా నిలబెట్టాలా? గొప్ప విద్య సమాధానాలను బోధించదు, ప్రశ్నలను పుట్టిస్తుంది. విధేయతను తయారు చేయదు, స్వతంత్ర ఆలోచనను పెంచుతుంది. ఎందుకంటే విద్య అసలు లక్ష్యం ఒక సిద్ధమైన ప్రపంచాన్ని అంగీకరించడం కాదు, ప్రపంచాన్ని కొత్తగా చూడగలిగే మానసిక స్వేచ్ఛను కల్పించడం.

పిల్లల నుదుటిపై ఏమీ ఉండాలి అనే ప్రశ్న అడిగే ముందు వారి మనసులో ఏమీ ఉండాలనే ప్రశ్న అడగాలి. ఎందుకంటే ఒక సమాజం భవిష్యత్తును నిర్ణయించేది బాహ్య గుర్తింపులు కావు, అంతర్గత చైతన్యం. నుదుటిపై కనిపించేది సంస్కృతి కావచ్చు. కానీ మనసులో పెరిగేది వ్యక్తిత్వం. విద్య అసలు పని ఒక గుర్తింపును కాపాడడం కాదు, ఒక మనిషిని నిర్మించడం. అందుకే ఈ చర్చ చివరికి బొట్టు గాజుల గురించి కాదు. విద్యకు సంబంధించిన అసలు ప్రశ్నల నుంచి ప్రజల దృష్టిని ఏ వైపుకు మళ్లిస్తున్నారు అనేదాని గురించి. ఒక సమాజం తన పిల్లలకు ఏమి ధరించాలో చెప్పడం సులభం. ఏమి ఆలోచించాలో చెప్పడం కూడా సులభం. కానీ ఎలా ఆలోచించాలో నేర్పడమే విద్య అసలు బాధ్యత. నుదుటిపై కనిపించే గుర్తులు ఒక కాలానికి చెందినవి. ప్రశ్నించే చైతన్యం కాలాలను దాటుతుంది.అందుకే చరిత్ర చివరికి మనుషులు ఏమి ధరించారు అని కాదు. వారు ఎలా ఆలోచించారన్నదే గుర్తుంచుకుంటుంది.

తెలంగాణ రాజకీయాల ప్రస్తుత నేపథ్యంలో ఈ వాక్యకు మరో అర్థం కూడా కనిపిస్తున్నది. జిహెచ్ఎంసి ఎన్నికల వాతావరణం, సామాజిక సమీకరణల కోసం జరగబోయే పోటీ, సాంస్కృతిక గుర్తింపుల చుట్టూ రాజకీయ చర్చలను నిర్మించే ప్రయత్నాలు, ఇవన్నీ ఈ వాక్యను ఒక రాజకీయ సంకేతంగా చదవాలని సూచిస్తున్నాయి. ఎందుకంటే రాజకీయాలు కేవలం అధికారాన్నీ గెలుచు కోవడానికి మాత్రమే పోరాడవు. ఒక సామూహిక రాజకీయ ప్రతీకాత్మను నిర్మించడానికి కూడా పోరాడుతాయి చట్టాలు,పరిపాలన తర్వాత వస్తాయి. ముందుగా ఒక ఆలోచనా చట్రం ఏర్పడుతుంది.

# పీఆర్సీ జాడేది...?

"వాగ్దానాలు వినిపిస్తున్నాయి... సమావేశాలు జరుగుతున్నాయి... ప్రకటనలు వస్తున్నాయి... కానీ పీఆర్సీ మాత్రం కనిపించడం లేదు" నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ, ఇప్పుడు పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. "పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పీఆర్సీ నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళ్లుగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలుప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏ లు పెండిం గ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.లు మొత్తం కలిపితే పీఆర్సీ ఫిటమెంట్‌లో యాభై శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాల పై అదనపు భారం పడుతోంది.

పీఆర్సీ అనేది ప్రభుత్వం ఇచ్చే దాతృత్వం కాదు. ఉద్యోగుల సేవలకు కాలానుగుణంగా ఇచ్చే న్యాయమైన గుర్తింపు. ఉద్యోగుల కొనుగోలు శక్తిని కాపాడటం, ద్రవ్యోల్బణ ప్రభావాన్ని తగ్గించడం, సేవా ఉత్సాహాన్ని పెంపొందించడం దీని ప్రధాన ఉద్దేశ్యం. కాబట్టి దీన్ని ఆలస్యం చేయడం అనేది వేలాది కుటుంబాల ఆర్థిక ప్రణాళికలను ప్రభావితం చేసే అంశం. ఉద్యోగ సంఘాలు పలుమార్లు ప్రభుత్వ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లాయి, వినతిపత్రాలు అందజేశాయి, చర్చలూ నిర్వహించాయి. అయినప్పటికీ స్పష్టమైన కాలపట్టిక లేకపోవడం ఉద్యోగుల్లో అసంతృప్తిని పెంచుతోంది. అనిశ్చితి ఎప్పుడూ అసంతృప్తికి దారితీస్తోంది. అసంతృప్తి పని సామర్థ్యాన్ని ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.ప్రభుత్వం కూడా తనవైపు ఆర్థిక పరిమితులు, సంక్షేమ పథకాల భారం, ఆదాయవ్యయ సమతుల్యత వంటి సవాళ్లను ఎదుర్కొంటుందనేది వాస్తవం. కానీ, ఆర్థిక క్రమశిక్షణ పేరుతో ఉద్యోగుల న్యాయమైన ఆశలను నిరవధికంగా వాయిదా వేయడం సరైన పరిష్కారం కాదు. పరిపాలనలో ఉద్యోగులు భాగస్వాములు, వారిని భాగస్వాములుగానే చూడాలి.

ప్రభుత్వంఉద్యోగుల సంబంధం విశ్వాసంపై నిలబడాలి. ఆ విశ్వాసాన్ని బలపరచేది పారదర్శకత. పీఆర్సీపై ప్రభుత్వం స్పష్టమైన కార్యాచరణ, కాలపట్టిక, అమలు విధానాన్ని ప్రకటిస్తే ఉద్యోగుల్లో ఉన్న అనిశ్చితి తొలగుతుంది. నిర్ణయం ఆలస్యం కావడం కంటే, స్పష్టత లేకపోవడమే ఎక్కువ ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుత ప్రభుత్వం గత అసెంబ్లీ ఎన్నికల ముందు తమ ఎన్నికల మేనిఫెస్టోలో తమ పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఆరు నెలలోనే పీఆర్సీని అమలు చేస్తామని హామీ నిచ్చింది. కానీ ప్రభుత్వం ఏర్పడి సుమారు మూడేండ్లు దగ్గర పడుతున్నా, కేవలం కమిషన్ వేసి ఎంతో ఆర్భాటంగా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలతో సలహాలు సూచనలు లిఖిత పూర్వకంగా తీసుకుంది. కానీ, కనీసం కమిషన్ రికమండేషన్స్ కూడా బహిర్గతం చేయకపోవడం ఉద్యోగ ఉపాధ్యాయ వర్గాల్లో అనుమానాలకు తావిస్తోంది. ఈ విధంగా ప్రభుత్వాలు పీఆర్సీలు ఆలస్యం చేయడం వల్ల సుమారుగా ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తమ ఉద్యోగ జీవితంలో రెండు పీఆర్సీ లను కోల్పోవాల్సిన దుస్థితి ఏర్పడుతుంది. ఉద్యోగి గౌరవం కాపాడబడితేనే ప్రభుత్వ పరిపాలన మరింత బలపడుతుంది. ఆ దిశగా ప్రభుత్వం ఆలోచించాలని ప్రతి ఉద్యోగి, ప్రతి కుటుంబం ఆశిస్తోంది.



నేడు తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల మనసులో వినిపిస్తున్న నిశ్శబ్ద ఆవేదన ఇదే. ఒకప్పుడు ప్రతి వేతన సవరణ ఉద్యోగుల జీవితంలో కొత్త ఆశలను నింపేది. కానీ, ఇప్పుడు పే రివిజన్ కమిషన్ (పిఆర్సి) అనే మాట ఆశ కంటే అనిశ్చితికే ప్రతీకగా మారుతోంది. ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా నడవాలంటే ఉద్యోగులే ప్రధాన బలం. "పల్లె పాఠశాల నుంచి రాష్ట్ర సచివాలయం వరకు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి జిల్లా కలెక్టర్ల కార్యాలయం వరకు ప్రభుత్వ సేవలను ప్రజలకు అందించేది ఉద్యోగులే. ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ వారి కృషి వల్లే ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి. అలాంటి ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన పీఆర్సీ నిరవధికంగా ఆలస్యం కావడం సహజంగానే ఆందోళనకు దారితీస్తోంది. గత కొన్నేళ్లుగా జీవన వ్యయం గణనీయంగా పెరిగింది. విద్యా ఖర్చులు, వైద్య వ్యయాలు, గృహ అద్దెలు-ప్రతి కుటుంబం ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటోంది. అయితే ఉద్యోగుల ఆదాయం మాత్రం అదే వేగంతో పెరగడం లేదు. వేతన సవరణ ఆలస్యం కావడంతోపాటు పెరుగుతున్న ద్రవ్యోల్బణం అనుగుణంగా ప్రభుత్వం ఇవ్వాల్సిన ఆరు డిఏ లు పెండిం గ్‌లో ఉన్నాయి. ఈ ఆరు డి.ఎ.లు మొత్తం కలిపితే పీఆర్సీ ఫిటమెంట్‌లో యాభై శాతం వరకు ఉంటుంది. రావలసిన వీటి లోటుతో మధ్యతరగతి కుటుంబాలపై అదనపు భారం పడుతోంది.



# జాతీయం-అంతర్జాతీయం





## పేపర్ లీకేజీలపై కేంద్ర మంత్రివర్గం అత్యవసర భేటి

**న్యూఢిల్లీ, జులై 24(ఎ.ఎం.ఎస్)**: ఢిల్లీలో నిరసనల నేపథ్యంలో పేపర్ లీక్‌పై చర్చించేందుకు కేంద్ర మంత్రివర్గం సమావేశమైంది. ఈ సందర్భంగా పేపర్‌లీక్‌కు పాల్పడిన వారిపై కఠిన చర్యలకు వీలుగా బిల్లు ముసాయిదా, ఫాస్ట్‌ట్రాక్ కోర్టులు, కఠినశిక్షల నిబంధనల ముసాయిదా పైనా చర్చించనున్నారు. క్యాబినెట్ సహచరుల సూచనల మేరకు ముసాయిదా బిల్లుకు తుదిరూపం ఇవ్వనున్నారు. వీలైనంత త్వరగా బిల్లు ఆమోదానికి ప్రయత్నిస్తామని, వచ్చే వారమే బిల్లును పార్లమెంటులో ప్రవేశపెడతామని ప్రధాని మోడీ తెలిపారు. సీజేపీ నాయకులతోను కేంద్రం చర్చలు జరుపుతోంది.

## యూనివర్సిటీలపై రాహుల్ గాంధీ ఆగ్రహం

- **ఆందోళనల్లో పాల్గొనొద్దంటూ హెచ్చరించటంపై సీరియస్**
- **వార్నింగ్‌లు ఇవ్వటానికి ఎంత ధైర్యమంటూ మండిపాటు**



**న్యూఢిల్లీ, జులై 24 (ఎ.ఎం.ఎస్)**: నీట్ లీక్‌పై సీజేపీ ఆధ్వర్యంలో జరుగుతోన్న ఆందోళనలకు దూరంగా ఉండాలని పలు యూనివర్సిటీలు విద్యార్థులను హెచ్చరించడంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో జరుగుతోన్న తప్పులను ప్రశ్నించడానికి.. విద్యార్థులు తమ ప్రజాస్వామ్య హక్కులను వినియోగించుకుంటున్నారన్నారు. వారిని ఆందోళనల్లో పాల్గొనవద్దని హెచ్చరించడానికి మీకెంత ధైర్యం అంటూ మండిపడ్డారు. సమయం వచ్చినప్పుడు ఇలాంటి చర్యలకు ఆయా విశ్వవిద్యాలయాలు జవాబుదారీగా ఉండాల్సి ఉంటుందన్నారు.

జంతర్‌మంతర్ వద్ద జరిగే ఆందోళనలపై చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉందని.. అందువల్ల ఎవరూ ఆ ప్రాంతానికి వెళ్లొద్దని ఢిల్లీ యూనివర్సిటీ జవహర్‌లాల్ నెహ్రూ విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ రూర్కీ, ఐఐటీ మద్రాస్ సహా పలు విద్యాసంస్థలు తమ విద్యార్థులకు సూచించాయి. సోషల్ మీడియాలో కూడా నిరసనలకు సంబంధించి ఎలాంటి పోస్టులు చేయొద్దని కోరాయి. సుప్రీంకోర్టు మార్గదర్శకాల మేరకు ఈ హెచ్చరిక జారీ చేసినట్లు తెలిపాయి. ఈ క్రమంలోనే రాహుల్ గాంధీ స్పందించారు. విశ్వవిద్యాలయాలు ఇచ్చిన సర్క్యులర్‌పై పలువురు ప్రముఖులు సైతం విమర్శలు గుప్పిస్తున్నారు.

'ఢిల్లీ విశ్వవిద్యాలయం పూర్వ విద్యార్థిగా.. పార్లమెంట్ సభ్యుడిగా డీయూ విడుదల చేసిన ఈ ప్రకటనను ఖండిస్తున్నాను. జంతర్ మంతర్ వద్ద ప్రదర్శనలు చట్టవిరుద్ధమని ఎవరు ప్రకటించారు?.. ఇలాంటి విషయాల్లో తప్పుడు ప్రచారాలు చేయడం సిగ్గుచేటు' ఎంపీ దీపేందర్ హుడా

'విద్యార్థుల గొంతులను అణచివేస్తే వారి భద్రత మరింత ప్రమాదంలో పడుతుంది. మనకు నిజంగా వారి భవిష్యత్తుపై ఆందోళన ఉంటే.. మౌనంగా ఉండకుండా విద్యార్థుల ప్రజాస్వామ్య హక్కులకు మద్దతు ఇవ్వాలి' నటి, చిత్రనిర్మాత పూజాభట్

## అణు ఒప్పందంపై అమెరికా, సౌదీ సంతకాలు




- **విద్యుత్ ప్లాంట్ల కోసమేనంటూ వెల్లడి**
- **అణువ్యాప్తికి అవకాశమంటూ నిపుణుల ఆందోళన**

**దుబాయి, జులై 24**: అమెరికా, సౌదీ అరేబియా దేశాలు అణు ఒప్పందంపై సంతకాలు చేశాయి. పౌర అణు కార్యక్రమాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఈ ఒప్పందం గల్ఫ్ దేశమైన సౌదీకి వీలు కల్పిస్తుంది. దీనిని 'శాంతియుత అణు సహకార ఒప్పందం'గా అమెరికా ఇంధన శాఖ అభివర్ణించింది. సౌదీ అణు ఇంధన కార్యక్రమాలలో అమెరికా కంపెనీలకు ఈ ఒప్పందం గొప్ప ప్రవేశం కల్పిస్తుందని తెలిపింది. ఒప్పందానికి సంబంధించిన పూర్తి వివరాలను అమెరికా బయటపెట్టలేదు. అయితే భవిష్యత్‌లో యురేనియంను శుద్ధి చేసుకునేందుకు ఈ ఒప్పందం సౌదీ అరేబియాను అనుమతిస్తుందని అమెరికా మీడియా చెబుతోంది. శుద్ధి చేసిన యురేనియంను విద్యుత్ ప్లాంట్లకు ఇంధనంగా, అణు బాంబుల తయారీకి ఉపయోగించవచ్చు. కాగా ఇప్పటికే అస్థిరంగా ఉన్న మధ్యప్రాచ్యంలో ఈ ఒప్పందం కారణంగా భవిష్యత్‌లో అణువ్యాప్తి జరగవచ్చునని నిపుణులు అభిప్రాయపడ్డారు.

అణు సహకార ఒప్పందంతో పాటు ద్వైపాక్షిక భద్రతా ఒప్పందంపై కూడా రెండు దేశాలు సంతకాలు చేశాయి. అనేక ఆర్థిక, వ్యూహాత్మక లక్ష్యాలను ముందుకు తీసుకొని వెళ్లే భాగస్వామ్యానికి ఈ ఒప్పందాలు చట్టపరమైన పునాదిని వేస్తాయని ఇంధన శాఖ ఓ ప్రకటనలో తెలియజేసింది. గత నవంబరులో తమ నేత వాషింగ్టన్‌లో జరిపిన పర్యటన కారణంగానే ఈ ఒప్పందం కుదిరిందని, ఇంధన రంగంలో ఇరు దేశాల మధ్య ప్రస్తుతం నెలకొన్న సహకారానికి ఇది కొనసాగింపు అని సౌదీ ప్రభుత్వం తెలిపింది. ఒకవేళ ఇరాన్ అణు బాంబులు తయారు చేస్తే తాము కూడా అదే బాట పడతామని సౌదీ అరేబియా పాలకుడు, యువరాజు మహమ్మద్ బిన్ సల్మాన్ చాలా కాలం క్రితమే చెప్పారు. అమెరికా`ఇరాన్ మధ్య పోరు తీవ్రమవుతున్న సమయంలో ఈ ఒప్పందంపై ప్రకటన వెలువడడం గమనార్హం. అమెరికాకు సౌదీ దీర్ఘకాల మిత్రదేశం. ఆ దేశంలో అనేక అమెరికా సైనిక స్థావరాలు ఉన్నాయి. అమెరికా నిర్మించిన యురేనియం శుద్ధి కేంద్రంలో ఇంధనాన్ని ఉత్పత్తి చేయడానికి, తన సొంత గడ్డ పైనే యురేనియంను శుద్ధి చేయడానికి సౌదీకి అవకాశం లభిస్తుంది. దీనివల్ల అమెరికా ఖజానాకు దండిగా ఆదాయం లభిస్తుంది.

## గోడీ మీడియా గో బ్యాక్

- **మోడీకి డబ్బా కొడుతుండటంతో ప్రజల్లో తీవ్ర ఆగ్రహం**
- **జంతర్‌మంతర్ వద్ద సీజేపీ నిరసనల్లో బహిర్గతం**
- **'సమస్య రిపోర్టర్లు కాదు'**
- **సేఫ్ జోన్‌లో యాజమాన్యాలనే కారణం**
- **నిరసనకారుల వాదన**
- **ప్రధాన మీడియా పక్షపాత ధోరణిపై ఆందోళన**




**న్యూఢిల్లీ, జులై 24 (ఎ.ఎం.ఎస్)**: దశాబ్దకాలంగా కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తోందంటూ విమర్శలు ఎదుర్కొంటున్న ప్రధాన స్రవంతి టెలివిజన్ మీడియాపై ప్రజల్లో పేరుకుపోయిన అసంతృప్తి జంతర్‌మంతర్‌లో జరిగిన సీజేపీ నిరసనల్లో బహిర్గతమైంది. అయితే టీవీ స్టూడియోలలో రాజకీయ ఎజెండాలను రూపొందించే యాజమాన్యాలు, ఎడిటర్లు, స్టార్ యాంకర్లు సేఫ్ జోన్‌లో ఉంటే.. క్షేత్రస్థాయిలో విధులు నిర్వర్తిస్తున్న ఫీల్డ్ రిపోర్టర్లే ఆ ఆగ్రహానికి బలవు తున్నారు. తాజా పరిణామాలు దేశంలోని మీడియా వ్యవస్థపై తీవ్రమైన ప్రశ్నలను లేవనెత్తుతున్నాయి.

ఈ నెల 18 నుంచి జంతర్‌మం తర్‌లో కొనసాగుతున్న సీజేపీ ఉద్య మాన్ని కవర్ చేయడానికి వెళ్లిన పలు టీవీ ఛానళ్ల విలేకరులు తీవ్ర ప్రతిఘటనను ఎదుర్కొన్నారు. "గోడీ మీడియా", "దళాల్ మీడియా" అంటూ నిరసన కారులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. కొన్నిచోట్ల తోపులాటలు, దాడులు కూడా జరిగాయి. అదే సమయంలో పలువురు నిరసనకారులు విలేకరులను హింస నుంచి రక్షించిన ఘటనలు కూడా చోటుచేసుకున్నాయి. ఎన్‌డీటీవీకి చెందిన ఓ మహిళా రిపోర్టర్ సోనం వాంగ్‌చుక్‌ను పోలీసులు అదుపులోకి తీసుకెళ్లిన ఘటనను ప్రత్యక్ష ప్రసారం చేశారు. ఆమె నిరసనకారుల అభిప్రాయాలతో పాటు పోలీసుల అధికారిక ప్రకటనను కూడా ప్రసారంలో పేర్కొనడంతో కొందరు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ తర్వాత చేశారు. ఆ తర్వాత ఆమెకు సామాజిక మాధ్యమాల్లో తీవ్ర వేధింపులు, లైంగికదాడి, హత్య బెదిరింపులు వచ్చాయి. ఆమె తల్లిని కూడా ఇంటి సమీపంలో కొందరు నిలదీశారు. టైమ్స్ నౌ రిపోర్టర్ దేవ్ కొటక్‌పై కొందరు దాడి చేసి మొబైల్ ఫోన్, గడియారం, కళ్లద్దాలు లాక్కున్నట్టు ఆయన తెలిపారు. అయితే అదే గుంపులోని మరికొందరు నిరసనకారులు ఆయనను రక్షించి సురక్షిత ప్రాంతానికి చేర్చారు. "మీడియాపై కోపం ఉంది. కానీ ఇలా కొట్టడం తప్పు" అని వారు చెప్పిన వీడియోలు వైరల్ అయ్యాయి. ఏబీపీ న్యూస్ రిపోర్టర్ వరుణ్ భాసిన్‌ను కూడా నిరసనకారులు నిలదీశారు. "మా ఉద్యమాన్ని ఇన్ని రోజులు ఎందుకు చూపించలేదు?", "ఇప్పుడు ఎందుకు వచ్చారు?" అని ప్రశ్నించారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో ఆయన పోలీ సు వాహనంలోకి వెళ్లి బయటపడ్డారు. రిపబ్లిక్ టీవీ, టైమ్స్ నౌ, ఎన్‌డీటీవీకి చెందిన మరికొందరు విలేకరులు కూడా వ్యతిరేకతను, నిరసనను ఎదుర్కొన్నారు. ఈ ఘటనల అనంతరం పలువురు సీనియర్ జర్నలిస్టులు ఓ ముఖ్యమైన అంశాన్ని ప్రస్తావించారు. వారి అభిప్రాయం ప్రకారం.. ప్రజల్లో ఉన్న అసలు అసంతృప్తి ఫీల్డ్‌లో వార్తలు సేకరించే రిపోర్టర్లపై కాదు, పాలక పక్షానికి అనుకూలంగా కథనాలను రూపొందిస్తున్న యాజమాన్యాలు, ఎడిటోరియల్ టీమ్‌లు, ప్రైమ్‌టైమ్ యాంకర్లపైనే. ఒక సీనియర్ జర్నలిస్టు మాట్లాడుతూ... "90 శాతం ఫీల్డ్ రిపోర్టర్లు నిజంగా జరిగినదే పంపిస్తారు. కానీ చివరికి ఏది ప్రసారం కావాలి, ఏ కోణంలో చూపించాలి అనేది న్యూస్‌రూమ్‌లో నిర్ణయమవుతుంది. ఆ నిర్ణయాలతో ఏర్పడిన వ్యతిరేకత ఇప్పుడు రిపోర్టర్లపై పడుతోంది" అని వ్యాఖ్యానించారు. మరో జర్నలిస్టు మాట్లాడుతూ... "టెలివిజన్ మీడియా సింహ భాగం పాలక పక్షానికి అనుకూలంగా వ్యవహరించిందనే అభిప్రాయం ప్రజల్లో బలపడింది. అందుకే నిరసనల్లో 'గోడీ మీడియా' అనే నినాదం వినిపిస్తోంది. కానీ ఫీల్డ్ రిపోర్టర్లపై హింస సమస్యకు పరిష్కారం కాదు" అన్నారు.

నిరసనకారుల అభిప్రాయం ప్రకారం.. ప్రజా ఉద్యమాలను ప్రధాన స్రవంతి టెలివిజన్ మీడియా ఏండ్లుగా వక్రీకరించి చూపిందనీ, ప్రభుత్వానికి అసౌకర్యంగా, వ్యతిరేకంగా ఉండే అంశాలను విస్మరించి, దానికి అనుకూలంగా ఉండే కథనాలకు ప్రాధాన్యం ఇచ్చిందని ఆరోపిస్తున్నారు. ఈ కారణంగానే మీడియాపై తీవ్ర అవిశ్వాసం, ఆగ్రహం పెరిగిందనీ, నిరసనల సందర్భంగా ఇది కట్టలు తెంచుకుం దని వారు వివరిస్తున్నారు. నిరసనకారుల ఆగ్రహానికి కారణమైన అంశాలు మీడియా పక్షపాత ధోరణి, పాలక పక్షానికి అనుకూల కథనాలేనని పలువురు జర్నలిస్టులే అంగీక రిస్తున్నారు. అయితే అభిప్రాయ భేదాలు ఎంత తీవ్రమైనవైనా ఫీల్డ్ రిపోర్టర్లపై హింసకు పాల్ప డడం సమర్థనీయం కాదనీ, ఆ అసంతృప్తి అనేది ఎడిటోరియల్ విధానాలను నిర్ణయించే వారిపైనే కేంద్రీకృతం కావాలని పలువురు మేధావులు సూచిస్తున్నారు.

## ఆ దుర్మార్గుడు చనిపోయాడు

- **కొలంబస్‌లో సియాద్ మృతదేహం**
- **పోస్ట్‌మార్టానికి పంపిన అధికారులు**



**పారిస్, జులై 24**: లైంగిక నేరస్థుడు జెఫ్రీ ఎప్‌స్టీన్‌ను కలిసేందుకు పలువురు మోడల్స్‌ను ఏర్పాటు చేసిన ఫ్రాన్స్ ప్రొఫెషనల్ మోడల్ రిక్రూటర్ డేనియల్ సియాద్ పారిస్‌లోని తన నివాసంలో విగతజీవిగా కన్పించాడు. ఫ్రాన్స్ రాజధాని శివారు ప్రాంతమైన కొలంబెస్‌లోని నివాస గృహంలో సియాద్ మృతదేహం లభించిందని నాంటెర్ జ్యుడీషియల్ కోర్టు డిప్యూటీ ప్రాసిక్యూటర్ మేరీ సెలిన్ లారిజ్ చెప్పారు. మరణానికి కారణం ఏమిటో తెలుసుకునేందుకు సియాద్ మృతదేహాన్ని పోస్ట్‌మార్టంకు పంపారు. ఇటీవల సీఎన్ఎన్‌కు సియాద్ ఇంటర్వ్యూ ఇచ్చారు. తాను ఎప్‌స్టీన్‌కు ఇద్దరు మహిళలను పరిచయం చేశానని, అయితే ఆయన వల్ల వారికి హాని జరిగిందని నమ్మడానికి కారణాలేవీ కన్పించలేదని ఆ సందర్భంగా చెప్పారు. అంతకుముందు ఆ ఇద్దరు మహిళలు సీఎన్ఎన్‌తో మాట్లాడుతూ ఎప్‌స్టీన్ తమను వేధించారని తెలిపారు. చేసిన నేరాలకు శిక్ష అనుభవించానని ఎప్‌స్టీన్ తనతో అన్నారని సియాద్ ఆ ఇంటర్వ్యూలో చెప్పారు. తాను పరిచయం చేసిన వారితో ఇలాంటివి ఇక ముందు ఎన్నడూ జరగబోవని కూడా హామీ ఇచ్చారని చెప్పారు. తాను ఎప్‌స్టీన్‌ను నమ్మానని, ఆయన ఓ వృత్తి నిపుణుడని విశ్వసించానని అన్నారు. ఎప్‌స్టీన్‌తో పరిచయం ఉన్న వారు తమకు ఇబ్బంది కలిగిందని చెప్పడం తాను ఎన్నడూ వినలేదని చెప్పారు. లైంగిక నేరాల కేసులో ఎప్‌స్టీన్‌కు 2008లో శిక్ష పడిన తర్వాత కూడా మోడలింగ్ పరిశ్రమలోని సియాద్ వంటి వ్యక్తులు ఆయనతో వ్యాపార అవకాశాలను కోరుకున్నారు. ఆయనను ఫ్యాషన్ ఈవెంట్లకు ఆహ్వానించారు. తమ కంపెనీలతో సంబంధాలు పెట్టుకోవడానికి అనుమతించారు.

## కేంద్రం మూడు హామీలిచ్చింది

- **అది కూడా లిఖిత పూర్వకంగానే**
- **అందుకే దీక్ష విరమించా**
- **సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడి**



**న్యూఢిల్లీ, జులై 24 (ఎ.ఎం.ఎస్)**: నీట్‌యూజీ 2026 పేపర్ లీక్ వివాదంపై ప్రభుత్వం మూడు కీలక హామీలు ఇచ్చిందని సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ వెల్లడించారు. పరీక్షల వ్యవస్థలో జవాబుదారీతనం, విద్యార్థులపై పోలీసు చర్యలు, ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు సాయం వంటి అంశాలపై కేంద్రం లిఖితపూర్వక హామీ ఇచ్చిన తర్వాతే తన నిరాహార దీక్షను విరమించినట్లు తెలిపారు. 26 రోజుల పాటు కొనసాగిన నిరాహార దీక్ష అనంతరం గురుగ్రామ్‌లోని మేదాంతా ఆస్పత్రిలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, జితేంద్ర సింగ్ ఆయన్ను కలిసి హామీల పత్రాన్ని అందజేశారు. గత రెండు రోజులుగా కేంద్రంతో చర్చలు జరిగాయని, మాటలకే పరిమితం కాకుండా లిఖితపూర్వక హామీ ఇవ్వాలని పట్టుబట్టడంతో దీక్షను రెండు రోజులు పొడిగించాల్సి వచ్చిందని వాంగ్‌చుక్ చెప్పారు.

కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల ప్రకారం.. నీట్ పేపర్ లీక్‌తో పాటు పరీక్షల వ్యవస్థలో ఉన్న లోపాలు, బాధ్యులపై చర్యల అంశాన్ని పార్లమెంట్‌లో చర్చిస్తామని తెలిపింది. పేపర్ లీక్ ఘటనల నేపథ్యంలో ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం అందిస్తామని కూడా హామీ ఇచ్చింది. అలాగే ఢిల్లీలోని జంతర్‌మంతర్‌లో ఆందోళన చేసిన విద్యార్థులపై ఎలాంటి కేసులు నమోదు చేయబోమని కేంద్రం స్పష్టం చేసింది. ఈ హామీల తర్వాతే తాను నిరాహార దీక్షను విరమించానని వాంగ్‌చుక్ చెప్పారు. దేశవ్యాప్తంగా అనేక మంది దీక్ష విరమించాలని కోరిన విషయాన్నీ ఆయన గుర్తు చేశారు.

దీక్ష ముగిసిన అనంతరం ప్రధాని నరేంద్ర మోడీ కూడా స్పందించారు. వైద్యుల సూచనలు పాటిస్తూ త్వరగా కోలుకునే దిశగా సాగాలని వాంగ్‌చుక్‌కు సూచించారు. మరోవైపు పేపర్ లీక్ ఘటనలపై ఇప్పటికే నిందితులను అరెస్టు చేశామని, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కాగా పోటీ పరీక్షల పేపర్ లీకేజీలు, విద్యావ్యవస్థలో సంస్కరణలను డిమాండ్ చేస్తూ గత 26 రోజులుగా ఆమరణ నిరాహార దీక్ష చేస్తున్న ప్రముఖ పర్యావరణవేత్త, విద్యావేత్త సోనమ్ వాంగ్‌చుక్ ఎట్టకేలకు తన పోరాటాన్ని విరమించారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో పాల్గొన్న విద్యార్థులు, నిరసనకారులపై ఎలాంటి చట్టపరమైన కేసులు నమోదు చేయబోమని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన స్పష్టమైన హామీతో ఆయన ఈ నిర్ణయం తీసుకున్నారు. గురుగ్రామ్‌లోని మేదాంత ఆస్పత్రిలో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా, డాక్టర్ జితేంద్ర సింగ్‌ల సమక్షంలో వారి చేతుల మీదుగా నిమ్మరసం తాగి వాంగ్‌చుక్ తన 26 రోజుల సుదీర్ఘ దీక్షకు స్వస్తి పలికారు. ఈ సమయంలో ఆయన భార్య గీతాంజలి ఆంగ్మో కూడా పక్కనే ఉన్నారు.

దేశంలో తలెత్తే తీవ్ర పరిణామాలు, హింసాత్మక ఘటనలను అరికట్టేందుకే సుదీర్ఘ చర్చల అనంతరం తాను దీక్ష విరమించానని, ఏయే షరతులకు ప్రభుత్వం ఒప్పుకుందో త్వరలోనే వివరణాత్మక వీడియో ద్వారా తెలియజేస్తానని వాంగ్‌చుక్ సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. జులై 20న పార్లమెంట్ మార్చ్‌లో, జంతర్ మంతర్ వద్ద ప్రశాంతంగా నిరసన తెలిపిన వారిపై ఎలాంటి కేసులు పెట్టబోమని కేంద్ర మంత్రి జేపీ నడ్డా అధికారికంగా ప్రకటించారు. అంతేకాకుండా నీట్ లీకేజీ వల్ల ఆత్మహత్య చేసుకున్న విద్యార్థుల కుటుంబాలకు తగిన పరిహారం చెల్లించే అంశాన్ని కూడా ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందని స్పష్టం చేశారు. ఇప్పటికే కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ కార్యదర్శిని పదవి నుంచి తొలగించడమే కాక, కేసుల విచారణకు ఫాస్ట్‌ట్రాక్ కోర్టును కూడా ఏర్పాటు చేసింది.

## విలువేలేని అమెరికా ప్రయాణాలు

- **ప్రపంచవ్యాప్తంగా పదో స్థానానికి పడిపోయిన వైనం**
- **అగ్రరాజ్యం కంటే ముందంజలో 36 దేశాలు**
- **నాలుగో స్థానంలో డెన్మార్క్, ఫిన్లాండ్**




**వాషింగ్టన్, జులై 24**: 2006లో అమెరికా పాస్‌పోర్ట్ ప్రపంచానికి ఓ అత్యున్నత టిక్కెట్‌గా ఉండేది. కానీ ఆ తర్వాత గడచిన రెండు దశాబ్దాల కాలంలో ఎన్నో మార్పులు సంభవించాయి. ఇప్పుడు అమెరికా ప్రయాణ పత్రాలకు పెద్దగా విలువ లేకుండా పోయింది. ప్రయాణ స్వేచ్ఛకు సంబంధించిన ర్యాంకింగ్స్‌లో అమెరికా బాగా వెనుకబడిపోయింది. వీసా లేకుండా లేదా వీసా 'ఆన్' డిమాండ్ పైన సందర్శించగలిగిన ప్రదేశాల సంఖ్య ఆధారంగా హెన్లీ పాస్‌పోర్ట్ సూచిక విడుదల చేసిన తన 20వ వార్షికోత్సవ నివేదిక ప్రకారం ఇప్పుడు అమెరికా పదో స్థానంలో ఉంది. హెన్లీ తన ర్యాంకింగ్స్‌లో ఒకే స్కోరు పొందిన దేశాలన్నింటికీ ఒకే స్థానాన్ని ఇస్తుంది. దీనిని బట్టి చూస్తే అమెరికా కంటే 36 దేశాలు ముందంజలో ఉన్నాయి. డెన్మార్క్, ఫిన్లండ్ దేశాలు నాలుగో స్థానంలో నిలిచాయి.

ఈ ఏడాది జూలైలో 'అత్యంత శక్తివంతమైన పాస్‌పోర్ట్'గా సింగపూర్ నిలిచింది. ఈ పాస్‌పోర్టు ఉన్నవారు ప్రపంచంలోని 192 గమ్యస్థానాలకు వీసా లేకుండానే ప్రయాణించవచ్చు. 2006లో సింగపూర్ పాస్‌పోర్టు ఉన్న వారు 122 దేశాలలో వీసా లేకుండానే ప్రయాణించారు. తాజాగా ఈ జాబితాలో మరో 70 దేశాలు చేరాయి. తాజా ర్యాంకింగ్స్‌లో అద్భుతమైన పురోగతిని సాధించిన దేశం యూఏఈ. ఆర్థిక, పర్యాటక కేంద్రమైన యూఏఈ ఈ ఏడాది ర్యాంకింగ్స్‌లో పైకి ఎగబాకి రెండో స్థానాన్ని దక్కించుకుని జపాన్, దక్షిణ కొరియా సరసన నిలిచింది. ఈ మూడు దేశాల పౌరులు వీసా లేకుండా 188 గమ్యస్థానాలకు ప్రయాణించవచ్చు. రెండు దశాబ్దాల క్రితం నాటి ర్యాంకింగ్స్‌తో పోలిస్తే జపాన్‌కు అదనంగా 60 గమ్యస్థానాలు, దక్షిణ కొరియాకు 73, యూఏఈకి ఏకంగా 153 గమ్యస్థానాలు పెరిగాయి. ఫ్రాన్స్‌తో సహా అనేక ఐరోపా దేశాలు నాలుగో స్థానాన్ని పంచుకున్నాయి.

2006లో 129 స్కోరుతో ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిచిన స్వీడన్ తాజాగా 187 స్కోరుతో మూడో స్థానానికి పరిమితమైంది. జూలై ర్యాంకింగ్స్‌లో 186 స్కోరుతో బెల్జియం, డెన్మార్క్, ఫిన్లాండ్, ఫ్రాన్స్, జర్మనీ, ఐర్లాండ్, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, స్పెయిన్ దేశాలు నాలుగో స్థానాన్ని పంచుకున్నాయి. మాల్టా తన స్కోరును 185కి పెంచుకొని ఆస్ట్రియా, గ్రీస్, పోర్చుగల్, స్విట్జర్లాండ్‌లతో కలిసి ఐదో స్థానంలో నిలిచింది. 2006లో మాల్టా టాప్ 10 జాబితాలోనే లేదు. అమెరికా ఇప్పుడు పదో స్థానంలో నిలిచి ఐస్‌లాండ్ సరసన చేరింది. అమెరికా పాస్‌పోర్టు ఉన్న వారు 180 గమ్యస్థానాలకు వీసాలు లేకుండా ప్రయాణించవచ్చు. 184 స్కోరుతో హంగరీ, పోలండ్, బ్రిటన్ ఆరో స్థానంలోనూ, 183 స్కోరుతో ఆస్ట్రేలియా, కెనడా, చెక్ రిపబ్లిక్, లాత్వియా, మలేసియా, న్యూజిలాండ్ ఏడో స్థానంలోనూ, 182 గమ్యస్థానాలతో క్రొయేషియా, ఎస్టోనియా ఎనిమిదో స్థానంలోనూ, 181 స్కోరుతో లిచ్‌టెన్‌స్టీన్, లిథుయేనియా తొమ్మిదో స్థానంలోనూ, 180 స్కోరుతో ఐస్‌లాండ్, అమెరికా పదో స్థానంలోనూ నిలిచాయి. హెన్లీ పాస్‌పోర్ట్ సూచికలో పదో స్థానంలో నిలిచిన అమెరికా ప్రపంచ శాంతి సూచికలో 134వ స్థానంలో సరిపెట్టుకుంది. ఈ సూచికలో ఇజ్రాయిల్ స్థానం 149గా ఉంది.

గత రెండు దశాబ్దాల కాలంలో ప్రపంచంలో అత్యధికంగా, అతి తక్కువగా ప్రయాణించే పౌరుల సంఖ్య మధ్య అంతరం గణనీయంగా పెరిగిందని నివేదిక తెలిపింది. సూచికలో అగ్రస్థానంలో ఉన్న సింగపూర్‌కు, చివరి స్థానంలో ఉన్న ఆఫ్ఘనిస్తాన్‌కు మధ్య 118 గమ్యస్థానాల అంతరం ఉంది. 20062026 మధ్యకాలంలో వీసా రహిత ప్రవేశంలో నికర నష్టాన్ని నమోదు చేసిన ఏకైక పాస్‌పోర్ట్ బొలీవియాదే. ప్రస్తుతం దీని స్థానం 77. ఇది ఆరు గమ్య స్థానాలను కోల్పోయింది. మిగిలిన అన్ని పాస్‌పోర్టులు ప్రపంచ వ్యాప్త ప్రయాణాలలో మెరుగదలను కనబరచాయి.

## ఒడిశాలో దారుణం

***నాలుగేండ్ల చిన్నారిపై లైంగికదాడి**



**భువనేశ్వర్, జులై 24 (ఎ.ఎం.ఎస్)**: ఒడిశాలోని మయూర్‌భంజ్ జిల్లాలో నాలుగేళ్ల చిన్నారిపై లైంగిక దాడి ఘటన కలకలం రేపింది. అంగన్‌వాడీకి వెళ్లిన బాలికకు చాక్లెట్ ఇస్తానని ఆశ చూపిన స్థానిక వ్యక్తి చమక పాలెయ తన ఇంటికి తీసుకెళ్లి దాడికి పాల్పడ్డాడు. ఇంటికి చేరిన చిన్నారి జరిగిన విషయాన్ని ఏడుస్తూ తల్లికి చెప్పడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. గ్రామంలో రాజీ ప్రయత్నాలు జరిగినప్పటికీ బాధితురాలి తల్లి పోలీసులకు ఫిర్యాదు చేసింది. పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకుని పోక్సో చట్టం కింద కేసు నమోదు చేశారు. ఘటనపై దర్యాప్తు కొనసాగుతోంది.

## ఏఐతో ఉద్యోగాలు గోవిందా...

- **16 వేల కొలువులు ఊడిన వైనం**
- **ఏఐజీ విభాగంలో సిబ్బందిపై వేటు**
- **ఉబర్‌లో 10 శాతం కోత**
- **పెరుగుతున్న ఆందోళనలు**




**న్యూయార్క్, జులై 24**: కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత సాంకేతికత వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో ప్రపంచ టెక్ దిగ్గజాలు ఉద్యో గులను అర్ధంతరంగా రోడ్డు పాలు చేస్తున్నాయి. తాజాగా అమెజాన్, ఉబర్ సంస్థలు తమ కార్యకలాపాల్లో ఏఐ వినియో గాన్ని మరింత పెంచేందుకు ఉద్యోగుల సంఖ్యను భారీగా తగ్గిస్తున్నట్టు ప్రకటించాయి. దీంతో వైట్‌కాలర్ ఉద్యోగాల భవిష్యత్తుపై మరోసారి ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. రాయిటర్స్ కథనం ప్రకారం.. అమెజాన్ తన ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ) విభాగంలో సిబ్బందిపై వేటు వేస్తోంది. అత్యాధునిక ఏఐ మోడళ్లు, ఉత్పత్తుల అభివృద్ధిపై భారీగా పెట్టుబడులు పెడుతున్న నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలిపింది. కొద్ది నెలల క్రితమే సంస్థ పునర్వ్యవస్థీకరణలో భాగంగా దాదాపు 16,000 ఉద్యోగులను తొలగించింది. అయితే ఈసారి ఎంతమంది ఉద్యోగులు ప్రభావితమయ్యారనే విషయాన్ని అమెజాన్ వెల్లడించలేదు.

అమెజాన్ బాటలోనే క్యాబ్ అగ్రిగేటర్ ఉబర్ కూడా తన కస్టమర్ సర్వీస్ విభాగంలో సుమారు 10 శాతం ఉద్యోగాలను తగ్గించనున్నట్టు ప్రకటించింది. కార్యకలాపాలను మరింత సరళీకరించడం, సామర్థ్యాన్ని పెంచడం కోసం ఏఐ వినియోగాన్ని విస్తరిస్తున్నట్టు సంస్థ తెలిపింది. ఇకపై కస్టమర్ సేవలకు సంబంధించిన అనేక ప్రశ్నలు, ఫిర్యాదులను ఏఐ ఆధారిత వ్యవస్థలే నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తోంది. సంస్థలు ఇప్పుడు ఏఐని ప్రయోగాత్మక సాంకేతికతగా కాకుండా తమ వ్యాపార నిర్మాణంలో కీలక భాగంగా పరిగణిస్తున్నాయని నిపుణులు పేర్కొంటున్నారు. ఏఐ ఆధారంగా ఉత్పాదకతను పెంచడం, ఖర్చులను తగ్గించడం లక్ష్యంగా పెట్టుకుంటున్నాయన్నారు. అయితే ఈ మార్పులు ముఖ్యంగా కస్టమర్ సపోర్ట్, అడ్మినిస్ట్రేషన్, బ్యాక్‌ఆఫీస్ కార్యకలాపాలు వంటి వైట్ కాలర్ ఉద్యోగాలపై తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రాబోయే సంవత్సరాల్లో ఏఐ వినియోగం మరింత విస్తరించడంతో ఉద్యోగాల స్వరూపంలో గణనీయమైన మార్పులు చోటుచేసుకునే అవకాశముందని వారు అభిప్రాయపడుతున్నారు.

# వరంగల్ | ఖమ్మం | నల్లగొండ - ఉమ్మడి జిల్లాల వార్తలు

## భూగర్భ జలాలు తగ్గుతున్నాయి, వరి పంట తగ్గించండితహసీల్దార్ సరిత

**మునగాల, జూలై 24 (వుదయం):**




ఈరోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో తిమ్మారెడ్డి గూడెం, కొక్కిరేణి, మాధవరం, వెంకటరామపురం, జగన్నాధపురం, రేపాల గ్రామాలలో ప్రస్తుతం ఎల్ నినో ప్రభావం వల్ల పంటలపై జరిగే నష్టాల గురించి రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. కొక్కిరేణి గ్రామంలో ప్రత్యేక అతిథిగా తహసిల్దార్ సరిత గారు పాల్గొని, కాలువలనుండి పంటకు సరిపోయే నీళ్లు వచ్చే అవకాశం లేనందున, వర్షాలు తక్కువగా కురిసే అవకాశం ఉందని, భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పడుతున్నాయని ప్రస్తుతం బోర్లు, మోటార్లు కూడా భూమిలో నీరు లేకపోవడం వలన సరిగా నడిచే పరిస్థితిలో లేవని, ముందు ముందు ఇంకా ఇబ్బందిలు ఎదురయ్యే అవకాశం ఉందని కాబట్టి రైతులు వరి పంటను సాగు చేయడం వలన నీరు అందక పంట ఎండిపోయి రైతు నష్టపోయే అవకాశం ఉంది కాబట్టి వరి పంట తగ్గించుకోవాలని, వరికి బదులు తక్కువ నీరు అవసరమైన ఆరు తడి పంటలైన కందులు, మినుములు, పెసర్లు, బొబ్బర్లు, ఆముదం, ఉలువలు, కూరగాయలు, జొన్నలు, సజ్జలు తదితర పంటలను వేసుకోవాలని, నీటిని పొదుపు చేసుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి.రాజు, వ్యవసాయ విస్తరణ అధికారులు నాగు, సునీత, ఆయా గ్రామాల సర్పంచులు, పంచాయతీ సెక్రటరీలు, రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం

**కొత్త బొగ్గు బ్లాకుల సాధనకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలి: ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, జూలై 24 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్ర విద్యుత్ రంగానికి సింగరేణి సంస్థ వెన్నెముకలాంటి సంస్థ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు పేర్కొన్నారు. సింగరేణి ప్రయోజనాలే రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని స్పష్టం చేస్తూ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన కోసం సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని అధికారులకు సూచించారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరులో విస్తృతంగా పర్యటించిన ఉప ముఖ్యమంత్రి ముందుగా భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌ను సందర్శించి విద్యుత్ ఉత్పత్తి కార్యకలాపాలను పరిశీలించారు. అనంతరం మణుగూరులోని ప్రకాశ్ ఖని (పీకే ఓసీ) ఓపెన్‌కాస్ట్ బొగ్గు గనిని సందర్శించి బొగ్గు ఉత్పత్తి, నాణ్యత, గని నిర్వహణ, భద్రతా ప్రమాణాలు, భవిష్యత్ విస్తరణ ప్రణాళికలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.భద్రాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌లోని వివిధ విభాగాలను పరిశీలించిన ఉప ముఖ్యమంత్రి విద్యుత్ ఉత్పత్తి ప్రక్రియ, బొగ్గు వినియోగం, యంత్రాల నిర్వహణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగం, భద్రతా చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సెంట్రల్ కంట్రోల్ యూనిట్‌ను సందర్శించి ప్లాంట్ పనితీరును సమీక్షించారు. ఈ సందర్భంగా భద్రాద్రి పవర్ ప్లాంట్ టౌన్‌షిప్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన డి.ఏ.వి. పాఠశాలను ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి, తరగతి గదులు, ప్రయోగశాలలు, గ్రంథాలయం తదితర



మౌలిక సదుపాయాలను పరిశీలించి ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్య అందించే చర్యలను అభినందించారు. తదనంతరం ప్రకాశ్ ఖని ఓపెన్‌కాస్ట్ గనిలో బొగ్గు తవ్వకాల ప్రక్రియ, యంత్రాల పనితీరు, ఉత్పత్తి సామర్థ్యం, భద్రతా ప్రమాణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గనిలో ఉత్పత్తి అవుతున్న బొగ్గును స్వయంగా చేతిలోకి తీసుకుని దాని నాణ్యతను పరిశీలించిన భట్టి విక్రమార్క, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని బొగ్గు నిల్వల పెంపు, ఉత్పత్తి విస్తరణ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు.రాబోయే రోజుల్లో నిర్వహించే బొగ్గు బ్లాకుల వేలం ప్రక్రియలో సింగరేణి సంస్థ చురుగ్గా పాల్గొని కొత్త బొగ్గు బ్లాకులను సొంతం చేసుకునేందుకు సమగ్ర కార్యాచరణతో ముందుకు సాగాలని ఆదేశించారు. పోటీ ప్రపంచంలో సింగరేణి తన ప్రత్యేకతను నిలబెట్టుకుంటూ దేశంలోనే అగ్రగామి బొగ్గు సంస్థగా మరింత బలోపేతం కావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, తాడిచెర్ల బొగ్గు బ్లాక్ సింగరేణికి కేటాయించడంతో అధికారులు, ఉద్యోగులు, కార్మికుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయని తెలిపారు. అలాగే సంస్థ భవిష్యత్ ఉత్పత్తి అవసరాలను దృష్టిలో ఉంచుకుని పీకే ఓసీ డిప్ సైడ్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించేలా రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, సింగరేణి అభివృద్ధి, విస్తరణ, కొత్త బొగ్గు బ్లాకుల సాధన, ఉద్యోగుల సంక్షేమం, ఉత్పత్తి సామర్థ్యాల పెంపు వంటి అన్ని అంశాల్లో రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని హామీ ఇచ్చారు. రాష్ట్ర విద్యుత్ అవసరాలను తీర్చడంలో, పారిశ్రామికాభివృద్ధికి ఊతమివ్వడంలో, వేలాది మంది కార్మికుల జీవనోపాధికి భరోసా కల్పించడంలో సింగరేణి కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు.ఈ పర్యటనలో ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, జిల్లా కలెక్టర్ అంకిత్, ఇల్లందు ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, ఎస్‌సీసీఎల్ ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ జ్యోతి బుద్ధ ప్రకాష్, టీఎస్‌జెన్‌కో ఛైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్ హరీష్, ఎస్‌సీసీఎల్ డైరెక్టర్ (పర్సనల్, అడ్మినిస్ట్రేషన్ & వెల్ఫేర్) గౌతమ్ పొట్రూ, సింగరేణి, టీఎస్‌జెన్‌కో ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## చివ్వేంల కస్తూరిబా పాఠశాలలో అవగాహన కార్యక్రమం

**-మహిళలు, బాలికలకు సొంత అక్కలా అండ : ఎస్సై నీలిమ**

**సూర్యాపేట జిల్లా 24 వుదయం ప్రతినిధి**




సూర్యాపేట జిల్లా ఎస్పీ కే. నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా షీ టీం ఎస్సైనీలిమ మండల పరిధిలోని చివ్వేంల కస్తూరిబా గాంధీ పాఠశాల నందు "పోలీస్ అక్క" అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.పోలీస్ అక్క – కొత్త భరోసాఈ కార్యక్రమంలో జిల్లా షీ టీం ఎస్సైనీలిమ మాట్లాడుతూ, "ఆపదలో ఉన్న, వేధింపులకు గురవుతున్న బాలికలు, మహిళలకు మెరుగైన సహాయ సహకారాలు అందించడం, మెరుగైన భద్రత కల్పించడమే 'పోలీస్ అక్క' ముఖ్య ఉద్దేశ్యం" అని తెలిపారు. "దీని కోసమే రాష్ట్ర పోలీస్ శాఖ ఈ వినూత్న కార్యక్రమాన్ని చేపట్టింది. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు ప్రతి పోలీస్ స్టేషన్ కు ఒక మహిళా పోలీస్ అధికారిని 'పోలీస్ అక్క'గా నియమించడం జరిగింది" అని వివరించారు. సొంత అక్కలా సేవలు "పోలీస్ అక్క" మహిళలకు, బాలికలకు సొంత అక్కలాగా వారి సమస్యలను విని, సమస్యల పరిష్కారానికి కావలసిన సహకారం అందిస్తారని, చట్టపరమైన చర్యలు తీసుకుంటారని ఎస్సై నీలిమ తెలిపారు. "మహిళలు మరియు బాలికలు తమ వ్యక్తిగత లేదా సామాజిక సమస్యలను ఒక కుటుంబ సభ్యురాలికి చెప్పుకున్నట్లుగా 'పోలీస్ అక్క'కు వివరించవచ్చు. ఆపదలో ఉన్న వారికి, వేధింపులకు గురవుతున్న వారికి చట్టపరమైన సహకారం అందించి, వారికి అండగా నిలవడమే ఈ కార్యక్రమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.మహిళల రక్షణలో ఇప్పటివరకు షీ టీమ్స్, భరోసా సిబ్బంది పనిచేస్తున్నారని, ఇకనుండి "పోలీస్ అక్క" సేవలు కూడా అందిస్తాయని ఆమె స్పష్టం చేశారు.కళా బృందం అవగాహన"పోలీస్ అక్క" కార్యక్రమానికి సంబంధించి పోలీసు కళాబృందం వారు పాటలు, ఆటలతో విద్యార్థినులకు అవగాహన కల్పించారు. వేధింపులు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్ వంటి అంశాలపై నాటికల ద్వారా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో చివ్వేంల కస్తూరిబా పాఠశాల ఎస్ ఓ నాగలక్ష్మి , షీటీం హెడ్ కానిస్టేబుల్ రాజేందర్ రెడ్డి యాదగిరి, షీ టీం మహిళా హెడ్ కానిస్టేబుల్ కవిత, ఏ హెచ్ టి యు సతీష్, భరోసా సెంటర్ ప్రవిత్ర, కిరణ్మయి, పోలీస్ కళా బృందం ఇంచార్జి యల్లన్న మరియు టీమ్, పాఠశాల ఉపాధ్యాయినులు, విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
విద్యార్థినులు "పోలీస్ అక్క" కార్యక్రమాన్ని ఎంతో ఆసక్తిగా విని, తమ సందేహాలను అడిగి తెలుసుకున్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలి.. కలెక్టర్

**బ్లాక్‌స్పాట్లలో భద్రతా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి**

**ప్రమాదాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేసి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలి**

**ప్రతి నెల మూడవ శుక్రవారం సమీక్ష**

**మున్సిపల్ ప్రాంతాల్లో శాస్త్రీయ పార్కింగ్ విధానం అమలు చేయాలి**

**రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం, వుదయం బ్యూరో జూలై - 24**



జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని, రోడ్డు భద్రతా విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పోలీస్, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, మున్సిపల్, తదితర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా చర్యలపై సమీక్షించారు.సమావేశం ప్రారంభంలో గత సమావేశంలో ఇచ్చిన ఆదేశాల అమలు నివేదిక (Action Taken Report)ను కలెక్టర్ సమీక్షించారు.జిల్లాకలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన బ్లాక్‌స్పాట్లలో చేపట్టిన అన్ని రోడ్డు భద్రత పనులను అత్యంత త్వరగా పూర్తి చేయాలని, జాతీయ రహదారులపై చేపట్టాల్సిన పనులను సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకొని పూర్తి చేయాలని, రోడ్డు భద్రత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేశారు. జాతీయ రహదారుల వార్షిక నిర్వహణ పనులు నాణ్యతతో చేపట్టాలని సూచించారు.పోలీస్ శాఖ సమర్పించిన గణాంకాలను కలెక్టర్ పరిశీలించారు. జిల్లాలో బ్లాక్ స్పాట్లను గుర్తించి సరిదిద్దే చర్యలు చేపట్టినప్పటికీ, ఇప్పటికీ దాదాపు ప్రతి రోజూ ఒకరు ప్రాణాలు కోల్పోతుండటం ఆందోళన కలిగించే అంశమన్నారు.ప్రాణాంతక ప్రమాదాలకు గల కారణాలను శాస్త్రీయంగా విశ్లేషించి సమగ్ర నివేదిక సిద్ధం చేయాలని, ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్న ప్రాంతాలను గుర్తించి వాటి నివారణకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలపై ప్రత్యేక దృష్టిసారించి, అత్యవసర చర్యలు అవసరమైన చోట్ల యుద్ధ ప్రాతిపదికన పనులు చేపట్టాలని సూచించారు.ప్రతి నెల మూడవ శుక్రవారం రోడ్డు భద్రత సమీక్ష సమావేశం నిర్వహిస్తామని, పోలీస్, జాతీయ రహదారుల శాఖ, ఆర్ అండ్ బి అధికారులు సంయుక్తంగా రోడ్లను పరిశీలించి, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రతిపాదనలు, ప్రణాళికలతో నివేదిక సమర్పించాలని ఆదేశించారు. వేగ నియంత్రణ కోసం ప్రతిచోటా స్పీడ్ బ్రేకర్లకే పరిమితం కాకుండా, ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాల్లో జిగ్‌జాగ్ ట్రాఫిక్ మూవ్‌మెంట్ వంటి ప్రత్యామ్నాయ ఇంజినీరింగ్ చర్యలను అమలు చేసే అవకాశాలను పరిశీలించాలని, క్షేత్ర స్థాయిలో పరిశీలించి ప్రాధాన్యతా పనులపై నివేదిక ఇవ్వాలని సూచించారు. జాతీయ రహదారుల వెంట హోటళ్లు, ధాబాల వద్ద ట్రక్కులు రోడ్లపైనే పార్కింగ్ చేయడం వల్ల ప్రమాదాలు పెరుగుతున్నా యని పేర్కొంటూ, అలాంటి ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై పార్కింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ట్రాఫిక్ నిబంధనలను పదేపదే ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అవసరమైతే వారి డ్రైవింగ్ లైసెన్సులను రద్దు చేయాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘించే వారికి గట్టి సందేశం వెళ్లేలా వ్యవహరించాలని తెలిపారు. బెల్ట్ షాపులు, బార్ల వద్ద ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని పోలీస్ శాఖను ఆదేశించారు.జాతీయ రహదారులపై గుర్తించిన అక్రమ ఆక్రమణలను వెంటనే తొలగించాలని సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా ఉన్న యాక్సెస్ రోడ్లను తొలగించాలని, అనుమతులు లేని హోటళ్లు, ధాబాల వద్ద ఏర్పాటు చేసిన అక్రమ ప్రవేశ మార్గాలను కూడా తొలగించాలని ఆదేశించారు. ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విస్తృతంగా రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు.రోడ్లపై ట్రాఫిక్‌కు ఆటంకం కలిగించే స్టాళ్లను సున్నితంగా తొలగించాలని, వీధివ్యాపారుల జీవనోపాధిని దృష్టిలో ఉంచుకుంటూనే ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలిగించే ప్రాంతాల్లో వ్యాపారాలను నియంత్రించాలని సూచించారు. ప్రధాన కూడళ్లు, రెడ్‌జోన్ ప్రాంతాల్లో మాత్రం వీధి వ్యాపారాలను అనుమతించరాదని, అవసరమైతే ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించాలని తెలిపారు. ఖమ్మం, కల్లూరు, మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా పట్టణాల్లో వీధి వ్యాపారాలకు రెడ్‌జోన్ ప్రాంతాలను స్పష్టంగా గుర్తించాలని, ఆ ప్రాంతాల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ వీధి వ్యాపారాలను అనుమతించరాదన్నారు. వచ్చే సమీక్ష సమావేశం నాటికి అన్ని పట్టణ ప్రాంతాల్లో నో–వెండింగ్/రెడ్‌జోన్ ప్రాంతాలను గుర్తించి నివేదిక సమర్పించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో పార్కింగ్‌ను పూర్తిగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రస్తుతం ఎక్కడ పడితే అక్కడ వాహనాలు పార్కింగ్ చేయడం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొంటూ, బెంగళూరులో అమలవుతున్న శాస్త్రీయ పార్కింగ్ విధానాన్ని ఆదర్శంగా తీసుకొని జిల్లాలో అమలు చేయాలని సూచించారు.

## ఓటరు సవరణ ప్రక్రియలో మొద్దులగూడెం టాప్..100% పూర్తి..

**బిఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావుకు ఘన సత్కారం...**

**ప్రతి బూత్ లోను ఇలాంటి ముందడుగే ప్రజాస్వామ్యానికి బలం..ఎమ్మెల్యే జారే**

**దమ్మపేట, జూలై 24(వుదయం ప్రతినిధి ):**



ఓటరు సవరణ ప్రక్రియ సర్ లో భాగంగా అశ్వారావుపేట నియోజకవర్గంలోనే మొట్టమొదటిగా 100 శాతం డిజిటలైజేషన్ ప్రక్రియను అత్యంత వేగంగా, విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను మొద్దులగూడెం 106 బూత్ లెవెల్ ఏజెంట్ బిఎల్ఏ స్వర్ణాల శ్రీనివాసరావును స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ శుక్రవారం శాలువాతో ఘనంగా సత్కరించారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఓటరు జాబితా నమోదు, మార్పులు, చేర్పుల సవరణ కార్యక్రమం ముమ్మరంగా సాగుతున్న తరుణంలో, సాంకేతికతను జోడించి డిజిటలైజేషన్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయడంలో శ్రీనివాసరావు చూపిన చొరవను ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారే ఆదినారాయణ మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైనదని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడంతో పాటు ఓటరు జాబితాలో తప్పులు లేకుండా డిజిటలైజ్ చేయడం ఎంతో బాధ్యతతో కూడుకున్న పనని పేర్కొన్నారు. డిజిటలైజేషన్ ప్రక్రియలో శ్రీనివాసరావు నియోజకవర్గానికే ఆదర్శంగా నిలిచారని, మిగిలిన బూత్‌ల నిర్వాహకులు, ఏజెంట్లు కూడా ఇదే స్ఫూర్తితో పనిచేసి గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని పిలుపునిచ్చారు. సమర్థవంతంగా పనిచేసే కార్యకర్తలకు, నాయకులకు పార్టీలో ఎల్లప్పుడూ సరైన గుర్తింపు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మండల పార్టీ ముఖ్య నాయకులు, నియోజకవర్గ స్థాయి ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## వర్షాభావాన్ని అధిగమిద్దాం.. రైతులను ఆదుకుందాం: కలెక్టర్

**తుమ్మల నాగేశ్వరరావు ఆవిష్కరించిన "ఎల్‌నినో కంటింజెన్సీ" హ్యాండ్ బుక్ ఆధారంగా ఆల్టర్నేటివ్ క్రాప్ ప్లాన్**

**52,435 ఎకరాల్లో ప్రత్యామ్నాయ పంటల సాగే లక్ష్యం**



**జనగామ, జూలై 24 (వుదయం ప్రతినిధి) :**

జనగామ జిల్లా కలెక్టర్, DDMA చైర్‌పర్సన్ సందీప్ కుమార్ ఝా స్వయంగా రూపొందించిన "తెలంగాణ వ్యవసాయ అత్యవసర & ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక – వానాకాలం 2026" (ELnino Contingency) హ్యాండ్‌బుక్‌ను రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సచివాలయంలో ఆవిష్కరించారు. ఈ వినూత్న ప్రణాళికను రూపొందించిన కలెక్టర్‌ను మంత్రి అభినందిస్తూ, ఇది రాష్ట్రంలోని ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లాలో వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల సాగుపై కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. ప్రధాన ముఖ్యాంశాలు:సాగు లోటు భర్తీ: జిల్లాలో 35% వర్షాభావం వల్ల వరి, ప్రత్తి సాగులో ఏర్పడిన 52,435 ఎకరాల లోటును ప్రత్యామ్నాయ వర్షాధార పంటలతో భర్తీ చేస్తున్నారు. పంటల వారీగా లక్ష్యాలు (ఎకరాల్లో): మొక్కజొన్న: 19,710 | కందులు: 18,545ఇతర పంటలు (ఆముదం, ఉలవలు మొదలైనవి): 5,065మినుములు: 3,033|కూరగాయలు: 2,478 పెసర్లు: 2,472 | జొన్నలు: 1,132 డెడ్‌లైన్: ఆగస్టు 31, 2026 నాటికి మిగిలిన 45,569 ఎకరాల్లో విత్తనాలు వేసేలా రోజువారీ కార్యాచరణ సిద్ధం చేశారు.క్షేత్రస్థాయి అమలు:ప్రతి AEO క్లస్టర్‌కు నిర్దిష్ట లక్ష్యాలను కేటాయించి, మండల/గ్రామ స్థాయిలో విత్తనాల కేటాయింపు రిజిస్టర్లను పూర్తి చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర ప్లానింగ్ బోర్డు వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి, అగ్రికల్చర్ ప్రొడక్షన్ కమిషనర్ బి. గోపి తదితరులు పాల్గొన్నారు.

## 'తుంగతుర్తిలో తప్పుడు వ్యక్తికి టికెట్ ఇప్పించా.. కాంగ్రెస్ శ్రేణులు నన్ను క్షమించాలి!'

**కలెక్టరేట్‌లో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు**

**మందుల సామేల్ వ్యాఖ్యలపై తీవ్ర ఆగ్రహం.. "వినాశకాలే విపరీత బుద్ధి" అంటూ ఘాటు వ్యాఖ్యలు**

**మునుగోడు, జూలై 24 (వుదయం):**

ట్రిపుల్ ఆర్ (RRR) పరిధిలో భూములు కోల్పోతున్న రైతులతో కలెక్టరేట్‌లో నిర్వహించిన ఆర్బిట్రేషన్ కార్యక్రమంలో పాల్గొన్న మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. తనకు మంత్రి పదవి ఇవ్వొద్దంటూ తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. "మందుల సామేల్‌కు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించింది నేనే. టికెట్ కోసం ఆయన నా ఇంటి చుట్టూ వందసార్లు తిరిగారు. నా ఎమ్మెల్యే టికెట్‌తో పాటు తుంగతుర్తి, బాన్సువాడ టికెట్లను వరుసగా మందుల సామేల్, ఏనుగు రవీందర్‌లకు ఇప్పించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానాన్ని ఒప్పించింది కూడా నేనే" అని గుర్తుచేశారు.తుంగతుర్తి నియోజకవర్గంలో ఒక తప్పుడు వ్యక్తిని ఎమ్మెల్యే అభ్యర్థిగా సూచించినందుకు ఆ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నన్ను క్షమించాలని ఆయన కోరారు. ఇప్పుడు తనపై సామేల్ చేస్తున్న వ్యాఖ్యలను ఆయన విజ్ఞతకే వదిలేస్తున్నానని, ఆయన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, తన అభిమానులు ఎవరూ స్పందించవద్దని విజ్ఞప్తి చేశారు. "వినాశకాలే విపరీత బుద్ధి" అని ఈ సందర్భంగా సంచలన వ్యాఖ్యలు చేశారు.తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ.. ఎంపీగా, ఎమ్మెల్సీగా, తెలంగాణ ఉద్యమకారుడిగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమించానని తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తాను అందించిన సేవలను గుర్తించి, మధ్యలో పార్టీ మారినప్పటికీ అధిష్ఠానం గౌరవంగా తిరిగి పార్టీలోకి ఆహ్వానించిందని చెప్పారు. 2009 నాటికి ఇక్కడ బలహీనంగా ఉన్న కాంగ్రెస్ పార్టీని తన రాకతోనే బలోపేతం చేశానని పేర్కొన్నారు.పార్టీ కోసం మొదటి నుంచి




జెండా మోసిన అసలైన కార్యకర్తలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగనివ్వనని రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన వారి వల్ల పాత కార్యకర్తలకు ఇబ్బంది కలిగితే చూస్తూ ఊరుకోనని హెచ్చరించారు. కష్టపడిన కార్యకర్తల కోసం ఎంతదూరమైనా వెళ్తానని, వారిని కాపాడుకోవాల్సిన బాధ్యత టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ కార్యదర్శి మీనాక్షి నటరాజన్‌లపై ఉందన్నారు.

## నీట్ పరీక్ష లీకేజీపై కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాలి

**వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు**

**కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి**

**పర్వతగిరి జూలై 24 (వుదయం ప్రతినిధి):**



నీట్ పరీక్ష ప్రశ్నాపత్రాల లీకేజీని నిరసిస్తూ, అందుకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్,ప్రధాని నరేంద్ర మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ ఆధ్వర్యంలో పర్వతగిరి మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద నిర్వహించిన ధర్నాలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు విద్యార్థులపై జరిగిన దాడులు అక్రమ అరెస్టులు లాటి చార్జీలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైందన్నారు. పరీక్ష వ్యవస్థపై ప్రజల్లో ఏర్పడిన అనుమానాలను వెంటనే నివృత్తి చేయాలని డిమాండ్ చేశారు.నీట్ ప్రశ్నాపత్రం లీకేజీ వల్ల ఎంతో మంది విద్యార్థులు మరణించారని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని,కేంద్ర ప్రభుత్వం స్పందించకపోవడం సరైంది కాదన్నారు. విద్యార్థులపై దాడి చేసిన వారిపై కఠినచర్యలు తీసుకోవాలని కోరారు. దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ గాడి తప్పుతుందన్నారు.ప్రశ్నపత్రం లీక్ పై లక్షలాది మంది విద్యార్థులు ఆందోళన చేపడితే... మోడీ సర్కార్ లాఠీలు, రబ్బర్ బుల్లెట్లు, టియార్ గ్యాస్ ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండించారు.ఈ కార్యక్రమంలో జిల్లాకాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మాజీ జడ్పీటీసీ మెడిశెట్టి రాములు , మండల అధ్యక్షురాలు సావిత్రి,సర్పంచుల ఫోరం అధ్యక్షులు వెంకటేశ్వర రావు,చౌటపల్లి సొసైటీ చైర్మెన్ గొర్రె దేవేందర్,మాజీ జడ్పీటీసీ బానోత్ సింగులాల్, పర్వతగిరి సర్పంచ్ శంకర్,గ్రామ శాఖ అధ్యక్షులు రాంచందర్,నియోజకవర్గ,మండల,గ్రామ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు మహిళలు, తదితరులు.

## కరీంనగర్ |ఆదిలాబాద్ | నిజామాబాద్ - ఉమ్మడి జిల్లాల వార్తలు

# ఫార్మ్ పాండ్ల ద్వారా వర్షపు నీటిని నిల్వ చేసుకుని పొడి పరిస్థితులను ఎదుర్కోవాలి: కలెక్టర్

**పెద్దపల్లి ( కాల్వశ్రీరాంపూర్) జూలై-24 (వుదయం ప్రతినిధి)**

పెద్దపల్లి జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని, రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలను మాత్రమే సరఫరా చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సంబంధిత అధికారులు, కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. శుక్రవారం కాల్వ శ్రీరాంపూర్ మండలం కూనారం గ్రామంలో 128 ఎకరాల విస్తీర్ణంలో చేపట్టిన మెగా ఆయిల్‌పామ్ ప్లాంటేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం రైతు శ్రీ గీత్ల పవన్ కుమార్ రెడ్డి 17 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఆయిల్‌పామ్ తోటను పరిశీలించి, సాగు విధానాలు, మొక్కల నాణ్యత, రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలపై సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రైతులకు అందుతున్న ప్రోత్సాహకాలు, మొక్కల నాణ్యత, తిరుమల ఆయిల్‌కెమ్ ఫ్యాక్టరీ నిర్మాణం, భవిష్యత్తులో ఆయిల్‌పామ్ గెలల కొనుగోలు వంటి అంశాలపై సంబంధిత అధికారులను, కంపెనీ ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ ఫ్యాక్టరీ నిర్మాణ పనుల పురోగతిపై కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ బురారియాతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాక్టరీ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని, అక్టోబర్ నెలలో ఫ్యాక్టరీని ప్రారంభించి కార్యకలాపాలు చేపట్టే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు కంపెనీ ప్రతినిధులు వివరించారు. నిర్ణీత గడువులోగా పనులను పూర్తి చేసి రైతులకు సేవలు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. రైతులకు నాణ్యమైన ఆయిల్‌పామ్ మొక్కలే అధిక దిగుబడులకు, దీర్ఘకాలిక ఆదాయానికి పునాదిగా నిలుస్తాయని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. మొక్కల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకుండా ఉత్తమ నాణ్యత గల నాట్లను మాత్రమే రైతులకు సరఫరా చేయాలని కంపెనీ ప్రతినిధులను ఆదేశించారు. రైతుల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా నాణ్యత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో పొడి వాతావరణ పరిస్థితులు, వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్నందున రైతులు నీటి వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. VB-G RAM (G) పథకం కింద 100 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తున్న ఫార్మ్ పాండ్లను ఆయిల్‌పామ్ రైతులు తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. వర్షపు నీటిని ఫార్మ్ పాండ్లలో నిల్వ చేసుకుని అవసరమైన సమయంలో ఆయిల్‌పామ్ తోటలకు అందించడం ద్వారా పొడి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని వివరించారు.డ్రిప్ ఇరిగేషన్, మల్చింగ్, ఫార్మ్ పాండ్లు వంటి నీటి సంరక్షణ పద్ధతులను పాటిస్తూ ఆయిల్‌పామ్ సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. ఆయిల్ పామ్ తక్కువ నీటి వినియోగంతో దీర్ఘకాలికంగా స్థిరమైన ఆదాయాన్ని అందించే వాణిజ్య పంటగా అభివృద్ధి చెందుతోందని, జిల్లాలో అనుకూలమైన భూములు, నీటి వనరులు ఉన్న రైతులు ఈ పంట సాగు వైపు మొగ్గు చూపాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన మరియు పట్టు పరిశ్రమల అధికారి శ్రీ గడ్డం శ్యామ్ ప్రసాద్, తిరుమల ఆయిల్‌కెమ్ కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ మనీష్ బురారియా, సీఈఓ శ్రీ కేశు కల్యాణ్‌కర్, ఉద్యానవన అధికారి శ్రీ మహేష్, వ్యవసాయ అధికారి శ్రీమతి సంధ్య, కూనారం సర్పంచ్ శ్రీ రాజయ్య, జాఫర్‌ఖాన్‌పేట సర్పంచ్ శ్రీమతి యాదగిరి జ్యోత్స్న, కూనారం, జాఫర్‌ఖాన్‌పేట గ్రామాలకు చెందిన రైతులు, ఆయిల్‌పామ్ సాగుదారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం: కలెక్టర్



**మంచిర్యాల/రామకృష్ణాపూర్/ జూలై 24(వుదయం ప్రతినిధి)**

ప్రభుత్వ ఆదేశం ప్రకారం జిల్లాలో భూముల రీ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం చిన్న వెంకటాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మండల తహసిల్దార్ శ్రీనివాస్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూముల సర్వే, రీ సర్వే తో భూ సమస్యల పరిష్కారం సులభతరం అవుతుందని, భవిష్యత్తులో భూమి వివాదాలు లేకుండా రికార్డులు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. రికార్డులు, మోకా, పట్టాదారుల వివరాలు ఇతర అంశాలను పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామంలోని భూములకు సంబంధించి హద్దులు నిర్ధారించడం జరుగుతుందని, తద్వారా గ్రామానికి సంబంధించిన భూమి స్పష్టత వస్తుందని, ప్రభుత్వ భూములు సైతం నిర్ధారణ అవుతాయని తెలిపారు. పట్టా కలిగి ఉండి మోకాపై లేకపోవడం, మోకాపై ఉండి పట్టా కలిగి ఉండకపోవడం అంశాలపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వం భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తీసుకుంటామని తెలిపారు. సర్వే ప్రక్రియ సమగ్రంగా నిర్వహించి మ్యాపింగ్ చేయడం జరుగుతుందని, ఈ క్రమంలో భూ సమస్యలు తలెత్తినట్లయితే న్యాయపరమైన చర్యలకు సులభతరమవుతుందని, మ్యాపింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ చర్యలలో భాగంగా నిబంధనల ప్రకారం సంబంధిత వ్యక్తులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని, న్యాయపరంగా రావలసిన భూమి అందుతుందని తెలిపారు. భూములలో కబ్జాదారుల జాబితా తయారు చేయడం జరుగుతుందని, పట్టా భూముల సర్వే అనంతరం రికార్డులను సరి చూసి సర్వే నెంబర్ల ప్రకారం హద్దుల నిర్ధారణ జరుగుతుందని, పట్టాలో ఒక సర్వే నెంబరు, మోకాలో ఒక సర్వే నెంబరు అంశాలపై మ్యాపింగ్ ప్రకారం పకడ్బందీగా చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. మ్యాపింగ్ తయారు తర్వాత మార్పులు కష్టతరమని, భూములకు సంబంధించి స్పష్టమైన వివరాలు నమోదు చేసుకోవాలని తెలిపారు. సర్వేయర్లు, ప్రజల సహకారంతో సమస్యల పరిష్కారం వేగవంతం అవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుల ఆపద్బాంధవుడు..అండగా నిలిచే 'ఆధ్యుడు'

**రాజన్న సిరిసిల్ల, వేములవాడ జులై 24 {వుదయం ప్రతినిధి}**

**--నేడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా జన్మదినం**

**--జర్నలిస్టుల హక్కుల కోసం నిరంతర పోరాటం**

**--సమాజ సేవలో విశిష్ట ముద్ర--నాయకత్వకానికి ఆదర్శంగా నిలిచే నేతగా ప్రశంసలు**

పదవిని ప్రతిష్ఠగా కాకుండా బాధ్యతగా భావించినప్పుడు నాయకత్వానికి అసలైన అర్థం తెలుస్తుంది. జర్నలిస్టుల సమస్యను తన సమస్యగా స్వీకరించడం,ఆపదలో ఉన్న సహచరులకు ధైర్యంగా అండగా నిలవడం,సంఘ



బలోపేతం కోసం నిరంతరం శ్రమించడం, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకురావడం, సమాజ సేవలో ముందుండడం ఈ లక్షణాలన్నింటినీ తన వ్యక్తిత్వంలో మేళవించుకున్న గొప్ప నాయకుడు టీయూడబ్ల్యూజే రాష్ట్ర ఉపాధ్యక్షుడు సయ్యద్ లాయక్ పాషా. ఈ సందర్భంగా శనివారం ఆయన జన్మదినం పురస్కరించుకొని జిల్లా, రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు, యూనియన్ నాయకులు, ప్రజాప్రతినిధులు,సామాజికవేత్తలు,అభిమానులు ఆయనను హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్,ఆంధ్రప్రభ స్టాఫ్ రిపోర్టర్ అయిన లాయక్ పాషా ప్రస్తుతం తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే హెచ్-143) జాతీయ కౌన్సిల్ సభ్యుడు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జిల్లా అధ్యక్షుడు, జిల్లా అక్రిడిటేషన్ కమిటీ సభ్యుడు,వేములవాడ ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షుడిగా పలు కీలక బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నారు.జర్నలిస్టుల సంక్షేమమే ధ్యేయంజర్నలిస్టు కుటుంబానికి ఏ కష్టం వచ్చినా ముందుగా స్పందించడం లాయక్ పాషా ప్రత్యేకత. ముఖ్యంగా జర్నలిస్టులకు ప్రమాదాలు, అనారోగ్యం,ఆర్థిక ఇబ్బందులు,వృత్తిపరమైన సమస్యలు,ఏ పరిస్థితి ఎదురైనా సహచరులకు అండగా నిలుస్తూ వారి సమస్యల పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంలో ముందుంటారు. మీడియా అకాడమీ ద్వారా అందే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి జర్నలిస్టుకు చేరేలా స్వయంగా పర్యవేక్షించడం ఆయన సేవా నిబద్ధతకు నిదర్శనం.ఆపదలో భరోసా... కష్టకాలంలో చేయూతఇటీవల అకాల మరణం చెందిన టీవీ9 రిపోర్టర్ గారదాసు ప్రసాద్ కుటుంబానికి అవసరమైన పత్రాలను సిద్ధం






చేయించి సంక్షేమ ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకోవడం ఆయన మానవీయ దృక్పథాన్ని చాటింది.బాధలో ఉన్న కుటుంబానికి ధైర్యం చెప్పి అండగా నిలిచిన తీరు జర్నలిస్టు సమాజం ప్రశంసలను అందుకుంది. సంఘాన్ని బలోపేతం చేసిన సమన్వయకర్తజిల్లాలోని ప్రతి మండలానికి యూనియన్ కార్యకలాపాలను విస్తరించి సభ్యత్వ నమోదును విజయవంతంగా నిర్వహించారు.యువ జర్నలిస్టుల్లో సంఘ చైతన్యాన్ని పెంపొందిస్తూ,వేములవాడలో జిల్లా మహాసభను ఘనంగా నిర్వహించి మూడు జిల్లాల నాయకత్వాన్ని ఒకే వేదికపైకి తీసుకురావడం ఆయన సమర్థ నాయకత్వానికి నిదర్శనంగా నిలిచింది. ప్రజల పక్షాన కలం... సమాజం కోసం సేవప్రజా సమస్యలను కథనాల రూపంలో వెలుగులోకి తీసుకురావడమే కాకుండా వాటి పరిష్కారం కోసం అధికారులతో సమన్వయం చేస్తూ ప్రజలకు వారధిగా నిలుస్తున్నారు. పర్యావరణ పరిరక్షణ,చెట్ల పెంపకం,పరిశుభ్రత కార్యక్రమాలు,సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ సమాజానికి స్ఫూర్తిగా నిలుస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజా ప్రయోజనం ప్రజల అవసరాలే ప్రాధాన్యంగా భావిస్తూ వివిధ రాజకీయ పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులతో సమన్వయం చేసి అభివృద్ధి కార్యక్రమాలకు కృషి చేస్తున్నారు. విభేదాలకు అతీతంగా ప్రజా ప్రయోజనాల కోసం అందరినీ కలుపుకొని ముందుకు సాగే నాయకత్వం ఆయన ప్రత్యేకత.'ఆపదలో ఆదుకునే అన్న'గా చిరస్థాయి గుర్తింపు" సంఘం అంటే పదవి కాదు... సేవ" అనే భావనతో నిరంతరంశ్రమిస్తున్న లాయక్ పాషా జర్నలిస్టుల హక్కులు,గౌరవం, సంక్షేమం కోసం అంకితభావంతో పని చేస్తున్నారు.అందుకే సహచర పాత్రికేయులు ఆయనను ప్రేమగా "ఆపదలో ఆదుకునే లాయక్ భాయ్",అక్షర యోధుల ఆపద్బాంధవుడు ",జర్నలిస్టుల నాయకుడు"గా అభివర్ణిస్తుంటారు.వృత్తి విలువలను కాపాడుతూ సేవా స్ఫూర్తిని చాటుతూ యువతకు మార్గదర్శకుడిగా,సహచరులకు ధైర్యంగా అండగా నిలుస్తున్న లాయక్ పాషా మరెన్నో విజయ శిఖరాలు అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ప్రజాసేవను మరింత విస్తరించాలని జిల్లా,రాష్ట్రవ్యాప్తంగా పాత్రికేయులు, యూనియన్ నాయకులు, అభిమానులు హృదయపూర్వకంగా ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**ధర్మపురి జులై 24 (వుదయం ప్రతినిధి**

భారత్ రాష్ట్ర సమితి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు కేటీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేటీఆర్ ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని కోరుతూ అర్చకులు ప్రత్యేక అర్చనలు చేశారు. అనంతరం స్థానిక తెలంగాణ తల్లి విగ్రహం వద్ద పార్టీ శ్రేణులు భారీ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.అనంతరం స్థానిక ప్రభుత్వ వైద్యశాలను సందర్శించిన బిఆర్ఎస్ నాయకులు, అక్కడ చికిత్స పొందుతున్న బాలింతలకు, అనారోగ్య బాధితులకు పండ్లను పంపిణీ చేశారు. పేద ప్రజలకు నిరంతరం సేవ చేయడమే కేటీఆర్ ఆశయమని ఈ సందర్భంగా పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసిఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ (మండల కన్వీనర్) అయ్యోరి రాజేష్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ సంగి సత్తెమ్మ, పట్టణ కన్వీనర్ బండారి రంజిత్ సీనియర్ నాయకులు చిలువేరి శ్యామ్ సుందర్, ఒడ్నాల మల్లేశం, సంగి శేఖర్, పెరుమాండ్ల ఎల్లాగౌడ్, చిర్నెని నర్సయ్య, చుక్క రవి, బండారి అశోక్, బాకి శేఖర్, తరాల కార్తీక్, గుర్రాల సుధాకర్, స్తంభంకాడి మహేష్, ఎండీ షమిమా, నక్క రాజేందర్, మామిడి శ్రీనివాస్, చీపిరిశెట్టి రాజన్న, ఎండీ ఇక్రమ్, ముత్తినేని లకన్, చల్ల రవి, ఎండీ ఇసాక్, అనందాసు శ్రీనివాస్, కాశెట్టి విజయ్, అక్కనపెల్లి సురేందర్, సిర్ప బద్రీనాథ్, ఎండీ అలీ, మామిడి శివసాయి, దేవరకొండ సురేష్, కాళ్ల జగన్, గొల్ల మల్లేష్, కళ్లెం రిషిరెడ్డి, మూటపెల్లి లడ్డు, మొలుగూరి ప్రశాంత్, నూనె సాయి, అంబటి లక్ష్మణ్, మూటపెల్లి రాహుల్, సాక సాయి కమల్, అనంతుల దీపక్, చల్ల మున్నా, బండారి లడ్డు తదితరులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## మొక్కలు నాటిన కలెక్టర్ హరిత



**ఆసిఫాబాద్ (వుదయం ప్రతినిధి)**

జిల్లా కేంద్రంలోని మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల బాలుర పాఠశాలను జిల్లా కలెక్టర్ కె. హరిత శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. అనంతరం వంటశాలను తనిఖీచేసి ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం నాణ్యమైన, పౌష్టికాహారం అందించాలని ఆదేశించారు. పాఠశాల ఆవరణలో నిర్వహించిన వన మహోత్సవంలో పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, పాఠశాలలో మౌలిక వసతులను మెరుగుపర్చాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిఆర్డిఓ దత్తారావు, ఎంపీడీవో శ్రీనివాస్, ప్రిన్సిపాల్ శ్వేత,ఉపాధ్యాయులు, వసతి గృహ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను కలిసిన డాక్టర్ ఎం.శ్రీనివాస్



**కామారెడ్డి, జూలై 24 (వుదయం ప్రతినిధి):**

జిల్లా వైద్య ఆరోగ్య సేవల సమన్వయ కర్త, బాన్సువాడ ఏరియా ఆసుపత్రి, మాతా– శిశు ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న డాక్టర్ ఎం. శ్రీనివాస్ జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ని శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎం. శ్రీనివాస్ జిల్లా కలెక్టర్‌కు పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.
జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగంతో సమన్వయంతో పని చేస్తామని తెలిపారు.

## ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి అదనపు కలెక్టర్ భుజంగరావు



**నిజామాబాద్, జూలై 24 :**

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో రైతులు నీటి వినియోగం తక్కువగా ఉండే ఆరుతడి పంటల సాగుపై దృష్టి సారించేలా అవగాహన కల్పిస్తున్నామని అదనపు కలెక్టర్ వి.భుజంగరావు అన్నారు. పంటల మార్పిడి విధానం ద్వారా సమకూరే ప్రయోజనాల గురించి వివరిస్తూ, రైతులు ముందుకు వచ్చేలా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. హైదరాబాద్ నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు శుక్రవారం ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, విద్య, గ్రామీణ అభివృద్ధి, వ్యవసాయ తదితర శాఖల అధికారులతో విద్యార్థులకు ఏకరూప దుస్తుల పంపిణీ, పంటల సాగు, సీజనల్ పరిస్థితులపై సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు 2 జతల ఏకరూప దుస్తులు త్వరగా అందించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

# ప్రత్యామ్నాయ పంటల సాగును ఉద్యమంలా చేపట్టాలి...

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు**

**జూలై 27 నుంచి 29 వరకు రైతు వేదికల్లో ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను విజయవంతం చేయాలి...**

**ప్రతి విద్యార్థికి ఆగస్టు 30 నాటికి రెండు జతల పాఠశాల యూనిఫాంలు అందించాలి...**

**నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ పంటలపై రైతులకు విస్తృత అవగాహన కల్పించాలి...**

**జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి...**

**జగిత్యాల జులై 24 (వుదయం ప్రతినిధి)**

రాష్ట్రంలో నెలకొన్న సూపర్ ఎల్‌నినో పరిస్థితులను అవకాశంగా మలుచుకొని రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు విస్తృతంగా మళ్లించాలని అదే సమయంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు యూనిఫాం లను నిర్ణీత గడువులో నాణ్యతతో అందించేలా జిల్లా యంత్రాంగం ప్రత్యేక కార్యాచరణతో పనిచేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు జిల్లా కలెక్టర్లను ఆదేశించారు శుక్రవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దాన కిశోర్ సెర్ప్ సీఈవో దివ్య, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ తో కలిసి పాఠశాల యూనిఫాం ల కుట్టు పనుల పురోగతి సీజనల్ పరిస్థితులు ప్రత్యామ్నాయ పంటల ప్రోత్సాహంపై జిల్లా కలెక్టర్లతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వానికి పంటల వైవిధ్యీకరణ అత్యంత ముఖ్యమైన అజెండా అని అన్నారు గత ఏడాది ఇదే తేదీ నాటికి రాష్ట్రంలో సుమారు 52 లక్షల ఎకరాల్లో వరి సాగు జరిగిందని ఈ ఏడాది ఇప్పటివరకు కేవలం 14 లక్షల ఎకరాల్లో మాత్రమే వరి విత్తనం పూర్తైందని తెలిపారు. రాష్ట్రంలో మొత్తం 1.39 కోట్ల ఎకరాల్లో సాగు జరగాల్సి ఉండగా ఇప్పటివరకు సగం విస్తీర్ణంలో




మాత్రమే సాగు పూర్తైందని మిగిలిన భూముల్లో సాధ్యమైనంత వరకు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. సంక్షోభ పరిస్థితులను అవకాశంగా మలుచుకుని భూములను బీడుగా వదిలిపెట్టకుండా రైతులను ప్రత్యామ్నాయ పంటల సాగు వైపు ప్రోత్సహించాలని సూచించారు. జూలై 27 నుంచి 29 వరకు రాష్ట్ర వ్యాప్తంగా రైతు వేదికల్లో నిర్వహించే ప్రత్యామ్నాయ పంటల విత్తన మేళాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పంటల వైవిధ్యీకరణలో అత్యుత్తమ ఫలితాలు సాధించిన జిల్లాలను ప్రభుత్వం అభినందిస్తుందని వారు అమలు చేసిన కార్యాచరణను ఇతర జిల్లా ల్లో కూడా అమలు చేస్తామని తెలిపారు కంది పెసర మినుములు ఇతర పప్పుధాన్యాలు అలసందలు పొద్దుతిరుగుడు కూరగాయలు చిరుధాన్యాలు వంటి పంటలను పెద్దఎత్తున ప్రోత్సహించాలని సూచించారు. ఇప్పటి వరకు వరి సాగు జరగని సుమారు 38 లక్షల ఎకరాల్లో అధిక భాగాన్ని ప్రత్యామ్నాయ పంటల కిందకు తీసుకురావాలని భూగర్భ జలాలు క్రమంగా తగ్గుతున్నందున బోరు నీటిపై ఆధారపడిన వరి సాగును నిరుత్సాహపరచాలని ఆదేశించారు. ఆగస్టు 30 నాటికి ప్రతి విద్యార్థికి రెండు జతల యూనిఫాంలు అందేలా పకడ్బందీ ప్రణాళికతో పని చేయాలని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సూచించారు. పాఠశాల యూనిఫాంల సరఫరా ప్రభుత్వానికి అత్యంత ప్రాథమిక బాధ్యత అని పేర్కొంటూ నిర్ణీత గడువులో ఈ ప్రక్రియ పూర్తి కావాలన్నారు. వస్త్రాల సరఫరా వస్త్రాల కటింగ్ మహిళా స్వయం సహాయక సంఘాల సభ్యుల ద్వారా కుట్టు పనులు యూనిఫాంల నాణ్యత తదితర ప్రతి దశను జిల్లా మండల స్థాయిలో నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి ఎలాంటి జాప్యం లేకుండా యూనిఫాంలను విద్యార్థులకు అందించాలని సూచించారు.అనంతరం పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిశోర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాసంస్థల విద్యార్థులందరికీ ఆగస్టు 30 నాటికి 2 జత యూనిఫాం తప్పనిసరిగా అందించాలని తెలిపారు. జిల్లాస్థాయిలో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని సూచించారు. యూనిఫాంల నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ పడకూడదని డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్లు కుట్టు పనులను ప్రతి రోజూపర్యవేక్షించాలని యూనిఫాంల వస్త్రాల కటింగ్ ప్రక్రియ ను వెంటనే ప్రారంభించాలని ఆదేశించారు అనంతరం వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్మాట్లాడుతూసూపర్ ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రం లోని జలాశయాల్లో నీటి నిల్వలు గణనీయంగా తగ్గాయని దాదాపు 40 శాతం వర్షపాతం లోటు నమోదైందని భూగర్భ జలాలు కూడా తగ్గుముఖం పట్టాయని తెలిపారు.

## జాతీయ రహదారుల విషయమై కేంద్ర మంత్రి నితిన్ గడ్కరి తో చర్చించిన సిర్పూర్ శాసనసభ్యులు డా. పాల్వాయి హరీష్‌బాబు



**కాగజ్ నగర్ (వుదయం ప్రతినిధి)**

న్యూ ఢిల్లీ కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ని వారి అధికారిక నివాసంలో కలిసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు.ఈ సందర్భంగా హైదరాబాద్ నుంచి నాగపూర్ వరకు కొత్త గ్రీన్ ఫీల్డ్ ఆక్సిస్ కంట్రోల్డ్ జాతీయ రహదారిని నిర్మించాలని కోరారు. అలాగే చాలా కాలంగా పెండింగ్లో ఉన్న బెల్లంపల్లి – గడ్చిరోలి జాతీయ రహదారి నిర్మాణం కూడా చాలా అవసరమని తెలియజేశారు. గడ్చిరోలి జిల్లాలో ఐరన్ ఓర్ గనులు పెద్ద ఎత్తున మొదలయ్యాయని, అక్కడి నుంచి హైదరాబాద్ వరకు ఈ ముడి ఇనుమును చేరవేయడంలో ఈ రహదారి కీలక పాత్ర పోషిస్తుందని తెలియజేశారు.సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి కేంద్ర రవాణా శాఖ అధికారులతో చర్చించి తగు నిర్ణయాలు తీసుకుంటామని హామీనిచ్చారు.

# మహబూబ్‌నగర్ | మెదక్ - ఉమ్మడి జిల్లాల వార్తలు



## ఎస్సీలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేయాలి

- జిల్లా కలెక్టర్‌కు బీజేపీ ఎస్సీ మోర్చా వినతి

**సంగారెడ్డి:వుదయం:**

తెలంగాణ రాష్ట్రంలో రాబోయే ఎన్నికల్లో ఎస్సీ అభ్యర్థులకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసేలా రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని కోరుతూ బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు క్రాంతి కిరణ్ సూచనల మేరకు జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు చంటి ప్రభు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంటి ప్రభు మాట్లాడుతూ, 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ జనాభా ఆధారంగా రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసిందని, ప్రస్తుతం కూడా అదే విధానాన్ని కొనసాగించడం ఎస్సీ సమాజానికి అన్యాయం చేయడమేనని అన్నారు. ఎస్సీలకు వారి జనాభా నిష్పత్తికి అనుగుణంగా రాజకీయ ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.భారత రాజ్యాంగం సామాజిక న్యాయం, సమానత్వం, బలహీన వర్గాల సాధికారతకు ప్రాధాన్యత ఇస్తుందని గుర్తు చేస్తూ, ఉద్యోగాలు, విద్యా రంగాల్లో ఎస్సీలకు అమలు చేస్తున్న రిజర్వేషన్లకు అనుగుణంగా రాజకీయ రంగంలోనూ 15 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. దీనివల్ల దళితుల సమస్యలు ప్రజాప్రతినిధుల ద్వారా ప్రభుత్వ దృష్టికి మరింత సమర్థవంతంగా చేరుతాయని తెలిపారు.తెలంగాణలో రాబోయే అన్ని ఎన్నికల్లో ఎస్సీలకు 15 శాతం రాజకీయ రిజర్వేషన్లు అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేయాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి అశ్వంత్, బీజేపీ సంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు ఎల్లయ్య, న్యాయవాదులు చంటి దేవిక, కలాలి వినోద్ కుమార్, శివ తదితరులు పాల్గొన్నారు.

## గురుకులాల్లో మెస్ కమిటీల సమక్షంలోనే సరుకుల పంపిణీ జరగాలి



- జిల్లా కలెక్టర్ కె. హైమావతి ఆదేశం
- కోహెడ సాంఘిక సంక్షేమ గురుకులంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ
- విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం పరిశీలన.. నాణ్యతపై ఆరా

**సిద్దిపేట, జులై 24 (వుదయం బ్యూరో):**

జిల్లాలోని అన్ని గురుకుల విద్యాలయాల్లో విద్యార్థులతో వెంటనే 'మెస్ కమిటీలు' ఏర్పాటు చేసి, వారి సమక్షంలోనే వంట సరుకులను పారదర్శకంగా పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి ప్రిన్సిపాల్‌లను ఆదేశించారు. శుక్రవారం కోహెడ మండలంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాల మరియు జూనియర్ కళాశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. క్షేత్ర స్థాయిలో మధ్యాహ్న భోజన ప్రక్రియను, వంటశాలను ఆమె సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలో వండిన అన్నం, క్యాబేజీ కూర, పప్పు, రసం, పెరుగుల నాణ్యతను కలెక్టర్ స్వయంగా తనిఖీ చేశారు. భోజనం రుచికరంగా ఉందా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ —— ప్రభుత్వం నిర్దేశించిన *కామన్ డైట్ మెనూను తప్పనిసరిగా పాటించాలని*, వండిన ప్రతి వంటకం విద్యార్థులందరికీ సరిపోయేలా నాణ్యతతో తయారవుతుందో లేదో ప్రిన్సిపాళ్లు నిరంతరం పర్యవేక్షించాలని స్పష్టం చేశారు. పరిశీలనలో భాగంగా పాఠశాల స్టాక్ రిజిస్టర్‌ను తనిఖీ చేయగా, సరుకుల వివరాలు సరిగ్గా నమోదు చేయకపోవడంపై కలెక్టర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జూనియర్ అసిస్టెంట్‌లు, ఉపాధ్యాయులు, వంట సిబ్బంది ఇష్టానుసారంగా వ్యవహరిస్తే సహించేది లేదని హెచ్చరించారు.

ప్రతిరోజు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం స్నాక్స్, రాత్రి భోజనానికి సంబంధించిన సరుకులను పక్కా కొలతలతో అందించినప్పుడే రిజిస్టర్‌లో నమోదు చేయాలన్నారు. స్టాక్ రికార్డులు సరిగ్గా రాయకపోవడంపై తక్షణమే విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని జిల్లా సంక్షేమ అధికారి ని ఫోన్ ద్వారా ఆదేశించారు. ఇకపై గురుకులాల్లో విద్యార్థులతో వేసిన మెస్ కమిటీల ముందే సరుకుల పంపిణీ జరగాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

## విద్యయే భవిష్యత్తుకు పునాది



- ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదవాలి
- పెద్దముద్దునూరులో నూతన ఎంపీపీఎస్ పాఠశాల ప్రారంభించిన ఎమ్మెల్యే, చిన్న జీయర్ స్వామి

**నాగర్ కర్నూల్, జులై 24 (వుదయం ప్రతినిధి) :**

నాగర్ కర్నూల్ మండలం పెద్దముద్దునూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన ఎంపీపీఎస్ పాఠశాలను శుక్రవారం ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. కూచుకుళ్ల రాజేష్ రెడ్డి, త్రిదండి చిన్న జీయర్ స్వామి కలిసి రిబ్బన్ కట్ చేసి పాఠశాలను ప్రారంభించారు. చిన్న జీయర్ స్వామి పాఠశాల ప్రారంభించిన అనంతరం విద్యార్థులకు ఆశీర్వచనాలు అందించారు. "విద్యయే భవిష్యత్తుకు పునాది. ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలతో చదవాలి" అని సూచించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ విద్యా రంగం అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని, కొత్త భవనాలతో పాటు కంప్యూటర్, ల్యాబ్ సౌకర్యాలు కూడా కల్పిస్తామని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మునిసిపల్ చైర్మన్ సునేంద్ర, కౌన్సిలర్లు, మండల అధ్యక్షులు, నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని పాఠశాల ప్రారంభాన్ని ఆనందంగా జరుపుకున్నారు.



## ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ ప్రైమరీ తరగతులను సమర్థవంతంగా నిర్వహించాలి



- 5 ఏళ్లు నిండిన ప్రతి చిన్నారిని స్కూల్లో చేర్పించాలి
- జిల్లా కలెక్టర్ హేమంత్ కేశవ్ పాటిల్
- ప్రైవేటు కు దీటుగా ప్రభుత్వ విద్య
- ఎమ్మెల్సీ కూచకుళ్ళ దామోదర్ రెడ్డి
- ప్రీ ప్రైమరీ నుంచే నాణ్యమైన ఆంగ్ల మాధ్యమ విద్య

**నాగర్ కర్నూల్, జులై 24 (వుదయం ప్రతినిధి) :**

ప్రభుత్వ పాఠశాలల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన ప్రీ ప్రైమరీ తరగతులను అత్యంత సమర్థవంతంగా నిర్వహిస్తూ చిన్నారులకు నాణ్యమైన విద్య అందించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి ఉపాధ్యాయులను ఆదేశించారు.

విద్యార్థుల భవిష్యత్తుకు ప్రీ ప్రైమరీ విద్యే బలమైన పునాది అని, ఈ దశలోనే పిల్లల్లో నేర్చుకునే ఆసక్తిని పెంపొందించేలా బోధన సాగాలని సూచించారు.

శుక్రవారం నాగర్‌కర్నూల్ మండలం తూడుకుర్తి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్, ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి సందర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఏర్పాటు చేసిన ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించారు. తరగతి గదుల్లో విద్యా వాతావరణం, ఆట వస్తువులు, బోధనా సామగ్రి, విద్యార్థుల హాజరు, బోధనా విధానాన్ని కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

అనంతరం ఉపాధ్యాయులతో మాట్లాడి విద్యార్థుల నమోదు, తరగతుల నిర్వహణ, తల్లిదండ్రులతో సమన్వయం తదితర అంశాలపై ఆరా తీశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామంలో 5 సంవత్సరాలు నిండిన ప్రతి చిన్నారిని తప్పనిసరిగా ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలన్నారు. ప్రీ ప్రైమరీ ద్వారా చిన్నారుల్లో భాషా నైపుణ్యాలు, ఆలోచనా సామర్థ్యం, సృజనాత్మకత పెంపొందుతాయని తెలిపారు.

అందువల్ల ప్రీ ప్రైమరీ తరగతులను పూర్తిస్థాయిలో ఆంగ్ల మాధ్యమంలో నిర్వహిస్తూ, పిల్లలకు ఆటలు, పాటలు, కథలు, చిత్రాలు, కార్యకలాపాల ఆధారిత బోధన అందించాలని ఉపాధ్యాయులకు సూచించారు.ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలు, నాణ్యమైన బోధనపై తల్లిదండ్రుల్లో అవగాహన కల్పించాలని,ప్రభుత్వ విద్యపై విశ్వాసం పెంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు బాధ్యతతో పనిచేయాలని కోరారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి మాట్లాడుతూ, ప్రైవేటు పాఠశాలలపై ఉన్న ఆకర్షణతో తల్లిదండ్రులు అప్పులు చేసి పిల్లలను పంపుతున్నారని, ఈ పరిస్థితిని గుర్తించిన సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల్లోనే ఆంగ్ల మాధ్యమ ప్రీ ప్రైమరీ తరగతులను ప్రారంభించారని తెలిపారు.

తూడుకుర్తి గ్రామం నుంచి ఒక్క విద్యార్థి కూడా ప్రైవేటు స్కూల్‌కు వెళ్లకుండా అధికారులు, ఉపాధ్యాయులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.అనంతరంATC కేంద్ర స్థల పరిశీలన అనంతరం నాగర్‌కర్నూల్ నియోజకవర్గానికి రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా మంజూరు చేసిన ATC కేంద్రం ఏర్పాటుకు అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కలెక్టర్, ఎమ్మెల్సీ రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలించారు. కేంద్ర నిర్మాణానికి అనువైన స్థలం, రవాణా సౌకర్యాలు, మౌలిక వసతులపై సమీక్షించారు. స్థల ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేసి కేంద్ర ఏర్పాటు చర్యలు వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ ఆర్డీఓ అర్చన, తహసీల్దార్ తబితా రాణి, విద్యా, రెవెన్యూ శాఖల అధికారులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ-సర్వేను పారదర్శకంగా చేపట్టాలి

**వనపర్తి, జులై 24 (వుదయం ప్రతినిధి):**

భూముల రీసర్వే ప్రక్రియను పారదర్శకంగా, పక్కాగా నిర్వహించాలి - అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ఎల్నినో ప్రభావంపై రైతులకు అవగాహన - ప్రత్యామ్నాయ పంటల సాగుకు సూచనలుమల్హపూర్ మండలంలోని ల్యాండ్ రీసర్వే (Land Re survey) పైలట్ ప్రాజెక్ట్ గ్రామమైన మల్హపూర్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రత్యేక గ్రామసభకు అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వినోద్ కుమార్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, మల్హపూర్ గ్రామాన్ని ల్యాండ్ రీసర్వే పైలట్ ప్రాజెక్ట్‌గా ఎంపిక చేయడం ప్రత్యేక అవకాశమని అన్నారు. భూముల రికార్డులను సమగ్రంగా, పారదర్శకంగా నవీకరించడం, భూ సరిహద్దు వివాదాలను పరిష్కరించడం, డిజిటల్ భూ సర్వే ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయడం ఈ ప్రాజెక్టు ప్రధాన లక్ష్యమని తెలిపారు. ల్యాండ్ రీసర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకతతో నిర్వహించాలని, రైతులు తమ భూముల సరిహద్దుల నిర్ధారణలో రెవెన్యూ, సర్వే సిబ్బందికి పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామస్తులకు ఎలాంటి సందేహాలు ఉన్నా సంబంధిత అధికారులను సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు. అనంతరం ఎల్నినో ప్రభావంపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతూ, రాబోయే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు ముందస్తు ప్రణాళికతో సాగు చేపట్టాలని సూచించారు. తక్కువ నీటితో పండే ప్రత్యామ్నాయ పంటలు, స్వల్పకాలిక పంట రకాలను ఎంపిక చేసుకోవాలని, బిందు సేద్యం



(మైక్రో ఇరిగేషన్) వంటి నీటి పొదుపు పద్ధతులను అనుసరించాలని తెలిపారు. ఉద్యానవన పంటల సాగులో నేల తేమను కాపాడుకునే చర్యలు చేపట్టడంతో పాటు, దిగుబడి తగ్గకుండా శాస్త్రీయ పద్ధతులను పాటించాలని రైతులకు సూచించారు. ఎల్‌నినో ప్రభావానికి సంబంధించిన అన్ని జాగ్రత్తలు, సాంకేతిక సూచనలను క్షేత్రస్థాయిలో రైతులకు నిరంతరం అందిస్తూ అందుబాటులో ఉండాలని మండల స్థాయి అధికారులు, వ్యవసాయ అధికారులు (ఏఓలు), ఉద్యానవన అధికారులు మరియు పంచాయతీ సిబ్బందిని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, గ్రామ పంచాయతీ సిబ్బంది, రైతులు మరియు గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యాక్షేత్రం హోరెత్తింది!

- నీట్ దగాపై విద్యార్థి లోకం సమరభేరి.. లీకేజీల కేంద్రంపై కదనరంగంలోకి ఎన్ఎస్‌యూఐ
- కేంద్ర విద్యాశాఖమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే దిగిపోవాలి: ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ ధ్వజం
- విద్యార్థి పోరాటానికి వెన్నుదన్నుగా నిలిచిన వామపక్ష ఐక్యవేదిక

**గద్వాల, జులై 24 (వుదయం బ్యూరో):**

దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల కలల్ని చిదిమేస్తున్న నీట్ కుంభకోణాలు, నిరంతరం జరుగుతున్న ప్రశ్నాపత్రాల లీకేజీల దగాపై విద్యార్థి లోకం కదనరంగంలోకి దూకింది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న రక్తం పంచుకున్న బిడ్డలపై ఢిల్లీ వేదికగా కేంద్ర ప్రభుత్వం సాగించిన రక్తాకార దమనకాండను నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు శుక్రవారం (జూలై 24) తెలంగాణవ్యాప్తంగా విద్యాసంస్థల బంద్ ప్రశంసనీయ రీతిలో జయప్రదమైంది. బడులు, గురుకులాలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలు స్వచ్ఛందంగా మూతపడటంతో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ పూర్తిగా స్తంభించిపోయింది.

**లాఠీలతో విద్యార్థుల గొంతు నొక్కలేరు!**

ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు వెంకటేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. 'దేశ భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన విద్యార్థుల జీవితాలతో కేంద్ర ప్రభుత్వం చెలగాటమాడుతోంది. వరుస పేపర్ లీకేజీలతో లక్షలాది కుటుంబాల ఆశలను అడియాసలు చేశారు. తమ రాజ్యాంగబద్ధమైన హక్కుల కోసం వీధిలోకి వచ్చిన విద్యార్థులపై లాఠీలతో విరుచుకుపడటం ప్రజాస్వామ్యానికి మచ్చ. లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ గళమెత్తిన రీతిలోనే... తెలంగాణ మట్టి సాక్షిగా విద్యార్థి లోకం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ఐక్యంగా నిలబడి ఈ కేంద్ర ప్రభుత్వ మొండివైఖరికి చరమగీతం పాడటానికి సిద్ధమయ్యారు" అని హెచ్చరించారు. కేంద్రం ముందు ఉంచిన 'ప్రజా డిమాండ్లు': విద్యాశాఖ



మంత్రి రాజీనామా: నీట్ కుంభకోణానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే పదవికి రాజీనామా చేయాలి. సుప్రీంకోర్టు పర్యవేక్షణలో విచారణ నీట్ -2026 లీకేజీల వెనుక ఉన్న బడా తిమింగలాలను బయటకు తీసేందుకు సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో సమగ్ర విచారణ జరిపించాలి. ఎన్‌టీఏ రద్దు: విద్యార్థుల నమ్మకాన్ని గొంతుకోసిన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీని వెంటనే రద్దు చేసి, పారదర్శకమైన పరీక్షా విధానాన్ని పునరుద్ధరించాలి. ఖాతరు చేయని అధికారులపై చర్యలు: ఢిల్లీలో విద్యార్థులపై క్రూరంగా లాఠీఛార్జ్ చేసిన పోలీసు అధికారులను సస్పెండ్ చేయాలి. ఆత్మహత్యల బాధిత కుటుంబాలకు పరిహారం: మానసిక నైరాశ్యంతో ప్రాణాలు కోల్పోయిన నీట్ అభ్యర్థుల కుటుంబాలకు తక్షణమే ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలి.పార్లమెంట్‌లో ప్రత్యేక చర్చ: నీట్ బాధితుల భవిష్యత్తుపై పార్లమెంట్‌లో ప్రత్యేకంగా చర్చించి శాశ్వత తీర్మానం చేయాలి. చదువుకునే వయసులో విద్యార్థులను రోడ్డుపైకి నెట్టిన ఘనత ఈ కేంద్ర ప్రభుత్వానిదే. లాఠీ దెబ్బలకు బెదిరేది లేదు.. నీట్ బాధితులకు న్యాయం జరిగే వరకు ఈ ఐక్య పోరాటం ఆగదు!"వెంకటేష్, ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు ఈ దిగ్బంధన కార్యక్రమంలో విద్యాసంస్థల మూసివేతను పర్యవేక్షించిన విద్యార్థి నేతల్లో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షుడు హాలీమ్ పాషా, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్, యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి రంగస్వామి, పిడిఎస్‌యు నాయకుడు హరీష్, ఎన్ఎస్‌యూఐ ప్రతినిధులు ప్రకాష్ యోనా, వీరేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పంచాయతీ కార్యదర్శి రాములుకు వీడ్కోలు సమావేశం

**తాండూర్, జులై 24 వుదయం ప్రతినిధి:**

జినుగుర్తి గ్రామ పంచాయతీ కార్యదర్శిగా సేవలందించిన రాములు గిర్మాపూర్ గ్రామానికి బదిలీ అయిన సందర్భంగా శుక్రవారం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ శరన్ స్వామి ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు .ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న కార్యదర్శి రాములును శాలువా, పూలమాలలతో గ్రామ సర్పంచ్ శరన్ స్వామి,ఈ కార్యక్రమంలో సర్పంచ్ శరన్ స్వామి మాట్లాడుతూ... గ్రామ అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి రాములు అందించిన సేవలు అభినందనీయమని కొనియాడారు. ప్రజలకు, పాలకవర్గానికి అందుబాటులో ఉంటూ గ్రామంలో అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేశారని తెలిపారు. నూతనంగా గిర్మాపూర్ గ్రామానికి వెళ్తున్న ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.సన్మాన గ్రహీత, పంచాయతీ కార్యదర్శి రాములు



మాట్లాడుతూ... జినుగుర్తి గ్రామంలో పనిచేయడం తనకు ఎంతో తృప్తినిచ్చిందని, గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు అందించిన సహకారం మరువలేనిదని భావోద్వేగానికి లోనయ్యారు. తనపై చూపిన అభిమానానికి ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, పంచాయతీ సిబ్బంది, గ్రామ పెద్దలు , గ్రామస్తులు పాల్గొన్నారు.

## కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

- విద్యార్థులపై కేసులు ఎత్తేయాలని ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్ డిమాండ్

**నాగర్ కర్నూల్, జులై 24 (వుదయం ప్రతినిధి) :**

నీట్ పేపర్ లీకేజీ, విద్యార్థులపై పోలీసు దమనకాండను ఖండిస్తూ శుక్రవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి, యువజన సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎం తారా సింగ్ మాట్లాడుతూ, నీట్ ప్రశ్నా పత్రం లీక్ కావడంతో 20 మందికి పైగా విద్యార్థులు మరణించారని, దీనికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

ఢిల్లీలో "మార్చ్ టు పార్లమెంట్" కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు కేంద్ర



ప్రభుత్వం లాఠీచార్జి, టియర్ గ్యాస్, అరెస్టులకు పాల్పడిందని ఆరోపించారు. నిరాహార దీక్ష చేస్తున్న విద్యార్థి నాయకులపై కూడా దాడులు చేయడం అమానవీయమని మండిపడ్డారు. విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని కోరారు.డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నాగపూర్ మధు, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రేమ్ కుమార్ మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం విద్యను కార్పొరేట్లకు అప్పగించే కుట్రలో భాగంగానే పేపర్ లీకేజీలు జరుగుతున్నాయని ఆరోపించారు. ఫాసిస్టు నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను అణచివేయలేమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వంశీ, శివ, శివప్రసాద్, అరుణ్, రామకృష్ణ, హైమద్, వాసు, శివ, యశ్వంత్, శ్రీశైలం, రాకేష్, డివైఎఫ్ఐ నాయకులు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.



## విశ్వకర్మ సంఘం బలోపేతానికి జిల్లా వ్యాప్తంగా నూతన కమిటీల ఏర్పాటు

**నారాయణపేట టౌన్, జూలై 24(వుదయం ప్రతినిధి):**

నారాయణపేట జిల్లా కేంద్రానికి సమీపంలోని మోనప్ప గుట్టపై శ్రీ మోనేశ్వర స్వామి ఆలయం వద్ద విశ్వకర్మ సంఘం ముఖ్య నాయకుల సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యాప్తంగా విశ్వకర్మ సమాజాన్ని మరింత బలోపేతం చేయడం, గ్రామాలు, పట్టణ స్థాయిలో సంఘాన్ని విస్తరించడం, యువతను సంఘ కార్యక్రమాల్లో భాగస్వామ్యం చేయడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం, సమాజ సమస్యలను ఐక్యంగా పరిష్కరించుకోవడం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు.విశ్వకర్మ సమాజానికి అధికారిక గుర్తింపు కల్పించడం, విశ్వకర్మ మ్యూజియం ఏర్పాటు, సంప్రదాయ వృత్తుల పరిరక్షణకు అధికారిక సర్వే నిర్వహించడం, ప్రభుత్వ నామినేటెడ్ పదవుల్లో విశ్వకర్మలకు ప్రాతినిధ్యం కల్పించడం, ఆర్థికంగా వెనుకబడిన విశ్వకర్మ కుటుంబాలకు ప్రత్యేక సహాయ కార్యక్రమాలు అమలు చేయడం, వివాహ పరిచయ వేదిక కార్యక్రమాలు వంటి పలు అంశాలకు జిల్లా స్థాయిలో సంపూర్ణ మద్దతు ప్రకటించారు.త్వరలో జిల్లా స్థాయిలో నూతన విశ్వకర్మ సంఘం కమిటీలను ఏర్పాటు చేయాలని సమావేశంలో నిర్ణయించారు. జిల్లా పరిధిలోని ప్రతి గ్రామం, పట్టణం నుంచి కనీసం 10 మంది సభ్యులతో ఒక గ్రూపును ఏర్పాటు చేసి, సభ్యుల పేర్లు, గ్రామం, ఫోన్ నంబర్, పూర్తి చిరునామా వివరాలను సిద్ధంగా ఉంచాలని పిలుపునిచ్చారు. సంఘం కోసం చిత్తశుద్ధితో, యువతకు నాయకత్వ అవకాశాలు కల్పించడం, మహిళా భాగస్వామ్యాన్ని పెంపొందించడం, విద్యార్థులకు విద్యా ప్రోత్సాహం, యువతకు నైపుణ్యాభివృద్ధి, స్వయం ఉపాధి అవకాశాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన, సామాజిక సేవా కార్యక్రమాల నిర్వహణ, విశ్వకర్మ సంప్రదాయ వృత్తుల అభివృద్ధి, పరస్పర సహకారం, ఆత్మీయత పరిస్థితుల్లో సభ్యులకు అండగా నిలిచే విధంగా సంఘాన్ని బలోపేతం చేయాలని నిర్ణయించారు. జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణంలో విశ్వకర్మ సంఘాలను ఏర్పాటు చేసి, సమాజంలోని ప్రతి కుటుంబాన్ని సంఘంతో అనుసంధానం చేయాలని, అందరూ ఐక్యంగా ముందుకు వచ్చి బలమైన జిల్లా స్థాయి విశ్వకర్మ సంఘం నిర్మాణానికి సహకరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రొఫెసర్ లక్ష్మణ చారి, రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి నాగేంద్ర చారి, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు వెంకయ్య చారి, రాజప్ప చారి, శరణప్ప చారి, రామచంద్ర చారి, మోహన్ రాజ్ చారి, సంఘ జిల్లా ముఖ్య నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## గ్రామసభలో అభివృద్ధి పనులపై ఆరా

**మెదక్ జిల్లా, వుదయం:**

నిజాంపేట మండల పరిధిలోని చల్మెడ గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామ సర్పంచ్ బొమ్మన మల్లేశం ఆధ్వర్యంలో శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి సంబంధించిన చేపట్టవలసిన పనులు, ప్రాధాన్యత ఇవ్వాల్సిన అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామ ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులను దశలవారీగా చేపడతామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆకుల మహేందర్, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్యామల,పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల సాగుపై అవగాహన ఉండాలి



- ఎల్ నీ నొ ప్రభావం వల్ల వర్ష ప్రభావం తగ్గే అవకాశం..... ఉద్యాన శాఖ అధికారి మ,హేశ్వరి

**ఊర్కొండ న్యూస్, వుదయం ప్రతినిధి :**

ఈరోజు రేవల్లి గ్రామం ఊరుకొండ మండలం గ్రామపంచాయతీలో ఎల్ నీ నొ ప్రభావం కారణంగా తక్కువ వర్షపాతం అధిక మరియు భూగర్భ జలాల కొరత ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి ఉద్యాన పంటలు తీవ్రంగా ప్రభావితమయ్యే అవకాశం ఉంది కావున వరికి ప్రత్యామ్నాయంగా బోరులు బావుల కింద పండ్లతోటలు, కూరగాయలు, మునగ ,పూలు, మల్బరి ,పలు రకాల ఉద్యాన పంటల సాగు చేసుకోవాలి. అంతేకాకుండా ఉద్యాన శాఖ నుండి ప్లాస్టిక్ మల్చింగ్, బిందు సేద్యం ,నీటి కుంటలు, కూరగాయల పందిళ్ళపై ,పలు రాయితులు అందిస్తున్నాము. ఆలస్యంగా వర్షాలు వచ్చినట్లయితే తక్కువ కాల వ్యవధిగల మరియు కరువును తట్టుకునే పంట రకాలైన ఎంపిక చేసుకోవాలని సూచిస్తున్నాము.

ప్రతి రైతు నీటి కుంటలు ఏర్పాటు చేసుకొని డ్రిప్ సిస్టం ద్వారా వినియోగిస్తే 40 నుంచి 50% వరకు నీటి ఆదానే చేయొచ్చు, అంతేకాకుండా పంట యొక్క కీలక దశలో కొద్దిపాటి నీటిని అందించి మంచి దిగుబడిని పొందవచ్చు..రైతులు తక్కువ నీటితో ఎక్కువ ఎకరాలు పంట సాగు చేసుకోవాలనుకుంటే డ్రిప్పు సిస్టంను కచ్చితంగా అమర్చుకోవాలి. దానికి గాను ఉద్యాన శాఖ ద్వారా ఎస్సీ ఎస్టీ రైతులకు 90%
బీసీ చిన్న సన్నకారు రైతులకు 80% ,
ఇతర రైతులకు 70% రాయితీ తోటి డ్రిప్పు పరికరాలు సబ్సిడీలో అందజేయడం జరుగుతుంది..ఈ కార్యక్రమంలో డివిజన్ ఉద్యాన శాఖ అధికారి మ,హేశ్వరి,ఏఈఓ సాహితి ఉద్యాన విస్తారనాధికారి శివ లీల ,గ్రామ సర్పంచ్ బంగారయ్య గారు మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది.

## గీత కార్మికుల సంక్షేమానికే 'వనమహోత్సవం'!

- చంద్రవంచలో ఘనంగా ఈత మొక్కల పంపిణీ.. పొలంలో నాటిన ఎక్సైజ్ సీఐ రాణి

**తాండూర్ జులై 24 వుదయం ప్రదినిది :-**

పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికుల ఆత్మగౌరవాన్ని, జీవనోపాధిని పెంపొందించడమే లక్ష్యంగా ప్రభుత్వం చేపట్టిన 'వనమహోత్సవం' కార్యక్రమం శుక్రవారం చంద్రవంచ గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని గీత కార్మికులకు ఉచితంగా ఈత మొక్కలను పంపిణీ చేయడంతో పాటు, ప్రత్యక్షంగా నాటడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎక్సైజ్ సీఐ రాణి గ్రామ సర్పంచ్ సుదర్శన్ రెడ్డి పంచాయతీ కార్యదర్శి , స్థానిక గీత కార్మికుడు వెంకటయ్య గౌడ్ పొలంలో



స్వయంగా ఈత మొక్కను నాటి, నాటిన ప్రతి ఒక్కరూ ఈ మొక్కల సంరక్షణ బాధ్యత తీసుకోవాలని పిలుపునిచ్చారు.

**హరిత విప్లవం.. గీత కార్మికులకు వరప్రసాదం!**

ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ రాణి మాట్లాడుతూ —— "ప్రకృతి ప్రసాదించిన వనరులను కాపాడుకుంటూనే, కుల వృత్తులపై ఆధారపడిన కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలనే సంకల్పంతో ఈ కార్యక్రమం చేపట్టాం. ఈత చెట్లు గీత కార్మికుల జీవితాలకు జీవనాధారం. ఈ రోజు నాటుతున్న ఈ ఈత మొక్కలు భవిష్యత్తులో గీత కార్మికుల కుటుంబాలకు ఆసరాగా నిలుస్తాయి. పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి సూచించారు.ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ శాఖ అధికారులు ఎస్సైలు రవి, నిజముద్దీన్ స్థానిక ప్రజాప్రతినిధులు, గౌడ సంఘం నాయకులు పెద్ద సంఖ్యలో గీత కార్మికులు పాల్గొని కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. తమ వృత్తికి ఊపిరిపోసేలా ఈత మొక్కల పంపిణీ చేపట్టడంపై గీత కార్మికులు సంతోషం వ్యక్తం చేస్తూ ఎక్సైజ్ శాఖకు, ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### ... జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



పెద్దపల్లి, జూలై – 24 (వుదయం ప్రతినిధి) గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రి (++ఎ)లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా అధిక ఖర్చులు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు, అధునాతన నిర్ధారణ సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక ల్యాబొరేటరీ కంప్యూటర్ వ్యవస్థల ద్వారా రక్తం, ఇతర వైద్య పరీక్షల నివేదికలను కేవలం రెండు గంటల్లోనే రూపొందించి రోగుల సెల్‌ఫోన్లకు సందేశాల రూపంలో పంపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. దీంతో పరీక్షల ఫలితాల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రోగులు వేగవంతమైన సేవలు పొందుతున్నారని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం అవసరమైన లి2డీ ఈకో (2ఉ జుఎష్ట్రశీ)లి యంత్రాలను ఒకటి పాత భవనంలో, మరొకటి లిజువీణ భవనంలోలి ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సౌకర్యంతో గుండె పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అలాగే ఫిజియోథెరపీ విభాగంలో ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు, ప్రమాదాల అనంతర పునరావాస చికిత్స అవసరమైన రోగులు గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోనే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాత భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆపరేషన్ థియేటర్ (ూు), ఎక్స్–రే విభాగాన్ని పునరుద్ధరించడంతో పాటు, లిూచీజఖలి విభాగాన్ని కొత్త ఎయిర్ కండిషనర్లతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా లిూచీజ, ూచీజ, ూ×జఖలి వార్డులను పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు.



## కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో మల్యాలలో పాఠశాలలు బంద్..!!

మల్యాల మండలం జూలై 24 ( వుదయం ప్రతినిధి ) దేశవ్యాప్తంగా విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తున్న నీట్ పరీక్ష అక్రమాలు, పేపర్ లీక్ ఆరోపణలు, విద్యార్థుల న్యాయమైన ఆందోళనలపై ఢిల్లీలో జరిగిన పోలీసు చర్యలకు నిరసనగా,

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా 24 జూలై 2026న నిర్వహిస్తున్న విద్యాసంస్థల బంద్ మల్యాల మండల కేంద్రంలో ఎన్ఎస్ యూఐ ,యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో అన్ని విద్యాసంస్థలు మరియు కళాశాలలు విజయవంతంగా బంద్ చెయ్యడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో మల్యాల మండల ఎన్ఎస్ యూఐ అధ్యక్షులు కోరేపు వెంకటేష్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శనిగారపు తిరుపతి, డీసీసీ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, కాంగ్రెస్ నాయకులు మిట్టి శ్రీనివాస్,త్రైదల గణేష్,ప్రకాష్ రెడ్డి,గుర్రం శ్రీకాంత్,నక్క శ్రీను,కట్కూరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మపురిలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

### చింతామణి చెరువు కట్టపై మొక్కలు నాటిన బీఆర్ఎస్ బీఆర్ఎస్వీ నాయకులు



ధర్మపురి, జూలై 24 (వుదయం ప్రతినిధి)

బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని గురువారం ధర్మపురి పురపాలక పరిధిలోని స్థానిక చింతామణి చెరువు కట్టపై బీఆర్ఎస్ సోషల్ మీడియా, విద్యార్థి విభాగం (బీఆర్ఎస్వీ) ఆధ్వర్యంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో భాగంగా భారీగా మొక్కలు నాటారు.?ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేటీఆర్ పిలుపు మేరకు పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా చెరువు కట్ట వెంట నాటిన మొక్కలను సంరక్షించే బాధ్యతను కూడా తామే తీసుకుంటామని తెలిపారు.

కేటీఆర్ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని, ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.?ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా, బీఆర్ఎస్వీ యూత్ విభాగం ప్రతినిధులు, స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెద్దపల్లి – కునారం రైల్వే గేట్ తాత్కాలిక మూసివేత

### –ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని రైల్వే అధికారుల సూచన




పెద్దపల్లి జూలై 24 (వుదయం ప్రతినిధి) పెద్దపల్లి – కునారం రోడ్డులోని రైల్వే గేట్ వద్ద అత్యవసర రైల్వే ట్రాక్ మరమ్మత్తు పనులు చేపట్టనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే అధికారులు తెలిపారు. ఈ ట్రాక్ భద్రతా పనుల కారణంగా జూలై 25 ఉదయం 6 గంటల నుండి జూలై 31 సాయంత్రం 7 గంటల వరకు ఆ మార్గంలో రోడ్డు రవాణా రాకపోకలను పూర్తిగా మూసివేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రయాణికులు,వాహనదారులు ఈ విషయాన్ని గమనించి ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు కోరారు. ప్రయాణికులకు కలుగుతున్న అసౌకర్యానికి రైల్వే శాఖ చింతిస్తోందని, తగిన ప్రత్యామ్నాయ ఏర్పాట్ల నిమిత్తం ఈ ముందస్తు సమాచారాన్ని జిల్లా కలెక్టర్, ఎమ్మార్వో, స్టేషన్ హౌస్ ఆఫీసర్, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్, ఆర్టీసీ మేనేజర్, లారీ, ఆటో అసోసియేషన్ ప్రతినిధులు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు మరియు ప్రెస్ క్లబ్‌కు లేక ద్వారా తెలియజేసినట్లు అధికారులు పేర్కొన్నారు.

## కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్ల పంపిణీ

### మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సేవ కార్యక్రమాలు



పెద్దపల్లి జులై 24 ( వుదయం ప్రతినిధి) బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రివర్యులు శ్రీ కే. తారకరామారావు (కేటీఆర్) గారి జన్మదినాన్ని పురస్కరించుకుని పెద్దపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. పెద్దపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ శాసనసభ్యులు శ్రీ దాసరి మనోహర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆసుపత్రిలోని సుమారు 150 మందికి పైగా ఇన్–పేషెంట్లకు పండ్లను అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి గారు మాట్లాడుతూ:"కేటీఆర్ గారు కేవలం కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకోవడానికే పరిమితం కాకుండా, సమాజానికి, ప్రజలకు సేవ చేయాలని పిలుపునివ్వడం ఆయన సంస్కారానికి, ప్రజా సంక్షేమం పట్ల ఉన్న అంకితభావానికి నిదర్శనం అన్నారు కార్యక్రమంలోని ముఖ్య విశేషాలు:ప్రజా కష్టాల్లో ముందుండే నాయకుడు: రామన్న ఎక్కడ ప్రజలు ఇబ్బందుల్లో ఉన్నా అక్కడ వాలిపోయి, వారి కష్టాల్లో పాలుపంచుకుంటూ ధైర్యాన్నిచ్చే గొప్ప నాయకుడని కొనియాడారు. విద్యార్థుల కోసం పోరాటం: ఇటీవల ఢిల్లీలో విద్యార్థులపై జరిగిన లాఠీచార్జీకి నిరసనగా, తన పుట్టినరోజు వేడుకల సైతం పక్కన పెట్టి, హైదరాబాద్‌లో బిఆర్ఎస్వి (దీ=ూఎ) చేపట్టిన ధర్నా కార్యక్రమంలో కేటీఆర్ గారు పాల్గొనడం ఆయన పోరాట పటిమకు నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కేటీఆర్ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, వారు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని దాసరి మనోహర్ రెడ్డి గారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష





పెద్దపల్లి, జూలై – 24 (వుదయం ప్రతినిధి) :గోదావరిఖని (రామగుండం) జనరల్ ఆసుపత్రి (++ఎ)లో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య సేవలను ప్రజలు పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని, ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసరంగా అధిక ఖర్చులు చేయకుండా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఉచితంగా అందుతున్న నాణ్యమైన వైద్య సేవలను వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఒక ప్రకటనలో తెలిపారు. గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలో ప్రస్తుతం నిపుణులైన వైద్యులు, అత్యాధునిక వైద్య పరికరాలు, అధునాతన నిర్ధారణ సేవలు, ప్రత్యేక వైద్య విభాగాలు ప్రజలకు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. ఈ సేవలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన ఆధునిక ల్యాబొరేటరీ కంప్యూటర్ వ్యవస్థల ద్వారా రక్తం, ఇతర వైద్య పరీక్షల నివేదికలను కేవలం రెండు గంటల్లోనే రూపొందించి రోగుల సెల్‌ఫోన్లకు సందేశాల రూపంలో పంపిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ ఆధునిక కంప్యూటర్ వ్యవస్థలను జిల్లా కలెక్టర్ ప్రత్యేక చొరవతో ఆసుపత్రికి సమకూర్చినట్లు పేర్కొన్నారు. దీంతో పరీక్షల ఫలితాల కోసం ఎక్కువసేపు వేచి ఉండాల్సిన అవసరం లేకుండా రోగులు వేగవంతమైన సేవలు పొందుతున్నారని తెలిపారు. గుండె సంబంధిత వ్యాధుల నిర్ధారణ కోసం అవసరమైన 2డీ ఈకో యంత్రాలను ఒకటి పాత భవనంలో, మరొకటి లిజువీణ భవనంలోలి ఏర్పాటు చేసి ప్రజలకు సేవలు అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సౌకర్యంతో గుండె పరీక్షల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా స్థానికంగానే నాణ్యమైన వైద్య సేవలు పొందే అవకాశం కల్పించామని పేర్కొన్నారు. అలాగే ఫిజియోథెరపీ విభాగంలో ఆధునిక యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చామని, కీళ్ల నొప్పులు, ఎముకల సమస్యలు, ప్రమాదాల అనంతర పునరావాస చికిత్స అవసరమైన రోగులు గోదావరిఖని జనరల్ ఆసుపత్రిలోనే ఫిజియోథెరపీ సేవలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు.

ఆసుపత్రిలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం విస్తృత స్థాయిలో అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. పాత భవనం గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆపరేషన్ థియేటర్ (ూు), ఎక్స్–రే విభాగాన్ని పునరుద్ధరించడంతో పాటు, లిూచీజఖలి విభాగాన్ని కొత్త ఎయిర్ కండిషనర్లతో ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా లిూచీజ, ూచీజ, ూ×జఖలి వార్డులను పునరుద్ధరిస్తున్నామని పేర్కొన్నారు.

పాత భవనం చుట్టూ సీసీ రోడ్ల నిర్మాణం, కాంపౌండ్ గోడ ఎత్తు పెంపు పనులు చేపట్టినట్లు తెలిపారు. మొదటి అంతస్తులోని అన్ని ఆపరేషన్ థియేటర్లు, వార్డుల పునరుద్ధరణతో పాటు ఆప్తాల్మాలజీ (కంటి) ఆపరేషన్ థియేటర్‌ను కూడా ఆధునీకరిస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలోని మార్చురీ పునరుద్ధరణ పనులు కూడా ప్రస్తుతం కొనసాగుతున్నాయని కలెక్టర్ పేర్కొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నాణ్యమైన వైద్య సేవలు, ఆధునిక పరికరాలు, ప్రత్యేక వైద్య సదుపాయాలు పూర్తిగా ఉచితంగా అందుబాటులో ఉన్నందున ప్రజలు వాటిని సద్వినియోగం చేసుకుని ప్రైవేట్ ఆసుపత్రుల్లో అనవసర ఖర్చులు చేయకుండా ప్రభుత్వ వైద్య సేవలనే వినియోగించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.

### కథలాపూర్ మండలానికి విచ్చేసిన ఎస్ఐఆర్ బిజెపి రాష్ట్ర కన్వీనర్ ఆంటోనీ రెడ్డి



కోరుట్ల జులై 23 (వుదయం ప్రతినిధి) కథలాపూర్ మండల కేంద్రానికి ఎస్ఐఆర్ భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కన్వీనర్ ఆంటోనీ రెడ్డి విచ్చేసి ఎస్ఐఆర్ పై మండలంలోని బిఎల్ఏ –2 లతో నిర్వహించిన సమీక్ష సమావేశం అయన పాల్గొని మాట్లాడుతూ ఈ సందర్భంగా పలు ముఖ్య విషయాలపై చర్చించారు బిఎల్ఏ –2 లందరూ కూడా గ్రామాల్లో ఎన్యూమరేషన్ ఫామ్స్ నింపి బిఎల్ఓ లకు అందే విదంగా కృషి చేయాలని సుచించారు ఎస్ఐఆర్ పైన గల సమస్యలను అందరితో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కథలాపూర్ మండల అధ్యక్షులు మల్యాల మారుతి జిల్లా ప్రధాన కార్యదర్శి సిరికొండ శ్రీనివాస్ భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బీజేపీ సీనియర్ నాయకులు కొడిపెల్లి గోపాల్ రెడ్డి ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి జిల్లా సత్యం కాసోజీ ప్రతాప్ కంటే రాజం గుండేటి రాజు ఆరే శివ పుర్రె ప్రవీణ్ వెంకటేష్ గంగాధర్ అనుదీప్ ప్రభూ సంతారం ప్రసాద్ భారతీయ జనతా పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ధర్మపురిలో విద్యాసంస్థల బంద్

- నీట్ పేపర్ లీకేజీ, రాహుల్ అరెస్టుకు నిరసన ?
- అంబేద్కర్ చౌరస్తా వద్ద మోదీ దిష్టిబొమ్మ దహనం





ధర్మపురి, జూలై 24(వుదయం ప్రతినిధి):నీట్ పరీక్ష పేపర్ లీకేజీ ఘటనతో పాటు లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అరెస్టును నిరసిస్తూ ఎన్ఎస్‌యూఐ పిలుపు మేరకు శుక్రవారం ధర్మపురి పట్టణంలో విద్యాసంస్థల బంద్ ప్రశాంతంగా జరిగింది. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆదేశాల మేరకు ఎన్ఎస్‌యూఐ నాయకులు, కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలోని విద్యాసంస్థలను మూసివేయించారు ?అనంతరం స్థానిక అంబేద్కర్ చౌరస్తా వద్ద కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్దఎత్తున నినాదాలు చేస్తూ ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎన్ఎస్‌యూఐ నియోజకవర్గ అధ్యక్షుడు అప్పం శ్రావణ్ మాట్లాడుతూ... నీట్ పేపర్ లీకేజీ వల్ల దేశవ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న కేంద్ర ప్రభుత్వం ఈ ఘటనపై నైతిక బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వెంటనే సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. రాహుల్ గాంధీ అరెస్టు ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో కేంద్ర ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని మండి పడ్డారు.?ఈ కార్యక్రమంలో మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చిలుముల లక్ష్మణ్, చీపిరిశెట్టి రాజేష్, ఉపాధ్యక్షుడు వేముల రాజేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు అప్పం తిరుపతి, సాయి, మున్సిపల్ కౌన్సిలర్ వాంకుడోత్ విజయబాబు, కాంగ్రెస్ నాయకులు వొజ్జల లక్ష్మణ్, ప్రశాంత్, సుముక్, కాశెట్టి రాజు, జంజీర్ కాని గణేష్, పోశయ్య, దొనకొండ నరేష్, రమేష్, అరవింద్ పాల్గొన్నారు. అలాగే ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు యశోద జశ్వంత్, మాజీ నాయకుడు సింహారాజ్ ప్రసాద్, నాయకులు ముజెమిల్, హెచ్. సాయి, సాయి వినయ్, నగేష్ తదితరులు హాజరయ్యారు.

# బోనాల సమర్పణ...



కోరుట్ల జులై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల పట్టణ రాంనగర్ గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో గంగమ్మ ముద్దుబిడ్డలు గంగపుత్రులు మాతృమూర్తులు ఊరపోచవ్వ ఐదు చేతుల పోచవ్వ మహాలక్ష్మి పోచమ్మ తల్లులకు బోనాలు సమర్పించారు ఈ కార్యక్రమానికి మాజీ కౌన్సిలర్ ఫ్లోర్ లీడర్ జగిత్యాల జిల్లా ఎండోమెంట్ ధార్మిక సెల్ కన్వీనర్ మాడవేణి నరేశ్ విచ్చేశారు ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు సంఘం అధ్యక్షులు మాడవేణి సురేష్ గడ్డం అశోక్ తోకల శ్రీనివాస్ దువ్వక లింగయ్య ధోప్పల రాజం దేశవేణి ప్రశాంత్ దేశవేణి రాజు దేశవేణి శ్రీకాంత్ బిజెపి కోరుట్ల పట్టణ శాఖ ఉపాధ్యక్షురాలు మాడవేణి స్వప్న గడ్డం ఆశమ్మ దేశవేణి కవిత లత లీలారని ప్రసాద వీణ కళ రాజేశ్వరి లక్ష్మి లత సంఘ సభ్యులు మహిళలు యువకులు పెద్దలు అందరూ పెద్ద పాల్గొని బోనాల సమర్పించారు

### స్వయంగా సర్ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావు




కోరుట్ల జులై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలో ఓటు హక్కు కలిగి ఉన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో తన వివరాలను బిఎల్ఓ కు అందజేశారు ఈసందర్భంగా జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఓటర్లు అందరు ఆయా గ్రామాల పరిధిలోని మున్సిపల్ వార్డుల పరిధిలోని బిఎల్ఓ లకు తమ వివరాలు అందజేయాలని ఓటర్లకు కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు కాంగ్రెస్ శ్రేణులు సంపూర్ణ సహకారం అందించాలని కోరారు ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సంపతి శంకరమ్మ ఆశాలు ఉప సర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్ గడ్డం లింగారెడ్డి శంకర్ రెడ్డి కొత్తపల్లి రాజారెడ్డి చిన్నారెడ్డి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు

## మల్లాపూర్ మండలంలో జువ్వాడి కృష్ణారావు సుడిగాలి పర్యటన...




కోరుట్ల జులై 23 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు సుడిగాలి పర్యటన నిర్వహించారు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ఐఆర్ కార్యక్రమం పరిశీలించారు మండలంలోని సిరిపూర్ రత్నాపూర్ పాతదామ్ రాజు పల్లి వెంకట్రావు పేట సాతారం గుండంపల్లి చిట్టాపూర్ తదితర గ్రామాల్లో జరిగిన సర్ కార్యక్రమంను పరిశీలించారు అనంతరం ఉత్తమ ఫలితాలు సాధించిన బిఎల్ఓ లను సన్మానించారు కోరుట్ల నియోజకవర్గంలో అర్హత గల ఏ ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చూడాల్సిన బాధ్యత కాంగ్రెస్ పార్టీ బిఎల్ఏ లు ఇతర నాయకులు కార్యకర్తలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాట్ల సోమయ్య ఆయా గ్రామాల సర్పంచ్ లు సౌజన్య గొండ రాజేందర్ రోశీడ్ల రాజేశ్వరి కనుముల వెంకటేష్ కిషన్ గౌడ్ పద్మ శంకరమ్మ ఉప సర్పంచ్ బాలసాని ప్రణయ్ గౌడ్

ఉమ్మడి కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాన కార్యదర్శి రాజోజి సదానందచారి నందు రాజేందర్ కొత్తపెల్లి రాజారెడ్డి గడ్డం లింగారెడ్డి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ల అధ్యక్షులు మాజీ ఎంపిటిసి లు వార్డు సభ్యులు యువజన మహిళా కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఈ జ్యూస్‌లు తాగారంటే..

## పీరియడ్ పెయిన్ మాయం!

డిస్మెనోరియా అని కూడా పిలువబడే ఋతుక్రమ నొప్పి చాలా మంది మహిళలకు ఒక సాధారణ సమస్య. ఇది తేలిక పాటి నుండి తీవ్రమైన వరకు ఉంటుంది. తరచుగా గర్భాశయ సంకోచాలు, హార్మోన్ల మార్పులు లేదా అంతర్లీన వైద్య పరిస్థితుల వల్ల వస్తుంది.



కొన్ని జ్యూసులు తాగితే పీరియడ్స్ నొప్పుని దూరం చేయవచ్చు అంటున్నారు. క్యారెట్ రసంలోని విటమిన్లు, ఖనిజాలు వాపును తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పుచ్చకాయలోని సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడుతుంది. పుచ్చకాయ రసం కూడా ఋతుక్రమ నొప్పిని దూరం చేస్తుంది. చెర్రీ జ్యూస్‌లోని యాంటీఆక్సిడెంట్లు, యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనాలు మంటను తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. బొప్పాయిలో విటమిన్లు, ఖనిజాలు ఉంటాయి, ఇవి కండరాలను సడలించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. దోసకాయ రసంలో శోథ నిరోధక, ఉపశమన లక్షణాలు గర్భాశయ కండరాలను సడలించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడతాయి. సెలెరీలోని సమ్మేళనాలు మంటను తగ్గించడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. సెలెరీ జ్యూస్ తగిన కూడా ఋతుక్రమ నొప్పి దూరం అవుతుంది. నెలసరి సమయంలో వచ్చే ఇబ్బందుల నుంచి అల్లం జ్యూస్ ఉపశమనం ఇస్తుంది. ఈ జ్యూస్ లో విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. గర్భాశయ లైనింగ్ సంకోచాల కారణంగా పిరియడ్స్ నొప్పి వస్తుంది. ఆ సమయంలో పైనాపిల్ జ్యూస్ తాగడం వల్ల గర్భాశయం రిలాక్స్ అవుతుంది. దీంతో నొప్పి తగ్గుతుంది. నారింజ రసంలోని విటమిన్ సి వాపును తగ్గించడానికి, తిమ్మిరి నొప్పిని తగ్గించడానికి సహాయపడుతుంది. బీట్‌రూట్‌లోని నైట్రేట్లు రక్త ప్రవాహాన్ని మెరుగుపరచడంలో, తిమ్మిరి నొప్పిని తగ్గించడంలో సహాయపడతాయి. పీరియడ్స్ పెయిన్ ఉన్నప్పుడు బీట్‌రూట్ జ్యూస్ తాగితే ఉపశమనం లభిస్తుంది.

# చక్కని ఆరోగ్యం

## అర్ధరాత్రి ఆకలి అవుతుందా?

రాత్రి, ఉదయం అధిక ఆకలి సాధారణం కాదు. ఇది రక్తంలో చక్కెర హెచ్చుతగ్గులు, నిద్రలేమి, సరైన ఆహారం లేకపోవడం లేదా హార్మోన్ల మార్పుల వంటి ఆరోగ్య సమస్యలు లేదా జీవనశైలి లోపాలను సూచిస్తుంది. ఆలస్యంగా తినడం, ప్రోటీన్-ఫైబర్ తక్కువగా తీసుకోవడం ప్రధాన కారణాలు. జీవనశైలి మార్పులు, సమతుల్య ఆహారం ద్వారా ఈ సమస్యను నియంత్రించవచ్చు. ఉదయం నిద్ర లేచినప్పుడు భరించలేని ఆకలిగా అనిపించడం లేదా రాత్రి ఆకలి కారణంగా నిద్రపోవడంలో



ఇబ్బందిపడటం అనేది సాధారణ విషయం కాదు. ఆరోగ్యవంతమైన శరీరం రాత్రి నిద్రలో ఆకలి లేకుండా ప్రశాంతంగా విశ్రాంతి తీసుకుంటుంది. అయితే రాత్రి, ఉదయం అధిక ఆకలి కొన్ని ఆరోగ్య సమస్యలకు లేదా జీవనశైలి లోపాలకు సంకేతం కావచ్చు. రాత్రిపూట ఆలస్యంగా తినడం, నిద్ర లేకపోవడం, హార్మోన్ల మార్పులు, కొన్ని మందుల వాడకం వంటివి ఈ పరిస్థితికి దారితీయవచ్చు. సరళమైన జీవనశైలి మార్పులు చేయడం ద్వారా ఈ సమస్యను కొంతవరకు నియంత్రించవచ్చు. రాత్రిపూట అధికంగా ఆకలి వేయడానికి ప్రధానంగా మీ ఆహారపు అలవాట్లు, శరీర హార్మోన్లు కారణమవుతాయి. రాత్రిపూట ముఖ్యంగా పడుకునే ముందు మీరు పిండి పదార్థాలు, తీపి పదార్థాలు ఎక్కువగా తింటే మీ రక్తంలో చక్కెర స్థాయిలు వేగంగా పెరుగుతాయి. దీనిని నియంత్రించడానికి క్లోమం, ఇన్సులిన్ హార్మోన్‌ను విడుదల చేస్తుంది. ఫలితంగా రక్తంలో చక్కెర స్థాయిలు త్వరగా తగ్గిపోతాయి. దీని కారణంగా రాత్రిపూట లేదా ఉదయం లేవగానే మీకు మళ్లీ వెంటనే తీవ్రంగా ఆకలిగా అనిపిస్తుంది. రాత్రి ఆలస్యంగా తినడం వల్ల శరీరం యొక్క సహజ సిర్కాడియన్ రిథమ్ దెబ్బతింటుంది. ఇది లెప్టిన్ వంటి హార్మోన్ల స్థాయిలను తగ్గిస్తుంది. లెప్టిన్ అనేది మనకు కడుపు నిండిన అనుభూతిని కలిగించే హార్మోన్. దీని స్థాయి తగ్గడం వల్ల రాత్రిపూట ఆకలి పెరుగుతుంది.

## ఆరోగ్యానికి కంచుకోట

### నక్షత్రహులి

సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. సాధారణంగా శీతాకాలంలో మార్కెట్‌కు అనేక రకాల పండ్లు వస్తుంటాయి. అలాంటి పండ్లలో స్టార్ ఫ్రూట్ ఒకటి. దీనిని ధరేహులి (స్టార్ ఫ్రూట్) , కరంబల పండు, కరాంబోలా, కర్బల, కరిమదల, కామరాద్రాక్షి, నక్షత్ర హులి వంటి పలు రకాల పేర్లతో పిలుస్తారు. ఈ పండు ఆక్సిడేసి కుటుంబానికి చెందినది. దీని శాస్త్రీయ నామం అవెర్రోవా కారాంబోలా. స్టార్ ఫ్రూట్ రుచి కూడా అద్భుతంగా ఉంటుంది. ఇది ఆరోగ్యానికి కూడా అంతే ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ స్టార్ ఫ్రూట్‌లో కేలరీలు తక్కువగా, ఫైబర్ అధికంగా ఉంటుందని పోషకాహార నిపుణులు అంటున్నారు. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ బి6 ఉంటుంది. ఇది శరీర జీవక్రియను పెంచడంలో సహాయపడుతుంది. ఫలితంగా కేలరీలు త్వరగా కరిగిపోతాయి. కొవ్వు తగ్గుతుంది. స్టార్ ఫ్రూట్‌లో విటమిన్ సి కూడా పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. అంతే కాదు ఇది కాలానుగుణ వ్యాధుల నుంచి ఉపశమనం పొందడంలో సహాయపడుతుంది. దగ్గు, జలుబు వంటి సమస్యల నుంచి త్వరగా ఉపశమనం కలిగిస్తుంది. ఈ పండ్లలో ఉండే విటమిన్ సి చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది. శీతాకాలంలో చర్మం పగిలిపోకుండా నిరోధిస్తుంది. సుమారు 100 గ్రాముల స్టార్ ఫ్రూట్‌లో దాదాపు 2.8 గ్రాముల ఫైబర్ ఉంటుంది. ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. గ్యాస్,ఆమ్లత్వం వల్ల కలిగే సమస్యల నుంచి ఉపశమనం అందించడం ద్వారా మలబద్ధకాన్ని తగ్గిస్తుంది. నాడీ వ్యవస్థ కూడా మెరుగుపడుతుంది. నరాల బలహీనత తగ్గుతుంది. మెద, భుజం నొప్పి నుండి ఉపశమనం లభిస్తుంది. స్టార్‌ఫ్రూట్‌లో విటమిన్ ఎ కూడా పుష్కలంగా ఉంటుంది. రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా, ఇది కళ్ళను కూడా రక్షిస్తుంది. అంతే కాదు ఇది దృష్టిని మెరుగుపరచడంలో కూడా సహాయపడుతుంది. ఈ పండ్లను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళలో కంటిశుక్లం రాకుండా చేస్తుంది. కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. ఇందులో ఉండే విటమిన్ బి6 మెదడు పనితీరును పెంచుతుంది. మొత్తం శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుతుంది.



## పెదాలు నల్లబడుతున్నాయా?

దొండ పండు లాంటి ఎర్రటి పెదాలు అమ్మాయిల అందాన్ని రెట్టింపు చేస్తాయి. అయితే చాలామంది విషయంలో అధరాలు తమ చిన్నతనంలో ఉన్నంత మృదువుగా, గులాబీ వర్ణంలో ఉండవనే చెప్పాలి. కొంతమందికి పెదాలు నల్లగా మారడం, పొడిబారిపోవడం.. వంటి సమస్యలు తలెత్తుతుంటాయి. దీన్నే 'లిప్ పిగ్మెంటేషన్'గా చెబుతారు నిపుణులు. మరి, ఈ సమస్య ఎందుకొస్తుంది? దీన్నుంచి బయటపడాలంటే ఏం చేయాలి? రండి.. తెలుసుకుందాం..! లిప్ పిగ్మెంటేషన్‌కి మనం పాటించే అనారోగ్యపూరిత జీవన శైలితో పాటు వివిధ రకాల కారణాలున్నాయంటున్నారు నిపుణులు. కెఫీన్ అధికంగా ఉండే పదార్థాలు ఎక్కువగా తీసుకోవడం, రసాయనాలుండే సౌందర్య ఉత్పత్తుల్ని వాడడం, అతినీలలోహిత కిరణాల ప్రభావం, శరీరంలో మెలనిన్ ఉత్పత్తి అధికమవడంతో పాటు కొంతమంది గర్భిణుల్లోనూ ఈ సమస్య తలెత్తుతుందని చెబుతున్నారు నిపుణులు. అయితే ఇంట్లో లభించే కొన్ని సహజ పదార్థాలతో ఈ సమస్యను దూరం చేసుకోవచ్చంటున్నారు.



విటమిన్-ఎ పిగ్మెంటేషన్ సమస్యను తగ్గించడంలో సహకరిస్తుంది. అందుకే ఈ పదార్థం ఉన్న లిప్‌బామ్‌లు, లిప్‌క్రీమ్‌లు తరచూ ఉపయోగించడం వల్ల ఫలితం ఉంటుందట. అలాగే 'ఎ' విటమిన్ అధికంగా ఉండే చిలగడదుంప, క్యారట్, పాలకూర, బ్రకలీ.. వంటివి రోజువారీ ఆహారంలో చేర్చుకోవడమూ ముఖ్యమే. రాత్రి పడుకునే ముందు పెదాలకు ఆలివ్ ఆయిల్ రాసుకున్నా ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. ఇది పొడిబారిపోయి పాలిపోయిన పెదాలకు తేమనందిస్తుంది. తద్వారా అధరాలు మృదువుగా మారడంతో పాటు మంచి రంగులోకి వస్తాయట. మెలనిన్ స్థాయుల్ని అదుపు చేసే శక్తి కలబందకు ఉందని చెబుతోంది ఓ అధ్యయనం. అందుకే కలబంద గుజ్జును రోజూ రాత్రి పూట పెదాలపై రాసుకొని కాసేపు మర్దన చేసుకోవాలి. తద్వారా చర్మానికి తేమ అంది పెదాలు మృదువుగా మారతాయంటున్నారు. కొంతమందికి పదే పదే పెదాలను నాలుకతో అద్దడం, పంటితో కొరకడం అలవాటు! దీనివల్ల కూడా పెదాలు పొడిబారి రంగు మారిపోయే ప్రమాదం ఉందంటున్నారు నిపుణులు. కాబట్టి ఈ అలవాటును పూర్తిగా మానుకోవడం మంచిదంటున్నారు.

## టేస్టీగా ఉన్నాయని ఆ ఫుడ్స్ అతిగా తినేశారంటే..

శరీరంలో ఉన్న భాగాల్లో కిడ్నీ చాలా ముఖ్యం.ఇలాంటి సమయంలో కిడ్నీల ఆరోగ్యం గురించి ఖచ్చితంగా ఆలోచించాలి. లేదంటే తీసుకునే ఆహారం కిడ్నీ సమస్యలు, వ్యాధుల ప్రమాదానికి కారణం అవుతుంది. డయాబెటిస్, బీపీ ఉన్నవారు కిడ్నీ వ్యాధులకు అవకాశం ఎక్కువగా ఉంది. కిడ్నీ శరీరం ఆరోగ్యం కోసం కీలక పాత్ర పోషిస్తాయి. శరీరంలో వ్యర్థాలను, అదనపు ద్రవాన్ని తొలగించడంలో సహాయపడతాయి. రక్తం సరఫరాకి అవసరమయ్యే నీరు, లవణాలు, ఖనిజాలను నిర్వహించడంలో సహాయపడతాయి. అయితే ఈ 5 ఆహారాల అధికంగా తీసుకుంటే కిడ్నీలు దెబ్బతింటాయి. డీప్ ఫ్రై చేసిన బంగాళదుంపలు: బంగాళదుంపలతో చేసిన ఫ్రెంచ్ ఫ్రైస్, చిప్స్ తినడానికి చాలామంది ఇష్టపడతారు. అయితే వీటిని ఎక్కువగా తీసుకుంటే శరీరానికి హాని కలుగుతుంది. వీటి కారణంగా విలువైన మూత్రపిండాలు ప్రమాదంలో పడుతుంది. గుండె, కిడ్నీ వ్యాధులు రాకుండా ఉండాలంటే డీప్ ఫ్రైడ్ ఫుడ్‌కు దూరంగా ఉండాలి. బంగాళాదుంపలలో పొటాషియం అధికంగా ఉన్న కారణంగా మూత్రపిండాల వ్యాధి ఉన్నవారు వీటిని తగ్గించాలని వైద్యులు సిఫార్సు చేస్తున్నారు. మయోన్నైస్: సలాడ్ లేదా శాండ్‌విచ్‌లో కోసం మయోన్నైస్ ఉపయోగిస్తారు. ఇది ఎక్కువగా తీసుకుంటే అనే సమస్యలు వస్తాయి. శాకాహార ఫుడ్ పోషకాలను ఇది పాడు చేస్తుంది. ఒక టేబుల్ స్పూన్ మయోనైస్‌లో 103 కేలరీలతో పాటు సంతృప్త కొవ్వు కూడా అధిక మొత్తంలో ఉంటుంది. దీని కారణం బరువు మెరగడమే కాదు కిడ్నీ సమస్యలు కూడా వస్తాయి. అందుకే దీన్ని ఆరోగ్యకరమైన గ్రీక్ పెరుగుతో భర్తీ చేయండి.



ప్రాసెస్ చేసిన ఆహారాలు ఎక్కువగా తీసుకోవడం వల్ల టైప్ 2 డయాబెటిస్ అభివృద్ధి చెందుతుంది. ఈ ఆహారాలలో చక్కెర, సోడియం, కొవ్వు అధికంగా ఉంటాయి. దీని కారణం మూత్రపిండాలు దెబ్బతింటాయి. ప్రాసెస్ చేసిన మాంసం: ప్రాసెస్ చేసిన మాంసాంలో సోడియం అధికంగా ఉంటుంది. దీన్ని తరు చూ తీసుకుంటే రక్తపోటు ప్రమాదం పెరుగుతుంది. దీన్ని ఆహారంగా తీసుకోవడం వల్ల మూత్ర పిండాలపై అదనపు ఒత్తిడిని పడుతుంది. జంతు ప్రోటీన్లను అతిగా తింటే కిడ్నీ వ్యాధి బారిన పడతారని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. సోడా లో చక్కెర స్థాయిలు అధికంగా ఉంటాయి. అస్సలు ఎలాం టి పోషక విలువలు ఇందులో లేవు.ఇందులో ఉన్న అదనపు కేలరీలు కారణంగా బరువు పెరుగుతారు. దీన్ని తరుచూ తీసుకోవడం వల్ల ఎముకల బోలుగా మారతాయి.

# పీచులా మారిన జుట్టుకి పోషణ!



వాతావరణంతోపాటు పోషకాల లోపం, వయసు, అనారోగ్యసమస్యలు, వాడే మందులు, సరైన పోషణ లేకపోవడం వంటివెన్నో జుట్టు పొడిబారడానికి కారణాలు. ఇంటి చిట్కాలతోనే ఈ సమస్య నుంచి బయటపడొచ్చు. తిరిగి కురులను మెరిపించొచ్చు. రెండు టేబుల్ స్పూన్ల కొబ్బరి నూనెకు చెంచా ఆముదం కలిపి వేడి చేయాలి. దీన్ని తలస్నానం చేయడానికి గంట ముందు మాడుకి రాసి మృదువుగా మర్దన చేయండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే జుట్టు పట్టులా మెత్తగా మారుతుంది. ఒకటిన్నర చెంచాల యాపిల్ సిడార్ వినెగర్‌ను లీటరు నీళ్లల్లో కలిపి వాటితో తలను తడపండి. ఆపై అర గంట ఆరనిచ్చి తలస్నానం చేస్తే సరి. శిరోజాలు మృదువుగా మెరిసిపోతాయి. గుడ్డులోని తెల్లసొనకు అరకప్పు పెరుగు కలిపి కుదుళ్లనుంచి కురుల చివరి వరకూ పట్టించాలి. ఇది ప్రొటీన్ బూస్ట్‌లా పనిచేస్తుంది. అరగంట తరవాత తలస్నానం చేస్తే సరి. జుట్టు నిగనిగలాడుతుంది. మీ సమస్యా దూరమవుతుంది.

# గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎలా?

జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. జీవితం సజావుగా సాగాలంటే గుండె ఆరోగ్యంగా ఉండటం ముఖ్యం. గుండె ఆరోగ్యంగా ఉండటం అనేది దీర్ఘాయుష్షుకు, ఆరోగ్యవంతమైన జీవితానికి అత్యంత కీలకం. ఆధునిక జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా గుండె జబ్బులు ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్నాయి. మనం రోజూ తీసుకునే కొన్ని ఆహారాలు తెలియకుండానే గుండె ఆరోగ్యాన్ని తీవ్రంగా దెబ్బతీస్తాయి. పకోడీలు, సమోసాలు, చిప్స్ వంటి డీప్-ఫ్రైడ్ స్నాక్స్‌లో కొవ్వు, కేలరీలు చాలా ఎక్కువగా ఉంటాయి. వీటిని తరచుగా తీసుకోవడం వల్ల రక్తంలో కొలెస్ట్రాల్, ముఖ్యంగా చెడు కొలెస్ట్రాల్ ఎల్‌డిఎల్ స్థాయి పెరుగుతుంది. దీనివల్ల ధమనులలో అడ్డుపడటం జరిగి, గుండెపోటు ప్రమాదం పెరుగుతుంది. కోల్డ్ డ్రింక్స్, ప్యాక్ చేసిన పండ్ల రసాలు మరియు శక్తినిచ్చే పానీయాలలో చక్కెర, ఫ్రక్టోజ్ అధికంగా ఉంటాయి. ఇవి బరువు పెరగడానికి, డయాబెటిస్‌కు, గుండె కండరాలు బలహీనపడటానికి కారణమవుతాయి. అధిక చక్కెర ఇన్ఫ్లమేషన్‌ను పెంచుతుంది, ఇది గుండె జబ్బులకు దారితీస్తుంది.



సాసేజ్‌లు, బేకన్, సలామీ, ప్రాసెస్ చేసిన పౌల్ట్రీ ఉత్పత్తుల్లో సోడియం, నైట్రేట్స్, సంతృప్త కొవ్వు చాలా ఎక్కువగా ఉంటాయి. అధిక సోడియం రక్తపోటును పెంచుతుంది, ఇది గుండెపై అదనపు భారం మోపుతుంది. మైదా పిండితో చేసిన బ్రెడ్, బిస్కెట్లు, పాస్తా వంటి ఆహారాలు శరీరంలో చక్కెరలాగే త్వరగా జీర్ణమైపోతాయి. ఇవి ఇన్సులిన్ స్థాయిలను పెంచి, ట్రైగ్లిజరైడ్స్ స్థాయిలు పెరగడానికి కారణమవుతాయి. ప్యాక్ చేసిన సూప్‌లు, కొన్ని రకాల చీజ్ మరియు రెడీమేడ్ భోజనాలలో సోడియం అధికంగా ఉంటుంది. రక్తంలో ఎక్కువ సోడియం ఉండటం వల్ల శరీరం నీటిని నిలుపుకుంటుంది, దీనివల్ల రక్తపోటు పెరుగుతుంది. అధిక రక్తపోటు గుండె జబ్బులకు ప్రధాన కారణం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి పండ్లు, కూరగాయలు, తృణధాన్యాలు మరియు ఆరోగ్యకరమైన నూనెలతో కూడిన సమతుల్య ఆహారం తీసుకోవడం చాలా అవసరం. ఈ ఐదు రకాల ఆహారాలకు దూరంగా ఉండటం ద్వారా మీ గుండెను సురక్షితంగా ఉంచుకోవచ్చు.

# పచ్చిగా తింటేనే ఎక్కువ ప్రయోజనాలు?

మనం ఆరోగ్యంగా ఉండేందుకు కూరగాయలు ఎంతగానో ఉపయోగపడుతాయి. వాటిలో ఉండే పోషకాలు మన శరీరానికి ఎన్నో ప్రయోజనాలను చేకూరుస్తాయి. కూరగాయలను ఉడికించి తినడం వల్ల వాటిలోని హానికరమైన పదార్థాలు నాశనమైన.. మనకు తినడానికి అనుకూలంగా ఉంటాయి. అలాగే త్వరగా జీర్ణం అవుతాయి. కానీ కొన్ని కూరగాయలను ఉడికించి తినడం కన్నా.. పచ్చిగా తింటేనే వాటి ప్రయోజనాలను ఎక్కువగా పొందవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. రెడ్ బెల్ పెప్పర్: ఈ బెల్ పెప్పర్‌ను పోషకాహార పవర్ హౌస్ అని అంటారు. ఇందులో విటమిన్ సి అధికంగా ఉంటుంది. కాన్ని దీన్ని ఉడికించడం, లేదా వండడం ద్వారా దానిలోని విటమిన్ సి శాతం తగ్గుతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం వల్ల దానిలోని విటమిన్ సి మనకు పుష్కలంగా లభిస్తుంది. బ్రోకలీ: బ్రోకలీలో గ్లూకోరాఫనిన్ ఉంటుంది, ఇది దాని శోథ నిరోధక, కీమో ప్రొటెక్టివ్ ప్రభావాల కోసం అధ్యయనం చేయబడిన సమ్మేళనం. ఇది సల్ఫోరాఫేన్‌గా మారడానికి మైరోసినేస్ అనే ఎంజైమ్ అవసరం, ఇది పచ్చి బ్రోకలీలో ఉంటుంది. కానీ దీన్ని ఉడికించడం ద్వారా అది తొలగిపోతుంది. కాబట్టి దీన్ని పచ్చిగా తినడమే ఉత్తమం.



వెల్లుల్లి: పచ్చి వెల్లుల్లిని గ్రైండ్ చేసినప్పుడు లేదా తరిగినప్పుడు, అందులో ఉండే అల్లినేస్ అనే ఎంజైమ్ దానిని అల్లిసిన్‌గా మారుస్తుంది, ఇది యాంటీమైక్రోబయల్, హృదయనాళ ప్రభావాలతో సంబంధం ఉన్న సమ్మేళనం. కాబట్టి దీన్ని పచ్చిగా తినడం ప్రయోజకరంగా ఉంటుంది. దీన్ని నేరుగా తినడం కొంచె కష్టమైనప్పటికీ.. దానిని తేనెతో తీసుకోవడం ఉత్తమం. అయితే కొన్ని దీన్ని పచ్చిగా తింటే కడుపు సమస్యలు వచ్చే అవకాశం ఉంది. కాబట్టి దానిని తీసుకునే ముందు నిపుణుడిని సంప్రదించండి. ఉల్లిపాయ: ఉల్లిపాయల్లో క్వెర్సెటిన్, సల్ఫర్ కలిగిన సమ్మేళనాలు పుష్కలంగా ఉంటాయి, ఇవి యాంటీ ఇన్ఫ్లమేటరీ, హృదయ సంబంధ ప్రయోజనాలను కలిగి ఉంటాయి. కాబట్టి ఉల్లిపాయలను ఎక్కువగా ఉడికించడం వల్ల ఈ సమ్మేళనాలు తొలగిపోవచ్చు. అలాగే వీటిని ఉడికించడం ద్వారా వీటిలో ఉండే కొన్ని ఫ్లేవనాయిడ్లు, సల్ఫర్ సమ్మేళనాలు తగ్గుతాయని అనేక అధ్యయనాలు చూపిస్తున్నాయి. కాబట్టి కొన్ని సార్లు వీటిని పచ్చిగా తినడం కూడా ప్రయోజనకరంగా ఉంటుంది. వాటర్‌క్రెస్: వాటర్‌క్రెస్ ఇలాంటి సలాడ్ ఆకుకూరల్లో విటమిన్ సి అధికంగా ఉంటాయి. దాంతో పాటు వాటిలో వేడిని తగ్గించే ఫైటోకెమికల్స్ ఉంటాయి. వాటిని ఎక్కువసేపు ఉడికించడం వల్ల వాటిలో ఉండే విటమిన్ సి, ఫైటోకెమికల్ క్వాంటిటీ తగ్గుతుంది, కాబట్టి వాటిని సలాడ్‌లు, స్మూతీలు లేదా డ్రెస్సింగ్‌గా పచ్చిగా తినడం వల్ల మీరు ఎక్కువ పోషక విలువలను పొందవచ్చు.

# చర్మ సంరక్షణ కోసం..!

పంచదారతో..

గిన్నెలో రెండు కప్పుల పంచదార, పావుకప్పు బాదం నూనె, టీ స్పూన్ పెప్పర్‌మింట్ నూనె వేసి బాగా కలుపుకోవాలి. ఒకవేళ ఈ మిశ్రమం మరీ జారుడుగా ఉన్నట్లు కనిపిస్తే ఇంకాస్త పంచదార వేసి కలుపుకోవచ్చు. ఈ మిశ్రమాన్ని గాజు సీసాలో భద్రపరచుకొని నెల రోజుల పాటు ఉపయోగించుకోవచ్చు.



రోజూ స్నానం చేయడానికి ముందు ఈ మిశ్రమంతో శరీరాన్ని మర్దన చేసుకున్నట్లయితే చక్కటి ఫలితం ఉంటుందంటున్నారు నిపుణులు. గిన్నెలో మూడు టేబుల్‌స్పూన్ల ఉప్పు, రెండు చెంచాల ఆలివ్ నూనె, నాలుగు చుక్కల పెప్పర్‌మింట్ ఆయిల్ వేసి బాగా కలుపుకోవాలి. దీంతో ముఖం, మెడను మృదువుగా, గుండ్రంగా రుద్దుకొని శుభ్రం చేసుకోవాలి. ఈ మిశ్రమం స్క్రబ్‌లా పనిచేసి చర్మంపై చేరిన మురికి, మృత కణాలను తొలగిస్తుంది. ఫలితంగా చర్మం ప్రకాశవంతంగా కనిపిస్తుందట. విటమిన్ 'ఇ' నూనె, జొజోబా ఆయిల్‌ను సమపాళ్లలో తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనికి కొన్ని చుక్కల పెప్పర్‌మింట్ నూనెను కూడా కలపాలి. ముఖానికి మొటిమలు ఎక్కువగా ఉన్న వారు ఈ మిశ్రమాన్ని రోజూ రాత్రి నిద్రపోయే ముందు నేరుగా మొటిమలపై రాయడం ద్వారా.. మొటిమలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. రెండు చెంచాల కీరాదోస తురుము, టీస్పూన్ పెప్పర్‌మెంట్ ఆయిల్ తీసుకొని మిశ్రమంగా చేసుకోవాలి. దీనిలో రెండు టీస్పూన్ల గ్రీన్ క్లే (ఇది సూపర్ మార్కెట్లలో, ఆన్‌లైన్ స్టోర్స్‌లో లభిస్తుంది)ను కూడా కలుపుకోవాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి మాస్క్‌లా వేసుకొని పూర్తిగా ఆరనివ్వాలి. ఆ తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేసుకుంటే చర్మం తాజాగా మారుతుందట. అలాగే ఇది చర్మం జిడ్డుగా మారకుండా కూడా కాపాడుతుందని చెబుతున్నారు నిపుణులు.

## అమెజాన్, ఉబర్, ఇంటెల్‌లో లేఆఫ్‌లు

దిగ్గజ సాంకేతిక కంపెనీలు కృత్రిమ మేధ (ఏఐ) మోడళ్లు, విభాగాల్లో పెట్టుబడులు కొనసాగిస్తూ, సంబంధిత ఉద్యోగులకు లేఆఫ్‌లు ప్రకటిస్తున్నాయి. కొద్ది కాలంగా ఉద్యోగులను తొలగిస్తున్న అమెజాన్, ఉబర్, ఇంటెల్ కంపెనీలు మరోసారి కోతలను ప్రకటించాయి. అమెజాన్: ఆర్టిఫిషియల్ జనరల్ ఇంటెలిజెన్స్ (ఏజీఐ) బృందంలో కొంత మంది ఉద్యోగులను ఈ కంపెనీ తొలగించినట్లు వార్తా సంస్థ రాయిటర్స్ పేర్కొనగా.. అమెజాన్ కూడా ధ్రువీకరించింది. ఎంతమందిని తొలగించిందీ తెలపలేదు కానీ, ఏఐ అభివృద్ధికి పెట్టుబడులు కొనసాగిస్తున్నట్లు స్పష్టం చేసింది. ఏఐ మోడళ్లు, సాంకేతికతను అభివృద్ధి చేయడం ఏజీఐ బాధ్యత. ఏజీఐ డేటా సర్వీసెస్ వైస్ ప్రెసిడెంట్ అదీబ్ షానా, ఏజీఐ ఇన్ఫర్మేషన్ వైస్ ప్రెసిడెంట్ విశాల్ శర్మ కూడా లేఆఫ్‌ల జాబితాలో ఉన్నట్లు సమాచారం.




# హోండా ధమాకా.. ఒకేసారి 10 మోడళ్ల ఆవిష్కరణ



ప్రముఖ ద్విచక్ర వాహన తయారీ సంస్థ హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ ఇండియా (HMSI) తన టూవీలర్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించింది. దేశీయ మార్కెట్‌లోకి కొత్తగా 10 మోడళ్లను ఆవిష్కరించింది. ఇందులో ఏడు పూర్తిగా కొత్తవి కాగా.. మూడు మోడళ్లను అప్‌డేట్ చేసింది. స్కూటర్లు, రోడ్‌స్టర్, క్రూయిజర్, అడ్వెంచర్ విభాగానికి చెందిన టూవీలర్లు ఇందులో ఉన్నాయి. ICE, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఫ్లెక్స్ ఫ్యూయల్ ఆప్షన్‌తో లభించనున్నాయి. దేశీయ వాహనదారుల అవసరాలకు అనుగుణంగా స్థానికంగా వీటిని తయారుచేయనున్నట్లు కంపెనీ తెలిపింది. వీటిని దశలవారీగా మార్కెట్‌లోకి విడుదల చేయనుంది. ధర, మార్కెట్‌లో అందుబాటు వంటి వివరాలు ఆయా మోడళ్లను లాంచ్ చేసినప్పుడు కంపెనీ వెల్లడించనుంది. ఇంజిన్‌తో రానుంది. E85 ఇథనాల్ ఫ్యూయెల్‌కు సపోర్ట్ చేస్తుంది. 8.1 లీటర్ల ఫ్యూయెల్ ట్యాంక్, 27 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్ కలిగి ఉంటుంది.హోండా CB500: సీబీ 350 రేంజ్‌లో 501 సీసీ వేరియంట్‌లో సింగిల్‌సిలిండర్, ఎయిర్‌కూల్డ్ ఇంజిన్‌తో రానున్న రెట్రో రోడ్‌స్టర్ బైక్ ఇది. రెట్రో లుక్, మంచి రైడింగ్ అనుభవం కోరుకునే వారి కోసం ఈ బైక్‌ను తీసుకురానుంది. హోండా రెబెల్ 300: 286 సీసీ లిక్విడ్ కూల్డ్ ఇంజిన్‌తో రానున్న ఎంట్రీలెవల్ క్రూయిజర్ బైక్ ఇది. స్టాండర్డ్, ఇక్లచ్ వేరియంట్లలో లభ్యమవుతుంది.రెబల్ 500: 471cc పారలల్‌ట్విన్ ఇంజిన్‌తో దేశీయ మార్కెట్‌లోకి మరోసారి రీ ఎంట్రీ ఇస్తున్న మోడల్ ఇది. గతంలో పరిమిత సంఖ్యలో హోండా వీటిని విక్రయించింది. ఇది కూడా స్టాండర్డ్, ఇక్లచ్ వేరియంట్లలో లభ్యం కానుంది.హోండా XR300L: హోండా నుంచి వస్తున్న ఆన్‌రోడ్, ఆఫ్ రోడ్ బైక్. 293.5 సీసీ కెపాసిటీతో రానుంది.XR300 ర్యాలీ: దూరపు ప్రయాణాల కోసం టూరింగ్, అడ్వెంచరస్ బైక్. గ్లోబల్‌గా విక్రయిస్తున్న ర్యాలీ బ్రాండ్ డిజైన్‌తో ఈ బైక్‌ను తీసుకురానున్నారు.హోండా QC3 ఈవీ: హోండా తన ఈవీ పోర్ట్ ఫోలియోను మరింత విస్తరిస్తోంది. 3 kWh బ్యాటరీ సామర్థ్యంతో ఒక్కసారి ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల రేంజ్ ప్రయాణిస్తుంది. 2.40 గంటల్లో 080 శాతం ఛార్జ్ అవుతుంది. 5 అంగుళాల టీఎఫ్‌టీ డిస్‌ప్లే, స్మార్ట్ కీ వంటి ఫీచర్లు ఉన్నాయి.ఏమిటీ ఇ క్లచ్ టెక్నాలజీ: హోండా కొత్తగా ఇక్లచ్ లీవర్ టెక్నాలజీని పరిచయం చేస్తోంది. ట్రాఫిక్‌లో వాహనాన్ని నడపడం సులభతరం చేయడం కోసం క్లచ్ లీవర్‌ను ఉపయోగించకుండానే గేర్లు మార్చే సదుపాయం తీసుకొస్తోంది. ఈ సిస్టమ్ ఆటోమేటిక్‌గా క్లచ్ ఆపరేషన్స్‌ను నిర్వహిస్తుంది. మాన్యువల్‌గా ఆపరేట్ చేసే అవసరం ఉండదన్నమాట.

# మెర్సిడెస్ బెంజ్ హైబ్రిడ్ ఈవీ

దిల్లీ: మెర్సిడెస్ బెంజ్ ఇండియా, ఏఎంజీ ఇ53 ప్లగ్ ఇన్ హైబ్రిడ్ విద్యుత్ వాహనాన్ని (ఈవీ) రెండు ఎడిషన్లలో విడుదల చేసింది. వీటి ధరలు వరుసగా రూ.1.45 కోట్లు, రూ.1.48 కోట్లు (ఎక్స్‌షోరూమ్, దేశం అంతటా). పూర్తిస్థాయి ఈవీల కొనుగోలుకు ఇంకా సిద్ధంగా లేని వినియోగదార్లకు హైబ్రిడ్ ఒక వారధి వంటదని కంపెనీ ఎండీ, సీఈఓ సంతోష్ అయ్యర్ తెలిపారు. వినియోగదార్లు తమ అవసరాలకు అనుగుణమైన పవర్‌ట్రెయిన్‌ను అనుగుణంగా తీసుకొస్తున్నామని సంతోష్ వివరించారు.ఈ హైబ్రిడ్ కార్లు 3.0 లీటర్ ట్విన్ టర్బో ఇన్‌లైన్ సిక్స్ 28.6 కిలోవాట్ అవర్ బ్యాటరీ ప్యాక్‌తో రూపొందాయి. 9స్పీడ్ ఆటోమేటిక్ విత్ 4మేటిక్+ఆల్‌వీల్ డ్రైవ్‌తో తయారయ్యాయి. 3.8 సెకన్లలో 100 కి.మీ. వేగాన్ని అందుకుంటాయి. గంటకు గరిష్ఠంగా 280 కి.మీ. వేగంతో ప్రయాణించొచ్చు. పూర్తి విద్యుత్తు బ్యాటరీతో 100 కి.మీ.కు పైగా ప్రయాణించొచ్చని కంపెనీ తెలిపింది. లెవల్2 అడాస్, 360 డిగ్రీ కెమెరా, 4జోన్ క్లైమేట్ కంట్రోల్, పవర్డ్ మెమొరీ ఫ్రంట్ సీట్లు, ఫ్యూచరిస్టిక్ స్క్రీన్ హెవీ డ్యాష్‌బోర్డు లేఅవుట్, బర్మెస్టర్ 4డి సరౌండ్ సౌండ్, మల్టిపుల్ ఎయిర్‌బ్యాగుల వంటి సదుపాయాలు ఈ కార్లలో ఉన్నాయి.

# 29 నుంచి మణిపాల్ హెల్త్ రూ.9275 కోట్ల ఐపీఓ




దిల్లీ: ప్రముఖ హాస్పిటల్ చైన్ మణిపాల్ హెల్త్ ఎంటర్‌ప్రైజెస్ లిమిటెడ్ తొలి పబ్లిక్ ఇష్యూకు (Manipal Health IPO) సిద్ధమైంది. మార్కెట్ నుంచి రూ.9,275 కోట్లు సమీకరించే లక్ష్యంతో జులై 29 నుంచి సబ్‌స్క్రిప్షన్ ప్రారంభం కానుంది. ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.560 590గా నిర్ణయించింది. రూ.77,600 కోట్ల మార్కెట్ విలువతో ఐపీఓకు వస్తోంది. ఫ్రెష్ ఇష్యూ, ఆఫర్ ఫర్ సేల్ రూపంలో నిధుల సమీకరణ చేపట్టనుంది.ఫ్రెష్ ఇష్యూ ద్వారా రూ.8000 కోట్ల విలువైన ఈక్విటీ షేర్లను కంపెనీ జారీ చేయనుంది. ఆఫర్ ఫర్ సేల్ రూపంలో 2.16 కోట్ల ఈక్విటీ షేర్లను ప్రస్తుత వాటాదారులు విక్రయించనున్నారు. ప్రమోటర్లు అయిన ఇంపీరియస్ హెల్త్‌కేర్ ఇన్వెస్ట్‌మెంట్స్, మణిపాల్ ఎడ్యుకేషన్ అండ్ మెడికల్ గ్రూప్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌తో పాటు టీపీజీ ఎస్‌జీ మ్యాగజైన్, సెవెంటీ సెకండ్ ఇన్వెస్ట్‌మెంట్ కంపెనీ, అమ్మర్ ఎస్‌డీఎన్ బీహెచ్‌డీ, నోవో హోల్డింగ్స్ ఇన్వెస్ట్ ఆసియా, ఫోనిక్స్ బేర్ ఇన్వెస్ట్‌మెంట్స్ తమ వాటాలు వి క్ర యిం చ ను న్నా యి . హోం డా ధమాకా.. ఒకేసారి 10 కొత్త మోడళ్ల ఆవిష్కరణఐపీఓ నిధులు వీటికేఫ్రెష్ ఇష్యూ ద్వారా సమీకరించిన నిధుల్లో రూ.5,378 కోట్లను అనుబంధ సంస్థ మణిపాల్ హాస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ రుణాలు తిరిగి/ ముందస్తు చెల్లింపులకు వినియోగించనున్నారు. మరో అనుబంధ సంస్థ సహ్యాద్రి హాస్పిటల్స్‌లో మైనారిటీ వాటాల కొనుగోలుకు రూ.574 కోట్లు వెచ్చించనున్నారు. మిగిలిన మొత్తాన్ని సాధారణ కార్పొరేట్ అవసరాలకు వినియోగించనున్నారు. జులై 28న యాంకర్ ఇన్వెస్టర్లకు బిడ్డింగ్ తెరుచుకోనుంది. జులై 31న సబ్‌స్క్రిప్షన్ ముగియనుంది. క్యూఐబీలకు 75 శాతం, నాన్‌ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్లకు 15 శాతం, రిటైల్ ఇన్వెస్టర్లకు 10 శాతం షేర్లను రిజర్వ్ చేశారు. ఉద్యోగులకు రూ.15 కోట్ల విలువైన షేర్లను కేటాయించారు. ఒక్కో షేరుపై రూ.56 డిస్కౌంట్ అందిస్తున్నారు. ఇన్వెస్టర్లు కనీసం 25 ఈక్విటీ షేర్లకు బిడ్లు దాఖలు చేయాలి.విమానయాన సేవల్లోకి అదానీ గ్రూప్.. స్పష్టతనిచ్చిన సంస్థదేశవ్యాప్తంగా హాస్పిటల్స్‌మణిపాల్ హెల్త్ సంస్థకు దేశవ్యాప్తంగా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్స్ ఉన్నాయి. 2025 సెప్టెంబర్ 30 నాటికి దేశవ్యాప్తంగా 38 హాస్పిటల్స్ (ప్రొఫార్మా బేసిస్‌లో 48) కలిగి ఉంది. 10,761 లైసెన్స్‌డ్ బెడ్లు నిర్వహిస్తోంది. 14 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సేవలందిస్తోంది. 2025 నవంబర్‌లో 49వ హాస్పిటల్‌ను బెంగళూరులో ప్రారంభించింది. 2025 సెప్టెంబర్ 30 నాటికి తొలి ఆరు నెలల్లో రూ.4,713 కోట్ల ఆదాయాన్ని, రూ.571.8 కోట్ల లాభాన్ని నమోదు చేసింది. ఆగస్టు 5న బీఎస్ఈ, ఎన్ఎస్ఈలో షేర్లు లిస్ట్ కానున్నాయి. ప్రస్తుతం గ్రే మార్కెట్‌లో 4 శాతం ప్రీమియం పలుకుతోంది.

# విమానయాన సేవల్లోకి అదానీ గ్రూప్.. స్పష్టతనిచ్చిన సంస్థ



దిల్లీ: గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ (Adani Group) కొత్తగా విమానయాన సేవల్లోకి (Airline Business) ప్రవేశించేందుకు సన్నాహాలు చేస్తోందని వార్తలు వస్తున్నాయి. వీటిపై ఆ సంస్థ క్లారిటీ ఇచ్చింది. ఆ కథనాలు, మార్కెట్ ఊహాగానాలు నిరాధారమైనవని, అవాస్తమని అదానీ గ్రూప్ ప్రకటించింది. విమానయాన రంగంలోకి ప్రవేశించడానికి అదానీ ఎంటర్‌ప్రైజెస్ ఏ ప్రతిపాదననూ పరిశీలించడం లేదని స్పష్టతనిచ్చింది.ముంబయి, దిల్లీ వంటి అత్యధిక రద్దీ ఉండే విమానాశ్రయాలను నిర్వహిస్తున్న కంపెనీలు, షెడ్యూల్డ్ విమానయాన సంస్థలో 10 శాతానికి పైగా వాటా కలిగి ఉండకూడదనే నిబంధనను సవరించాలని ప్రభుత్వాన్ని 'అదానీ గ్రూప్' కోరిందని జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. మరోవైపు ఆత్మనిర్భర్ భారత్ కార్యక్రమానికి మద్దతుగా భారత వైమానిక దళం (ఐఏఎఫ్) కోసం.. తదుపరి తరం ఏరియల్ ఎర్లీ వార్నింగ్ అండ్ కంట్రోల్ (AEW&CMKII) వ్యవస్థను అభివృద్ధి చేయడానికి కేంద్రం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం అదానీ డిఫెన్స్ అండ్ ఏరోస్పేస్.. డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (DRDO) ఓ ఒప్పందంపై సంతకం చేశాయి. ఈ నేపథ్యంలోనే అదానీ గ్రూప్ విమానయాన రంగంలోకి ఎంట్రీ ఇవ్వనున్నట్లు ఊహాగానాలు వచ్చాయి

# మార్కెట్లకు చమురు మంటలు.. క్షణాల్లో రూ.4లక్షల కోట్ల సంపద ఆవిరి

దేశీయ మార్కెట్లు శుక్రవారం భారీ నష్టాల్లో కొనసాగుతున్నాయి. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు మళ్లీ కొండెక్కడం.. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో సూచీలు (Stock Market) పతనమయ్యాయి. ఈ ఉదయం సెన్సెక్స్ 700 పాయింట్లు దిగజారగా.. నిఫ్టీ 23,700 మార్క్ దిగువకు పడిపోయింది. దీంతో క్షణాల వ్యవధిలో దాదాపు రూ.4లక్షల కోట్ల మదుపర్ల సంపద ఆవిరైంది.ఉదయం 9.40 గంటల సమయంలో సెన్సెక్స్ (Sensex) 715 పాయింట్ల నష్టంతో 75,675 వద్ద, నిఫ్టీ (Nifty) 198 పాయింట్లు పతనమై 23,671 వద్ద ట్రేడ్ అవుతున్నాయి. డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ 15 పైసలు పెరిగి 96.58గా కొనసాగుతోంది. నిఫ్టీలో సిప్లా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్, ఓఎన్జీసీ, అదానీ ఎంటర్‌ప్రైజెస్, కోల్ ఇండియా షేర్లు స్వల్ప లాభాల్లో ఉండగా.. ఇన్ఫోసిస్, ఎటర్నల్, భారతీ ఎయిర్‌టెల్, రెడ్డీస్ ల్యాబ్స్, హిందాల్కో, ఇండిగో షేర్లు ఒత్తిడికి గురవుతున్నాయి.ఇండిగో నష్టం రూ.238 కోట్లుమార్కెట్ల పతనానికి కారణాలివే..వరుసగా ఆరో సెషన్‌లో ముడి చమురు ధరలు (Crude Oil Prices) భగ్గుమన్నాయి. బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 100 డాలర్లు దాటింది. ఈ ఒక్క నెలలోనే ముడి చమురు ధర దాదాపు 40శాతం పెరగడం గమనార్హం.ఎర్ర సముద్రంలో నౌకలపై హూతీల దాడుల నేపథ్యంలో ఇరాన్‌కు ట్రంప్ వార్నింగ్ ఇవ్వడంతో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. వరుసగా 13వ రోజు ఇరాన్ సైనిక మౌలిక సదుపాయాలపై యూఎస్ దాడులు చేసింది.వాణిజ్య భాగస్వాములపై అమెరికా మరోసారి టారిఫ్‌లతో విరుచుకుపడింది. వెట్టి చాకిరీని కారణంగా చూపి భారత్ సహా 60 దేశాలపై 1012.5శాతం సుంకాలు విధించింది. ఇది మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపించింది.




# యూత్ టెస్టుసిరీస్ భారత్‌దే

రెండో మ్యాచ్‌లో లంకపై విజయం కొలంబో: శ్రీలంకతో యూత్ టెస్టు సిరీస్‌ను భారత అండర్19 జట్టు కైవసం చేసుకుంది. గురువారం రెండో యూత్ టెస్టులో భారత్ 211 పరుగుల తేడాతో విజయం సాధించి 10తో సిరీస్ దక్కించుకుంది. 472 పరుగుల ఛేదనలో 155/4తో నాలుగో రోజు రెండో ఇన్నింగ్స్ కొనసాగించిన ఆతిథ్య జట్టు 260కే ఆలౌటైంది. రోహిత్ యాదవ్ (4/49), సి.వెంకట (3/27) విజృంభించారు. సెనుజ వెకునగోడ (64), విమత్ దిన్సారా (64) పోరాడారు. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ 411 పరుగులు చేయగా.. శ్రీలంక 148 పరుగులకే కుప్పకూలింది. ఆధిక్యం లభించింది. రెండో ఇన్నింగ్స్‌ను 208/3కు డిక్లేర్ చేసిన భారత్.. లంక జట్టుకు 472 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. 3 మ్యాచ్‌ల యూత్ వన్డే సిరీస్‌ను భారత్ 12తో కోల్పోయిన సంగతి తెలిసిందే.

# ఇంతకంటే సంతోషంగా ఉండలేను: శ్రేయస్ అయ్యర్




టీమ్‌ఇండియా టీ20 కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టిన శ్రేయస్ అయ్యర్ ఏడు మ్యాచ్‌ల తర్వాత గెలుపు రుచి చూశాడు. శ్రేయస్ సారథ్యంలో ఐర్లాండ్, ఇంగ్లాండ్ చేతిలో వైట్‌వాష్‌కు గురైన భారత జట్టు.. జింబాబ్వే పర్యటనలో శుభారంభం చేసింది. గురువారం తొలి టీ20లో 7 వికెట్ల తేడాతో విజయం సాధించింది. వైభవ్ సూర్యవంశీ (50; 19 బంతుల్లో 4 ఫోర్లు, 4 సిక్స్‌లు) విధ్వంసం సృష్టించడంతో భారత్ సునాయాసంగా గెలుపొందింది. కెప్టెన్‌గా తొలి విజయం సాధించడంతో శ్రేయస్ అయ్యర్ ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. ఇంతకంటే సంతోషంగా ఉండలేనంటూ మ్యాచ్ అనంతరం మాట్లాడుతూ అన్నాడు.''దీని కంటే సంతోషకరమైన విషయం మరొకటి ఉండదు. మా కుర్రాళ్లు అద్భుతంగా రాణించారు. ప్రణాళికలను చక్కగా అమలు పరిచారు. కెప్టెన్‌గా నా (Shreyas Iyer) మొదటి విజయం అందుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోంది. వైభవ్ సూర్యవంశీ (Vaibhav Sooryavanshi) నిర్భయంగా ఆడాడు. అతడి ఇన్నింగ్స్ అసాధారణమైనది. గతంలో వైభవ్ ఇక్కడ ఆడాడు. ఇక్కడి పిచ్‌లపై అతడికి మంచి అవగాహన ఉంది. అండర్19 ఫైనల్‌లో 175 పరుగులు సాధించిన అనుభవం ఉండటంతో మైదానంలోకి అడుగుపెట్టినప్పుడల్లా ఎంతో ఆత్మవిశ్వాసంతో ఉంటాడు. ఈ మ్యాచ్‌లో అది స్పష్టంగా కనిపించింది. పునరాగమనం చేసిన మయాంక్ యాదవ్ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. సరైన లైన్ అండ్ లెంగ్త్‌తో బంతులు వేసి ప్రత్యర్థికి పరుగులు రాబట్టే అవకాశం ఇవ్వలేదు'' అని శ్రేయస్ పేర్కొన్నాడు.ఒక్క హాఫ్ సెంచరీ.. వైభవ్ సూర్యవంశీ మూడు ప్రపంచ రికార్డులుఈ మ్యాచ్‌తో శ్రేయస్ అయ్యర్ అరుదైన రికార్డు అందుకున్నాడు. అంతర్జాతీయ టీ20ల్లో కెప్టెన్‌గా మొదటి ఎనిమిది మ్యాచ్‌ల్లో టాస్ గెలిచిన తొలి కెప్టెన్‌గా ఘనత సాధించాడు. ఇంతకుముందు ఈ రికార్డు ఎంఎస్ ధోనీ (7), బహామాస్‌కు చెందిన గ్రెగొరీ టేలర్ (7) పేరిట ఉండేది.

# పారా సైక్లిస్ట్ లిశా దాస్ ఆవేదన

దిల్లీ: సహాయ సిబ్బందిని ఖరారు చేయకపోవడం, గ్లాస్గో ప్రయాణానికి ఏర్పాట్లపై అనిశ్చితి తనకు మానసిక వేదన కలిగిస్తున్నాయని పేర్కొంటూ పారా సైక్లిస్ట్ లిశా దాస్.. క్రీడాధికారులకు లేఖ రాసింది. 16ఏళ్ల లిశా, సీడబ్ల్యూజీలో భారత ఏకైక పారా సైక్లిస్ట్. తనకు అవసరమైన సహాయ సిబ్బంది.. వ్యక్తిగత కోచ్ ఆదిత్య మెహతా, మహిళా ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ ఆశా షేక్, అనుభవజ్ఞుడైన పారా సైక్లింగ్ టెక్నీషియన్‌ల కోసం పదే పదే విజ్ఞప్తి చేస్తున్నా అధికారుల నుంచి స్పష్టమైన జవాబు రావట్లేదని ఐఓఏ, భారత సైక్లింగ్ సమాఖ్య (సీఎఫ్ఐ), భారత పారాలింపిక్ కమిటీ (పీసీఐ), క్రీడామంత్రిత్వ శాఖలకు రాసిన లేఖలో లిశా ఆవేదన వ్యక్తం చేసింది.అయితే కోర్టు జోక్యంతో ఆశా షేక్ గ్లాస్గో ప్రయాణానికి మార్గం సుగమమైంది. ''భారమైన హృదయంతో ఈ ఈమెయిల్ రాస్తున్నా. అథ్లెట్‌గా నా దృష్టి సాధన, దేశం తరఫున అత్యుత్తమ ప్రదర్శన చేయడంపైనే ఉండాలి. కానీ మే 15 నుంచి నేను నా సహాయ సిబ్బంది, కామన్వెల్త్ క్రీడలకు ప్రయాణ ఏర్పాట్ల గురించి అధికారులను సంప్రదించేందుకు ప్రయత్నిస్తూనే ఉన్నా'' అని లిశా పేర్కొంది. తనతో కోచ్ మెహతాను అనుమతించకపోతే ప్రభుత్వం, సాయ్, పీసీఐ లేదా సీఎఫ్ఐ సహాయంతో తాను గ్లాస్గోకు వెళ్లనని, సొంత ఖర్చుతో వెళ్తానని ఆమె చెప్పింది. తన ఘనతలను సంబంధిత సంస్థలు తమ ఖాతాలో వేసుకోవద్దని, తన అనుమతి లేకుండా ప్రచారం కోసం తన చిత్రాలను వాడొద్దని పేర్కొంది.

# ఆసియా క్రీడలు.. నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు భారత క్రికెట్ జట్లు

జపాన్‌లో సెప్టెంబరు 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు (Asian Games 2026) జరగనున్నాయి. ఈ పోటీల్లో క్రికెట్ కూడా ఉండటంతో టీ20 ఫార్మాట్‌లో మ్యాచ్‌లు నిర్వహించనున్నారు. 2023లో చైనాలో జరిగిన ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన భారత పురుషుల, మహిళల జట్లు డిఫెండింగ్ ఛాంపియన్‌లుగా బరిలోకి దిగబోతున్నాయి. ఈ రెండు జట్లూ నేరుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. పురుషుల విభాగంలో భారత్‌తో పాటు పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక టాప్ సీడ్ జట్లుగా క్వార్టర్ ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మిగిలిన నాలుగు క్వార్టర్ ఫైనల్స్ బెర్తుల కోసం ఆరు జట్లు పోటీ పడుతున్నాయి. గ్రూప్‌ఎలో అఫ్గానిస్థాన్, జపాన్, నేపాల్.. గ్రూప్ బిలో హాంకాంగ్ చైనా, మలేసియా, ఒమన్ ఉన్నాయి. ప్రతి గ్రూప్‌లో మొదటి రెండు స్థానాల్లో నిలిచిన జట్లు టాప్8కు అర్హత సాధిస్తాయి. సెప్టెంబర్ 28న భారత్ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ ఆడనుంది. అక్టోబర్ 1న సెమీ ఫైనల్స్, 3న కాంస్య పతక మ్యాచ్.. అదే రోజు గోల్డ్ మెడల్ మ్యాచ్ నిర్వహించనున్నారు. మహిళల విభాగంలో ఎనిమిది జట్లకు డైరెక్ట్ నాకౌట్ విధానంలో సెప్టెంబర్ 17 నుంచి 22 వరకు మ్యాచ్‌లు నిర్వహిస్తారు. క్వార్టర్ ఫైనల్స్‌లో జపాన్‌తో భారత్, బంగ్లాదేశ్‌తో చైనా, శ్రీలంకతో మలేసియా, పాకిస్థాన్‌తో థాయ్‌లాండ్ తలపడనున్నాయి.




ఆసియా క్రీడల్లో క్రికెట్‌ను నిర్వహించడం ఇది నాలుగోసారి. అంతకుముందు 2010, 2014, 2023లో నిర్వహించారు.

# కామన్వెల్త్ గేమ్స్‌లో 100%ఎఫర్ట్ పెట్టను.. ఎందుకంటే?: మీరాబాయి చాను



కామన్వెల్త్ గేమ్స్ 2026లో తాను వంద శాతం ఎఫర్ట్ పెట్టనని భారత స్టార్ వెయిట్‌లిఫ్టర్ మీరాబాయి చాను (Mirabai Chanu) తెలిపింది. సెప్టెంబరు 19 నుంచి ప్రారంభంకానున్న ఆసియా క్రీడలపైనే తన దృష్టంతా అని స్పష్టం చేసింది. ఆ క్రీడల కోసం తన శక్తిని కాపాడుకోవడం కోసం ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. ఆసియా క్రీడల్లో తొలి పతకం సాధించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపింది. ఈ సారి కామన్వెల్త్ గేమ్స్ (Commonwealth Games)లో మీరాబాయి చాను 48 కేజీల విభాగంలో బరిలోకి దిగుతోంది. ఆసియా క్రీడలకు రెండునెలల కన్నా తక్కువ సమయమే ఉండటంతో.. రిస్క్ చేయొద్దనే ఉద్దేశంతో 90 కేజీల స్నాచ్‌కు దూరంగా ఉంది.''కామన్వెల్త్ గేమ్స్‌లో నేను నా పూర్తి ప్రయత్నం చేయను. నా దృష్టి అంతా అతి త్వరలో జరగనున్న ఆసియా గేమ్స్‌పైనే. అందుకు అనుగుణంగానే శిక్షణ పొందుతున్నాను. కామన్వెల్త్ గేమ్స్‌లో నా ప్రదర్శన, ప్రయత్నం ఆ ప్రణాళికపైనే ఆధారపడి ఉంటాయి. ఒక నిర్దిష్ట రోజున శరీరం ఎలా స్పందిస్తుందో నిజంగా అంచనా వేయలేం. ఆసియా క్రీడల్లో 90 కేజీల బరువు ఎత్తడానికి తప్పకుండా ప్రయత్నిస్తాను. పోటీల్లో పాల్గొనడం మొదలుపెట్టినప్పటి నుంచి నేను 48 లేదా 49 కిలోల బరువును మాత్రమే కొనసాగిస్తూ వస్తున్నాను. బరువును అదుపులో ఉంచుకోవడం చాలా కష్టమైన విషయం. ఎన్నో అంశాలపై నిరంతరం దృష్టిసారించాల్సి ఉంటుంది. ఒక అథ్లెట్ జీవితంలో సగం సమయం దీనికే ఖర్చవుతుంది'' అని చాను పేర్కొంది. ఇంతకంటే సంతోషంగా ఉండలేను: శ్రేయస్ అయ్యర్లాస్ ఏంజెలెస్ 2028 క్రీడలకు ముందు ఒలింపిక్ వెయిట్ కేటగిరీలలో (బరువు విభాగాలలో) జరిగిన మార్పుల నేపథ్యంలో ఆసియా క్రీడల తర్వాత తాను 53 కిలోల విభాగంలోకి మారాలని భావిస్తున్నట్లు చాను వెల్లడించింది. టోక్యో ఒలింపిక్స్‌లో రజతం, రెండు ప్రపంచ ఛాంపియన్‌షిప్ పతకాలు, కామన్వెల్త్ గేమ్స్‌లో రెండు స్వర్ణాలు, ఒక రజత పతకాలను సాధించిన చాను.. ఆసియా క్రీడల్లో మాత్రం ఒక్క మెడల్ గెల్చుకోలేకపోయింది.

# డోప్ పరీక్షలో దొరికిన జుడోకా అరుణ్



దిల్లీ: డోప్ పరీక్షల్లో పట్టుబడడంతో భారత జుడోకా అరుణ్ కుమార్ కామన్వెల్త్ క్రీడలకు దూరమయ్యాడు. అరుణ్ (73కేజీ) నిషిద్ధ ఉత్ప్రేరకాలు వాడినట్లు పోటీలు లేని సమయంలో నిర్వహించిన పరీక్షల్లో తేలింది. అతడు గత నెలలో కిండావో గ్రాండ్ ప్రిలో పోటీపడ్డాడు. జాతీయ డోపింగ్ నిరోధక సంస్థ (నాడా) అరుణ్‌పై తాత్కాలిక నిషేధం విధించింది. ''సస్పెన్షన్ నోటిఫికేషన్ వచ్చింది. అరుణ్‌ను సీడబ్ల్యూజీ నుంచి తప్పించాల్సివుంటుంది'' అని జాతీయ జుడో సమాఖ్య వర్గాలు తెలిపాయి. జుడో పోటీలు ఈ నెల 31న ఆరంభంకానుండడంతో భారత జుడో బృందం ఇంకా గ్లాస్గో బయలుదేరలేదు. ఈ నెల 27న వెళ్తుంది. గత సీడబ్ల్యూజీలో భారత జుడోకాలు మూడు పతకాలు సాధించారు. క్వాలిఫికేషన్ ప్రమాణాలను అందుకోలేకపోవడంతో పారా స్విమ్మర్ తేజాస్ నందకుమార్‌ను కూడా సీడబ్ల్యూజీ నుంచి తప్పించారు. వెయిట్ లిఫ్టింగ్ కోటా తగ్గడంతో..: వెయిట్‌లిఫ్టర్ దిల్‌బాగ్ సింగ్‌ను భారత కామన్వెల్త్ క్రీడల బృందం సమయంలో అనేక డోపింగ్ ఉల్లంఘనలు జరగడంతో భారత్ కోటాను తగ్గించారు. దీంతో దిల్‌బాగ్ అవకాశం కోల్పోయాడు. క్రీడల కోసం భారత వెయిట్ లిఫ్టింగ్ సమాఖ్య (ఐడబ్ల్యూఎఫ్) మొదట 12 మందితో జట్టును ప్రకటించింది. ''మా కోటాను 12 నుంచి 11కు తగ్గించినట్లు బుధవారమే చెప్పారు. దిల్‌బాగ్ సింగ్ ఇప్పటికే వెన్ను నొప్పితో బాధపడుతున్నాడు. బర్మింగ్‌హామ్‌లో సన్నాహక శిబిరంలో అతడు సాధన చేయలేదు. దీంతో అతణ్ని తప్పించాలని నిర్ణయించారు'' అని ఐడబ్ల్యూఎఫ్ వర్గాలు తెలిపాయి.

వుదయం సినిమా
MOVIE TIME!

## మెగా బ్రదర్ నాగబాబు చేతుల మీదుగా "బెనాక గోల్డ్" యాన్యువల్ సెలబ్రేషన్స్


**వుదయం సినిమా** బెనాక గోల్డ్ సంస్థ యాన్యువల్ సెలబ్రేషన్స్ ఈ రోజు హైదరాబాద్ లో ఘనంగా జరిగాయి. మెగా బ్రదర్ నాగబాబు ఈ సంస్థకు బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరిస్తున్నారు. ఈ రోజు జరిగిన బెనాక గోల్డ్ యాన్యువల్ సెలబ్రేషన్స్ లో నాగబాబు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సంస్థను సక్సెస్ ఫుల్ గా నిర్వహిస్తున్న హిందూ లీడర్, సోషల్ వర్కర్, బెనాక గోల్డ్ వ్యవస్థాపకులు భరత్ కుమార్. ఎస్., ఆయన టీమ్ కు నాగబాబు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బెనాక గోల్డ్ ఫౌండర్ భరత్ కుమార్. ఎస్. మాట్లాడుతూ నాగబాబు గారు మా ఫ్యామిలీ మెంబర్ లాంటివారు. యంగ్ డైరెక్టర్ దీపక్ ఆవుల మాట్లాడుతూ బెనాక గోల్డ్ కోసం యాడ్ చేయాలని అనుకున్నప్పుడు ఎవరైతే బాగుంటుంది అని ఆలోచించాం. అప్పుడు మాకు అనిపించిన ఒకే ఒక సెలబ్రిటీ నాగబాబు.మెగా బ్రదర్ నాగబాబు మాట్లాడుతూ బంగారం అనేది మా భారతీయ సంస్కృతీ సంప్రదాయాల్లో ఒక భాగం.




## రాజమౌళికి లైన్ క్లియర్.. ముగిసిన టైటిల్ వివాదం



**వుదయం సినిమా:** రీసెంట్ టైంలో మహేశ్ బాబు 'వారణాసి', ప్రభాస్ 'స్పిరిట్' సినిమాలు ఊహించని విధంగా ఒకే సమస్యలో చిక్కుకున్నాయి. వీటికి సంబంధించిన టైటిల్స్‌ని వేరే నిర్మాతలు కూడా తమ చిత్రాలకు పెట్టుకోవడం చర్చనీయాంశమైంది. అయితే వీటి విషయంలో మూవీ టీమ్స్ ఏం నిర్ణయం తీసుకుంటారోనని అంతా అనుకున్నారు. అయితే 'వారణాసి' టైటిల్ వివాదం ముగిసింది.ఇదివరకే 'వారణాసి' టైటిల్‌ని రిజిస్ట్రేషన్



చేయించుకున్న నిర్మాత సుబ్బారెడ్డి.. ఈ పేరుపై హక్కులు తనకే ఉన్నప్పటికీ ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా రాజమౌళి–మహేశ్ ప్రాజెక్టుకి ఇచ్చేస్తున్నట్లు స్పష్టం చేశారు. తన అభిమాన హీరో మహేశ్ బాబు చిత్రానికి టైటిల్ ఇవ్వడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. తెలుగు దర్శకుల సంఘం మాజీ అధ్యక్షుడు వీరశంకర్, నిర్మాతల మండలి ప్రధాన కార్యదర్శి టి.ప్రసన్నకుమార్ సమక్షంలో 'వారణాసి' సినిమా టైటిల్‌కి సంబంధించిన పత్రాల్ని నిర్మాత కె.ఎల్.నారాయణకు సుబ్బారెడ్డి ఇటీవల అందజేశారు.

## 'రణబాలి'.. అడుగులు ఎటువైపు!

**వుదయం సినిమా:** కథానాయకుడు విజయ్ దేవరకొండ.. దర్శకుడు రాహుల్ సంకృత్యాన్ కలయికలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం 'రణబాలి'. టీ సిరీస్ సమర్పణలో మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మిస్తోంది. రష్మిక కథానాయిక. ఆర్నాల్డ్ వోస్లూ ప్రతినాయకుడిగా నటిస్తున్నారు. ప్రస్తుతం ముగింపు దశలో ఉన్న ఈ సినిమాని సెప్టెంబరు 11న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు గతంలో ప్రకటించారు. కానీ, ఇప్పుడిది ఆ తేదీకి రాకపోవచ్చనే సంకేతాలందుతున్నాయి. ప్రస్తుతం ఈ సినిమాని దసరా లేదా దీపావళి బరిలో దించేందుకు చిత్ర నిర్మాతలు ప్రణాళికలు రచిస్తున్నట్లు సమాచారం. ఒకవేళ చిరంజీవి 'విశ్వంభర' దసరాకి రానట్లయితే అక్టోబరు 16న దీన్ని తెరపైకి తీసుకురావాలని.. లేదంటే దీపావళి సందర్భంగా నవంబరు 6న విడుదల చేయాలనేఆలోచనలో ఉన్నట్లు తెలిసింది. త్వరలోనే దీనిపై స్పష్టత వచ్చే అవకాశముంది. ఇది 1854 – 1878 మధ్య బ్రిటిష్ పాలనా కాలంలో జరిగిన కొన్ని వాస్తవ సంఘటనల ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా. విజయ్ ఇందులో ఓ యోధుడి పాత్రలో అలరించనున్నారు. ఈ చిత్రానికి అజయ్ – అతుల్ సంగీతమందిస్తున్నారు.



## 'నాన్న కుట్టి' నుంచి కూల్ పోస్టర్ విడుదల

**వుదయం సినిమా:** కంటెంట్‌కి ప్రాధాన్యతను నిస్తూ కథల్ని ఎంచుకుంటూ ఉంటారు విజయ్ ఆంటోని. ఆయన సినిమాలు అంటే తెలుగు ఆడియెన్స్‌లో సహజంగానే ఆసక్తి ఏర్పడుతుంది. వరుస ప్రాజెక్టులతో విజయ్ ఆంటోని ప్రస్తుతం బిజీగా ఉన్నారు. రీసెంట్‌గానే 'వంద దేవుళ్ళు' అనే సందేశాత్మక చిత్రంతో అందరినీ మెప్పించారు. ప్రస్తుతం ఆయన మరో డిఫరెంట్ కథను ఎంచుకున్నారు. ఫాదర్ అండ్ డాటర్ సెంటిమెంట్‌తో ము. మారన్ దర్శకత్వంలో విజయ్ ఆంటోనీ హీరోగా చేస్తున్న చిత్రం 'నాన్న కుట్టి'. యాక్షన్, కుటుంబ భావోద్వేగాలు, ఇంటెన్స్ డ్రామాగా ఈ మూవీని రూపొందిస్తున్నారు. విజయ్ ఆంటోని ఫిల్మ్ కార్పోరేషన్ బ్యానర్ మీద మీరా విజయ్ ఆంటోని నిర్మాతగా ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ మూవీకి సర్వంత్ రామ్ క్రియేషన్స్ బ్యానర్ అధినేత రామంజనేయులు జవ్వాజీ సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన షూటింగ్ విజయవంతంగా పూర్తయింది.ఇప్పటి వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు సినిమాపై అంచనాలు పెంచాయి. తాజాగా విజయ్ ఆంటోని బర్త్ డే సందర్భంగా మరో కూల్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో తండ్రీ కూతుళ్లు నవ్వుతూ కనిపిస్తున్నారు.. స్కూల్‌కి వెళ్లే కూతురు.. ఆ కూతురి స్కూల్ బ్యాగ్, లంచ్ బాక్స్‌ని పట్టుకుని విజయ్ సింపుల్ లుక్‌లో కనిపిస్తున్నారు. అందరికీ కనెక్ట్ అయ్యేలా, సహజత్వానికి దగ్గరగా ఉండే కథగా 'నాన్న కుట్టి' వస్తోందని ఈ పోస్టర్లను గమనిస్తే అర్థం అవుతోంది.ఈ చిత్రంలో ప్రీతి అస్రాని, లిథన్య, భగవతి పెరుమాళ్, హరిప్రియ ఇసై, అరువి మధన్, చిత్ర లక్ష్మణన్, శ్రీజ రవి, వెట్టై ముత్తుకుమార్, జెన్సన్ దివాకర్, మురుగానందం, మున్నార్ రమేష్, లిస్సీ ఆంటోని, కుమార్ నటరాజన్, విజయన్, ప్రవీణ, హరిత, హరిప్రియ తదితరులు ముఖ్య పాత్రల్ని పోషించారు.రాజీవ్ రాజేంద్రన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేయగా, విజయ్ ఆంటోనీ సంగీతం అందించడంతో పాటు ఎడిటర్‌గా కూడా వ్యవహరించారు.



## 'నేను రెడీ' నుంచి అదిరిపోయే రొమాంటిక్ సాంగ్ లాంచ్

**వుదయం సినిమా:** యంగ్ హీరో హవీష్ కథానాయకుడిగా, కమర్షియల్ హిట్ చిత్రాల దర్శకుడు త్రినాథరావు నక్కిన దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఫుల్ ఎంటర్‌టైనర్ 'నేను రెడీ' ఇప్పటికే టీజర్, ఇతర ప్రమోషనల్ కంటెంట్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తిని పెంచింది. హార్నిక్స్ ఇండియా LLP బ్యానర్‌పై కోనేరు సత్యనారాయణ, నిఖిల కోనేరు నిర్మిస్తున్న ఈ చిత్రంలో కావ్యా థాపర్ కథానాయికగా నటిస్తున్నారు. తాజాగా ఈ సినిమా మ్యూజికల్ జర్నీకి శ్రీకారం చుదుతూ మేకర్స్ తొలి పాట 'కొంచెం కొంచెం'ను లాంచ్ చేశారు. మెలోడీ స్పెషలిస్ట్ మిక్కీ జె మేయర్ స్వరపరిచిన 'కొంచెం కొంచెం' రొమాంటిక్ మెలోడీగా ఆకట్టుకుంటోంది. పాటలోని రొమాంటిక్ మూడ్‌ను అందంగా ప్రజెంట్ చేసిన ట్యూన్‌తో పాటు, మ్యూజిక్ అరేంజ్‌మెంట్ ఈ పాటకు మరింత అందాన్ని తీసుకొచ్చింది. సరస్వతీపుత్ర రామజోగయ్య శాస్త్రి రాసిన సాహిత్యం హీరో, హీరోయిన్ల మధ్య ప్రేమను సరదాగా ప్రజెంట్ చేస్తోంది. సమీరా భరద్వాజ్ తన మెలోడీ వోకల్స్ తో పాటలోని భావాలను మరింత అందంగా పలికించారు.ఈ పాటలో హవీష్, కావ్యా థాపర్ మధ్య కనిపించే రొమాంటిక్ కెమిస్ట్రీ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. బాలీవుడ్ నటి నర్గిస్ ఫక్రీ స్పెషల్ అప్పియరెన్స్‌తో తెలుగు తెరకు పరిచయం అవుతున్నారు.



## 'పళ్ళబురుసు' నుంచి కొత్త సోకు సాంగ్

**వుదయం సినిమా:** అన్నపూర్ణ స్టూడియోస్, ఎపిక్ స్టూడియోస్ సంయుక్తంగా నిర్మిస్తున్న వినూత్న చిత్రం 'పళ్ళబురుసు' ఫస్ట్ గ్లింప్స్‌కు మంచి స్పందన వచ్చింది. తాజాగా ఈ చిత్రం నుంచి తొలి పాట 'కొత్త సోకు' లిరికల్ వీడియోను విడుదల చేశారు. పల్లె వాతావరణం, జానపద సంగీతం, పండుగ సందడిని ఆవిష్కరిస్తూ వచ్చిన ఈ పాట సినిమా ప్రపంచాన్ని మరోసారి ప్రేక్షకులకు పరిచయం చేస్తోంది.కథానాయకుడి వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా రూపొందిన 'కొత్త సోకు' పాట సరదా సాహిత్యం, ఆకట్టుకునే బీట్‌తో అలరించింది "అంగి జూడే... ఆతడి పొంగు జూడే... దోతి రంగు జూడే..." అనే క్యాచీ హుక్ లైన్ ఈ పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తూ, పళ్ళబురుసు ప్రపంచానికి ఓ అందమైన పరిచయాన్ని ఇస్తోంది.సురేష్ గంగుల సాహిత్యం అందించిన ఈ పాటకు పవన్ సీహెచ్ మ్యూజిక్ అందించగా, వాగ్దేవి తన ఎనర్జిటిక్ వాయిస్‌తో పాటకు మరింత ఊపు తీసుకొచ్చారు. కథానాయకుడి చలాకీతనాన్ని, పల్లె పండుగల సందడిని, జానపద మాధుర్యాన్ని ఈ పాట చక్కగా చూపించింది.ఉదయ్ చౌహాన్ దర్శకత్వం వహిస్తున్న 'పళ్ళబురుసు' చిత్రంలో సుధాకర్ రెడ్డి, మురళీధర్ గౌడ్, ప్రజ్వల్ యాద్మా, గోమతి రెడ్డి ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు.



## 'చెన్నై లవ్ స్టోరీ' – సినిమా రివ్యూ & విశ్లేషణ

**వుదయం సినిమా:** చెన్నైలో స్నేహితులతో కలిసి బాధతో కాలం వెళ్లదీస్తున్న ఆమె జీవితంలోకి, దర్శకుడు కావాలనే ఆశయంతో ఉన్న అనాథ స్టీవెన్ శంకర్ (కిరణ్ అబ్బవరం) ప్రవేశిస్తాడు. అతని రాకతో నివి జీవితం ఎలాంటి మలుపులు తిరిగింది? స్టీవెన్ అనుకున్న లక్ష్యాన్ని చేరుకున్నాడా? నివి జీవితంలో చోటుచేసుకున్న ఆ విచిత్ర / ఫాంటసీ సంఘటన ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే ఈ చిత్రం. ప్లస్ పాయింట్స్నటన: కిరణ్ అబ్బవరం: తన మునుపటి చిత్రాల కంటే మెరుగ్గా, నిగర్వియైన అమాయకత్వం మరియు సరైన కామెడీ టైమింగ్‌తో ఎమోషనల్ సీన్స్‌లో ఆకట్టుకున్నారు.శ్రీ గౌరీ ప్రియా: అద్భుతమైన నటన కనబరిచారు. ముఖ్యంగా సెకండాఫ్‌లోని శ్మశానవాటిక సన్నివేశంలో మరియు క్లైమాక్స్‌లో ఆమె ప్రదర్శించిన భావోద్వేగాలు సినిమాకే ప్రధాన ఆకర్షణ. కథాంశం & ఎమోషన్: సాయి రాజేష్ అందించిన ఎమోషనల్ కాన్సెప్ట్, దానికి జోడించిన ఫాంటసీ అంశం సరికొత్తగా అనిపిస్తాయి.సంగీతం: మణిశర్మ అందించిన పాటలు మరియు నేపథ్య సంగీతం (BGM) కథలోని తీవ్రతను, భావోద్వేగాలను చక్కగా నిలబెట్టాయి.




ఈ చిత్రం యువతను, ప్రేమికులను ఆకట్టుకునే అంశాలను కలిగి ఉంది. కథనం కొన్ని చోట్ల సాగదీతగా అనిపించినప్పటికీ, ప్రధాన నటీనటుల నటన మరియు మణిశర్మ సంగీతం కోసం థియేటర్లలో ఒకసారి చూడదగిన చిత్రం.

**రేటింగ్: 3/5**

## 'రక్త చరిత్ర 2' రీ రిలీజ్

**వుదయం సినిమా:** మాఫియా, హారర్, సస్పెన్స్ చిత్రాలను తీయడంతో పాటు యథార్థ ఘటనల నేపథ్య చిత్రాలను తెరకెక్కించడంలో రామ్ గోపాల్ వర్మది ఓ ప్రత్యేక శైలి. ఒకప్పుడు రాయలసీమ ఫ్యాక్షనిజంలో బద్ధ శత్రువులైన రెండు వేర్వేరు గ్రూపులకు చెందిన పరిటాల రవి, మద్దెల చెరువు సూరిలకు సంబంధించిన యథార్థ ఘటనల ఆధారంగా రామ్ గోపాల్ వర్మ గతంలో 'రక్త చరిత్ర' చిత్రాన్ని రెండు పార్ట్ లుగా తెరకెక్కించిన విషయం తెలిసిందే. అప్పట్లో ఎలాంటి ఒత్తిడులు, భయాలకు లొంగకుండా రామ్ గోపాల్ వర్మ తెరకెక్కించిన ఈ రెండు చిత్రాలు సంచలనం సృష్టించాయి. నటీనటులు తమ, తమ పాత్రలలో ఒదిగిపోయిన విధానం, రామ్ గోపాల్ వర్మ టేకింగ్ , అప్పట్లో ఆయన ఉపయోగించిన లేటెస్ట్ టెక్నాలజీ ఈ చిత్రాలకు ఆయువు పట్టుగా నిలిచాయి. ఈ రెండు పార్ట్ చిత్రాలు ఒకే ఏడాది అనగా 2010లో వరుసగా విడుదలైన విషయం గుర్తుండే ఉంటుంది. దాదాపు 16 ఏళ్ల తర్వాత 'రక్త చరిత్ర' పార్ట్–1 చిత్రాన్ని ఇటీవలే రీ రిలీజ్ చేయగా...హౌస్ ఫుల్ కలెక్షన్స్ తో మంచి స్పందన రావడంతో ఇప్పుడు 'రక్త చరిత్ర' పార్ట్–2 చిత్రాన్ని ఆగస్ట్ 1న థియేటర్స్ లో రీ రిలీజ్ చేయబోతున్నారు.



Printed, Published & Owned by Sirikonda Maria, Ashish Publications H.No. 1-7-25/5, Risalagadda, RTC X Roads, Hyderabad - 500020 and Published from H. No. 1-3-95,Padmashali Street, Karimnagar-505001 Telangana. Editor : Sirikonda Augustin, RNI No. TELTEL/2013/65079, E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.